Vol. II

No. 1

3rd March, 1986.
(Monday)
12 Phalgun, 1907 S. E.

# THE AND... ...DESH
# Legislative As... mbly Debates
## OFFICIAL REPORT

### CONTENTS

| | PAGES |
|---|---|
| Oral Answers to Questions. | .. 1 |
| Short Notice Questions and Answers. | .. 30 |
| Written Answers to Questions. | .. 37 |
| Message from the Governor. | .. 66 |
| Business of the House. | .. 66 |
| Matters Under Rule 304 : | |
| re : Withering away of crops due to failure of Lift Irrigation Pump Sets in Gudeballur village, Magnoor Mandal of Mahaboobnagar District. | .. 67 |
| re : Suicide by two small farmers due to serious drought and floods in Adilabad District. | .. 71 |
| Calling Attention to Matters : | |
| re : Chlorine contents in drinking water in certain villages of Prakasam District. | .. 76 |
| re : Activities of Anti-Social Elements in Khammam District. | .. 77 |
| Papers laid on the Table. | .. 84 |
| Government Bill : | |
| Andhra Pradesh Entertainment Tax (Amendment) Bill, 1986. —(Introduced) | .. 84 |
| Annual Financial Statement (Budget) for 1986-87. (General Discussion). | .. 85 |

PRINTED BY THE DIRECTOR OF PRINTING, GOVERNMENT OF ANDHRA PRADESH
AT LEGISLATIVE ASSEMBLY PRESS, PUBLIC GARDENS, HYDERABAD
1987

THE

# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

## PRINCIPAL OFFICERS

| | |
|---|---|
| Speaker : | .. Sri G. Narayana Rao. |
| Deputy Speaker : | .. Sri A. V. Suryanarayana Raju. |
| Panel of Chairmen : | .. Sri H. B. Narse Gowd. |
| | .. Sri C. Ananda Rao. |
| | .. Smt. A. Bhanumati. |
| | .. Sri K. Vivekananda. |
| | .. Sri Shivrao Shetkar. |
| | .. Sri Ch. Vittal Reddy. |
| Secretary : | .. Sri E. Sadasiva Reddy. |
| Deputy Secretaries : | .. 1. Sri A.V.G. Krishna Murthy. |
| | .. 2. Sri C. Venkatesan. |
| | .. 3. Sri N. Pattabhi Rama Rao. |
| Assistant Secretaries : | .. 1. Sri P. Satyanarayana Sastry. |
| | .. 2. Sri P.V.K.L.N.V. Raghavasarn |
| | .. 3. Sri V.V. Subrahmanyam. |
| | .. 4. Sri K. R. Gopal. |
| | .. 5. Sri T. Muralidhara Rao. |
| | .. 6. Sri V. V. Bhaskara Rao. |
| | .. 7. Sri S. Suryanarayana Murthy. |
| | .. 8. Sri B. K. Rama Rao. |
| | .. 9. Smt. G. Sumitra Bai. |
| | .. 10. Sri A. Iswara Sastry. |
| Chief Reporter : | .. Smt. M. V. S. Jayalakshmi. |

Vol. II

No. 2

4th March, 1986.
(Tuesday)
13 Phalgun, 1907 S. E.

# THE ANDHRA PRADESH
# Legislative Assembly Debates
## OFFICIAL REPORT

CONTENTS

| | PAGES |
|---|---|
| Oral Answers to Questions. | .. 125 |
| Short Notice Questions and Answers. | .. 148 |
| Business of the House. 2-4-81 | .. 150 |
| Matters Under Rule 304 : | |
| re : Death of a person in Leninnagar of Ayyagaripalli of Prakasam District due to attack by Land Lords. | .. 151 |
| re : Arrest of Medical Officer, Government Hospital at Tenali. | .. 157 |
| Calling Attention to Matters of Urgent of Public Importance : | |
| re : Attack on Former Minister at New M.L.A. Quarters. | .. 163 |
| re : Death of a College Girl in Podili under suspicious conditions. | .. 167 |
| Papers Laid on the Table. | .. 169 |
| Annual Financial Statement (Budget) for 1986-87 : | |
| Demands for Grants. | .. 170 |
| Social Welfare. | |
| Women and Child Welfare. | |
| Tribal Welfare. | |

PRINTED BY THE DIRECTOR OF PRINTING, GOVERNMENT OF ANDHRA PRADESH
AT LEGISLATIVE ASSEMBLY PRESS, PUBLIC GARDENS, HYDERABAD
1987

# THE

# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

## PRINCIPAL OFFICERS

| | |
|---|---|
| Speaker : | .. Sri G. Narayana Rao. |
| Deputy Speaker : | .. Sri A. V. Suryanarayana Raju. |
| Panel of Chairmen : | .. Sri H. B. Narse Gowd. |
| | .. Sri C. Ananda Rao. |
| | .. Smt. A. Bhanumati. |
| | .. Sri K. Vivekananda. |
| | .. Sri Shivrao Shetkar. |
| | .. Sri Ch. Vittal Reddy. |
| Secretary : | .. Sri E. Sadasiva Reddy. |
| Deputy Secretaries : | .. 1. Sri A.V.G. Krishna Murthy. |
| | .. 2. Sri C. Venkatesan. |
| | .. 3. Sri N. Pattabhi Rama Rao. |
| Assistant Secretaries : | .. 1. Sri P. Satyanarayana Sastry. |
| | .. 2. Sri P.V.K.L.N.V. Raghavasarma. |
| | .. 3. Sri V.V. Subrahmanyam. |
| | .. 4. Sri K. R. Gopal. |
| | .. 5. Sri T. Muralidhara Rao. |
| | .. 6. Sri V. V. Bhaskara Rao. |
| | .. 7. Sri S. Suryanarayana Murthy. |
| | .. 8. Sri B. K. Rama Rao. |
| | .. 9. Smt. G. Sumitra Bai. |
| | .. 10. Sri A. Iswara Sastry. |
| Chief Reporter : | .. Smt. M. V. S. Jayalakshmi. |

Vol. II
No. 3

5th March, 1986.
(Wednesday)
14 Phalgun, 1907 S. E.

# THE ANDHRA PRADESH
# Legislative Assembly Debates
## OFFICIAL REPORT

CONTENTS

| | PAGES |
|---|---|
| Oral Answers to Questions. | .. 221 |
| Short Notice Questions and Answers. | .. 248 |
| Presentation of a Memorandum from A.P. Agricultural Labour Organisation. | .. 263 |
| Correction of Statement made by Minister in the Press. | .. 263 |
| Matters Under Rule 304 : | |
| re : Payment of Less Rate to Quality Virginia Tobacco. | .. 264 |
| re : Firing by Coastal Security Guards on Fishing Trawlers in Visakhapatnam. | .. 270 |
| Calling Attention to Matters of Urgent Public Importance : | |
| re : Closure of Ramagundam Power House. | .. 272 |
| re : Rape and Death of two minor girls at Lakshmi Tiles Factory of Boyyaram Village of Khammam District. | .. 274 |
| Papers Laid on the Table. | .. 278 |
| Annual Financial Statement (Budget) for 1985-86 : | |
| Demands for Grants. | .. 279 |
| Social Welfare. | |
| Women and Child Welfare. | |
| Tribal Welfare. | |

PRINTED BY THE DIRECTOR OF PRINTING GOVERNMENT OF ANDHRA PRADESH
AT LEGISLATIVE ASSEMBLY PRESS PUBLIC GARDENS, HYDERABAD
1987

# THE

# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBL

## PRINCIPAL OFFICERS

| | | |
|---|---|---|
| Speaker : | .. | Sri G. Narayana Rao. |
| Deputy Speaker : | .. | Sri A.V. Suryanarayana Raju. |
| Panel of Chairmen : | .. | 1. Sri H.B. Narse Gowd.<br>2. Sri C. Ananda Rao<br>3. Smt. A. Bhanumati.<br>4. Sri K. Vivekananda.<br>5. Sri Shivarao Shetkar.<br>6. Sri Ch. Vittal Reddy. |
| Secretary : | .. | Sri E. Sadasiva Reddy. |
| Deputy Secretaries : | .. | 1. Sri A.V.G. Krishna Murthy.<br>2. Sri C. Venkatesan.<br>3. Sri N. Pattabhi Rama Rao. |
| Assistant Secretaries : | .. | 1. Sri P. Satyanarayana Sastry.<br>2. Sri P.V.K.L.N.V. Raghava Sar<br>3. Sri V. V. Subrahmanyam.<br>4. Sri K.R. Gopal.<br>5. Sri T. Muralidhara Rao.<br>6. Sri V.V. Bhaskara Rao.<br>7. Sri S. Suryanarayana Murthy.<br>8. Sri B. K. Rama Rao.<br>9. Smt. G. Sumitra Bai.<br>10. Sri A. Iswara Sastry. |
| Chief Reporter : | ... | Smt. M.V.S. Jayalakshmi. |

ol. II
o. 4

6th March, 1986.
(Thursday)
15 Phalgun, 1907 S. E.

# THE ANDHRA PRADESH
# Legislative Assembly Debates
## OFFICIAL REPORT

CONTENTS

| | Pages |
|---|---|
| al Answers to Questions. | .. 331 |
| ort Notice Questions and Answers. | .. 351 |
| itten Answers to Questions. | ... 354 |
| siness of the House. | .. 380 |
| atters Under Rule 304 : | |
| e: Air and Water Pollution in Bolarum Area due to letting of affluents from the Chemical Industries. | .. 382 |
| e: R.T.C. Employees Strike on 6-3-1986 and 7-3-1986. | .. 387 |
| lling Attention to Matters of Urgent Public Importance : | |
| e: Problems of Ryots cultivating Jute in Srikakulam. Vizianagaram and Visakhapatnam Districts. | .. 390 |
| e: Indifferent and arrogant attitude of the Managing Director of Kovur Sugar Factory in Nellore District towards the Cane growers. | .. 392 |
| ers Laid on the Table. | .. 402 |
| olutions : | |
| e: Eletions to the Advisory Committees of Railways and Telecommunications. | .. 403 |

[Contd. on 3rd Cover.

PRINTED BY THE DIRECTOR OF PRINTING, GOVERNMENT OF ANDHRA PRADESH
AT LEGISLATIVE ASSEMBLY PRESS, PUBLIC GARDENS, HYDERABAD
1987

THE

# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

## PRINCIPAL OFFICERS

| | | |
|---|---|---|
| Speaker: | .. | Sri G. Narayana Rao. |
| Deputy Speaker: | .. | Sri A. V. Suryanarayana Raju. |
| Panel of Chairmen: | .. | 1. Sri H. B. Narse Gowd.<br>2. Sri C. Ananda Rao.<br>3. Smt. A. Bhanumati.<br>4. Sri K. Vivekananda.<br>5. Sri Shivrao Shetkar.<br>6. Sri Ch. Vittal Reddy. |
| Secretary: | .. | Sri E. Sadasiva Reddy. |
| Deputy Secretaries: | .. | 1. Sri A.V.G. Krishna Murthy.<br>2. Sri C. Venkatesan.<br>3. Sri N. Pattabhirama Rao. |
| Assistant Secretaries: | .. | 1. Sri P. Satyanarayana Sastry.<br>2. Sri P.V.K.L.N.V. Raghava Sarma.<br>3. Sri V. V. Subrahmanyam.<br>4. Sri K. R. Gopal.<br>5. Sri T. Muralidhara Rao.<br>6. Sri V.V. Bhaskara Rao.<br>7. Sri S. Suryanarayana Murthy.<br>8. Sri B. K. Rama Rao.<br>9. Smt. G. Sumitra Bai.<br>10. Sri A. Iswara Sastry. |
| Chief Reporter: | .. | Smt. M.V.S. Jayalakshmi. |

CONTENTS —(Contd.)

PAGES

Presentation of Petition :

Petition—on behalf of the Bharata Vidyardhi Samakhya and Yuvajana Samakhya. .. 406

Annual Financial Statement (Budget) for 1986-87 :

Demands for Grants. . 406

Industries.

Village and Small Scale Industries.—Voted.

Mines and Minerals.

Labour and Employment.

Vol. II

Book - 5

7th March, 1986
Friday
16 Phalgun, 1907 S. E.

THE ANDHRA PRADESH

# Legislative Assembly Debates

## OFFICIAL REPORT

### CONTENTS


| | | | PAGES |
|---|---|---|---|
| (1) | Oral Answers To Questions | ... | 473 |
| (2) | Short Notice Questions and Answers | ... | 493 |
| (3) | Business of the House | ... | 503 |
| (4) | Matters Under Rule 304<br>re: Dowry Death at Rammannapet, Nalgonda District | ... | 503 |
| (5) | Business of the House | ... | 509 |
| (6) | Discussion on Scarcity of Drinking Water in twin Cities | ... | 510 |
| (7) | Papers Laid On The Table | ... | 557 |
| (8) | Government Bill<br>re: Visakhapatnam Municipal Corporation (Amendment) Bill, 1986 (Introduced) | ... | 558 |
| (9) | Annual Financial Statement (Budget) For 1986-87<br>Demands For grants<br>Education. | ... | 558 |


Printed by The Director of Printing, Government of Andhra Pradesh Hyderabad at Navayugam Power Press for M/s The Nellore Printer's Association, Nellore.

THE

# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

## PRINCIPAL OFFICERS

| | |
|---|---|
| Speaker | Sri G. Narayana Rao |
| Deputy Speaker | Sri A. V. Suryanarayana Raju |
| Panel of Chairman | Sri G. Butchiah Chowdary |
| | Sri C. Ananda Rao |
| | Sri K. Yerran Naidu |
| | Sri M. Rajaiah |
| | Sri P. Ramachandra Reddy |
| | Sri R. Ravindranath Reddy |
| Secretary | Sri E. Sadasiva Reddy |
| Deputy Secretaries | 1. A. V. G. Krishna Murthy |
| | 2. Sri C. Venkatesan |
| | 3. Sri N. Pattabhi Rama Rao |
| Assistant Secretaries | 1. Sri P. Satyanarayana Sastry |
| | 2. Sri P. V.K.L.N.V. Raghava Sarma |
| | 3. Sri V. V. Subrahmanyam |
| | 4. Sri K. R. Gopal |
| | 5. Sri T. Muralidhara Rao |
| | 6. Sri V. V. Bhaskara Rao |
| | 7. Sri S. Suryanarayana Murthy |
| | 8. Sri B. K. Rama Rao |
| | 9. Smt G. Sumitra Bai |
| | 10. Sri A. Iswara Sastry |
| Chief Reporter | Smt M. V. S. Jayalakshmi |

THE

# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES

## OFFICIAL REPORT

---

Seventh Day of the fourth Session of the

Andhra Pradesh Legislative Assembly

---

## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

Monday, the 3rd March, 1986

The House met at Half-past Eight of the Clock

( Mr. Speaker in the Chair )

## ORAL ANSWERS TO QUESTIONS.

Mr. Speaker:—I am postponing LAQ No. 71 (841). This will be taken up later.

(L.A.Q. NO. 71—postponed).

### Lift Irrigation on Nagarjuna Sagar Canal at Vengur

72—

*1541–Q.–Sri T. Nageswara Rao (Sathupalli) :–Will the Minister for Major and Medium Irrigation be pleased to state :

(a) whether there is any proposal before the Government for the Lift Irrigation Scheme at Vengur on Nagarjunasagar Left canal ; and

(b) when the scheme will be completed, and if not, the reasons therefor ?

పెద్ద తరహా, మధ్య తరహా నీటి పారుదల శాఖా మంత్రి (శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి) :— (ఎ). (బి –నాగార్జునసాగరు ఎడమ కాలువలపై వెంగూరు వద్ద ఎత్తిపోతల నీటిపారుదల పథకానికి సంబంధించిన ప్రతిపాదన ఏదీ ప్రభుత్వ పరిశీలనలో లేదు అయితే ఆరు తడి ఖరీఫ్ పంట కోసం 1,000 ఎకరాలకు నీటిపారుదల సౌకర్యాన్ని కల్పించేందుకు ఖమ్మం జిల్లా, కొత్తగూడెం తాలూకా లోని వెంకూరు గ్రామ సమీపాన నాగార్జున సాగరు ఎడమ కాలువపై 50.4

---

* An asterisk before the name indicates confirmation by the Member.

కిలోమీటరు వద్ద 21 వ ఎం. బి. సి ఎడమ గట్టుపై ఎంకూరు ఎత్తిపోతల పథకాన్ని దానిని ఎ పి ఎస్ ఐ.డి.సి సూచించింది. దాని అంచనా ఖర్చు రూ. 15.59 లక్షలు, ఎత్తిపోతల నీటిపారుదల పథకాలకు కేటాయించిన 9.82 టి.ఎం.సిల నీటినంతరు ఇదివరకే హైడ్రోలాజికల్‌గా పరిష్కరించిన 37 పథకాలకు పంపిణీ చేయడమయింది ఆయకట్టు స్థిరీకరణ జరిగిన ప్రాంతమంతా అభివృద్ధి చేసేంత వరకు క్రొత్త పథకాలను చేపట్టడం సాధ్యపడదు.

శ్రీ టి. నాగేశ్వరరావు :—అధ్యక్షా, ఖమ్మం జిల్లా, సత్తుపల్లి తాలూకా లోని ఎంకూరు అని అడిగిత ప్రశ్నలో పొరపాటున వెంగూరు అని అనడం జరిగింది. వెంగూరు అనేది ఏ జిల్లాలో ఉందో దానికి ఎత్తిపోతల పథకం ఉందో లేదో మాకు తెలియదు కాని ఇప్పటి ప్రభుత్వం ఎంకూరు అనే పథకానికి శంఖుస్థాపన చేయడం జరిగింది, కొంత పని చేయడం జరిగింది దానికి ఒక సబ్ డివిజన్‌ను కూడా ఏర్పాటుచేయడం జరిగింది. దయచేసి మంత్రిగారు ఎంకూరు ఎత్తిపోతల పథకాన్ని గురించి చెప్పాలని మనవిచేస్తున్నాను.

శ్రీ కె ఇ. కృష్ణమూర్తి : ఎంకూరు ఎత్తిపోతల పథకాన్ని ప్రభుత్వం 22-3-1975 జి.ఓ ద్వారా సాంక్షన్ చేయడం జరిగింది. దానికి 0.982 టి. ఎం. సి. ల నీటిని కేటాయించడం జరిగింది ఈ పథకాన్ని తప్పకుండా ప్రభుత్వం అతి త్వరలో చేపడుతుందని మనవిచేస్తున్నాను

శ్రీ టి. నాగేశ్వరరావు :— అతి త్వరలో అంటే కనీసం ఏ సంవత్సరంలో చేపడతారో చెప్పండి.

శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి : —మూడు నెలలలోపలే ఈ పథకాన్ని మొదలు పెడతామని మనవిచేస్తున్నాను.

శ్రీ బి. వెంకటేశ్వరరావు (మధిర) : - ఈ ప్రశ్నకు సమాధానం చెప్పే సందర్భంలో మంత్రిగారు ఎనుకూరు గురించి చెప్పారు. అది నాకు అర్థం కావడంలేదు. ఎనుకూరులో కాలువ త్రవ్వేటప్పుడు మాగాణి భూములతో సహా అక్కడి రైతుల పొలాలు పోయాయి. అక్కడ లిఫ్టు ఇరిగేషన్ స్కీము పెడతామని ఆనాటి ప్రభుత్వం వాగ్దానం చేసింది. అందువల్ల ఎనుకూరు వద్ద లిఫ్ట్ ఇరిగేషన్ ఏర్పాటుచేసే పథకం ఉందా లేదా? ఇరిగేషన్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ సిఫారసు చేసింది అంటున్నారు.

శ్రీ కె.ఇ. కృష్ణమూర్తి :— ఐ డి.సి. సూచించిన మాట వాస్తవమే. కాని లిఫ్ట్ ఇరిగేషన్‌కు 9.82 టి.ఎం.సి.ల నీటిని మాత్రమే కేటాయించాము. ఆ నీటిని వాడుకోనడానికి ఇప్పటికి 37 పథకాలకు సాంక్షన్ ఇవ్వడం జరిగింది. వాటర్ ఎలోకేషన్, వేరే క్రొత్త పథకాలకు లేదు కాబట్టి ఎనుకూరు పథకం ప్రభుత్వ పరిశీలనలో లేదని మనవిచేస్తున్నాను.

శ్రీ టి. నాగేశ్వరరావు :— ఖమ్మం జిల్లాలో ఉన్న మొత్తం పథకాలు ఎన్ని? మీరు చేపట్టబోయే పథకాలు ఎన్ని? ఈ సంవత్సరం చేపట్టే పథకాలు ఎన్ని?

శ్రీ కె.ఇ. కృష్ణమూర్తి :—ఖమ్మం జిల్లాలో మూడు లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్సు సాంక్షన్ అయినాయి. ఈ మూడింటిని మూడు నెలలలోనే ప్రారంభిస్తామని తెలియజేస్తున్నాను.

శ్రీ టి. నాగేశ్వరరావు :—వాటి పేర్లు చెప్పండి.

శ్రీ కె.ఇ. కృష్ణమూర్తి :—అవి రాతాని లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్, ఎంకూరు లిఫ్టు ఇరిగేషన్ స్కీమ్, మరియు వెంకటాయిపాలెం లిఫ్టు ఇరిగేషన్ స్కీమ్. మొదటి స్కీము 50వ మైలు దగ్గర, రెండవది 61వ మైలు దగ్గర, మూడవది 78వ మైలు దగ్గర ఉన్నాయి.

## Wastage of Water under Nizamsagar Project

73—

* 1755-Q -Sri B. Pandari (Jukkal):—Will the Minister for Major and Medium Irrigation be pleased to state:

(a) whether it has been brought to the notice of the Govt. that 40% of water is being wasted due to improper maintenance of canals of Nizamsagar Project; and

(b) if so, the steps being taken to prevent the wastage ?

పెద్ద తరహా, మధ్య తరహా నీటి పారుదల శాఖామంత్రి (శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి):—

(ఎ) లైనింగు వేయని నిజాంసాగర్ కాల్వలలోను, పంపిణీ కాల్వలలోను నీరు ఆవిరి కావడం వల్ల, సీపేజి వల్ల ఏర్పడే నష్టం సుమారు 40 శాతం వరకూ ఉండవచ్చు. లైనింగు లేనట్టి అనేక సేద్యపు నీటి కాల్వలలో ఈ విధంగా నష్టాలు జరగడం మామూలే. సీపేజి నష్టాలకు ప్రధాన కాల్వలు, పంపిణీ కాల్వల నిర్వహణకు ఏమాత్రం సంబంధం లేదు. ప్రధాన కాల్వలకు, పంపిణీ కాల్వలకు లైనింగు వేయడం ద్వారా ఈ నష్టాలను తగ్గించవచ్చు.

(బి) "నిజాంసాగర్ మెరుగుదల పథకం" క్రింద, ప్రధాన కాల్వ 6 మైళ్ళ పొడవునా 6, 7, 8, 10, 17, 32వ మైలు డిప్ కట్ రీచీలలో లైనింగు వేసే పనిని రూ 80 లక్షల వ్యయంతో చేపట్టడం జరిగింది. మొత్తం ప్రధాన కాల్వకూ, పంపిణీ కాల్వకూ లైనింగు వేస్తేనే తప్ప సీపేజివల్ల కలిగే నష్టాలను బాగా తగ్గించడానికి వీలు కాదు. దీనిని ప్రస్తుతం రూపొందిస్తున్న "ఆధునికీకరణ పథకం" క్రింద చేపట్టడం జరుగుతుంది. 7వ ప్రణాళికా కాలంలో ప్రపంచ బ్యాంకు ఆర్థిక సహాయంతో కేంద్ర ప్రభుత్వం చేపట్టే "జాతీయ జలాల నిర్వహణ ప్రాజెక్టు" క్రింద చేర్చిన ప్రాజెక్టులలో ఈ ఒకటి.

శ్రీ సి.హెచ్. విఠల్ రెడ్డి (నరసపూర్):— ఆధునికీకరణ పథకం ఏడవ ప్రణాళికలో చేర్చబడిందని చెప్పారు కదా. దీనికి ఎంత డబ్బు ఖర్చు అవుతుందని అంచనా వేయబడింది?

శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి: నిజాంసాగర్ ఇంప్రూవ్‌మెంట్ స్కీముకు 1977 లో ప్రభుత్వం జి. ఓ. జారీ చేయడం జరిగింది 11 కోట్ల రూపాయలను ఇవ్వడం జరిగింది కాని తరువాత రివైజ్ చేసి 15 కోట్ల 98 లక్షల రూపాయలకు మరొక జి. ఓ. ఇవ్వడం జరిగింది దాదాపు డిసెంబరు ఆఖరువరకు 15 కోట్ల 26 లక్షల రూపాయలవరకు ఖర్చుచేసి హెడ్ వర్క్స్ రిపేర్, డిస్ట్రిబ్యూటరీస్ రిపేరు, ఆనెకట్స్, ట్యాంక్స్, కాలువల మరమ్మత్తులు కొన్నిచోట్ల వలనరబుల్ రీచెస్, లైనింగ్ మొదలైన పనులు చేపట్టడం జరిగింది.

8-40 a. m. శ్రీ మసాల ఈరన్న (ఆలూరు):— సీపేజ్ వుందని మంత్రిగారు చెప్పారు. కెనాల్ ఏమైనా డేమేజ్ అయి సీపేజ్ వస్తుందా? లేక సైఫాన్ల వల్ల వాటర్ సీపేజ్ అవుతుందా? సైఫాన్‌లు కరెక్టుగా వున్నాయా? ఇప్పుడు, శ్రీరామ్ సాగర్, నిజాం సాగర్, తుంగభద్ర డామ్‌లలో సైఫాన్ షెట్టర్స్ లేవు. వీటివల్ల సీపేజ్ వాటర్ రావడానికి అవకాశం లేదు. సైఫాన్ షట్టర్స్ వీటపై మంత్రిగారు ఏమైనా వివరిస్తారా?

శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి:— అధ్యక్షా, నా సమాధానంలోనే ఈ విషయం మనవి చేశాను. కాలువల మేయింటెయినెన్సుకు సీపేజ్‌కు సంబంధం లేదా అంటే ఎక్కడ అయితే లైనింగులేదో అక్కడ సీపేజ్ జరుగుతూ వుంటుంది. లైనింగు వల్ల ముఖ్యంగా కెనాల్స్‌లో సీపేజ్ చాలావరకు తగ్గించవచ్చునని నా సమాధానంలో చెప్పాను.

Sri Basheeruddin Khan (Bodhan):— The Nizamsagar Canal system, is indeed in a terrible shape. The Government constitued a committee (of which I am also a Member) to re-examine as to how the canals can be re-modelled and modernised so that seepage is minimised, as it is about 40%. I have visited the canal. Whatever repairs have been done, have been done in a haphazard manner. The money is wasted. I would like the hon'ble Minister to examine whether or not the funds have been properly used.

Sri K. E. Krishnamurthy:— The Member has said that he is one of the members of the committee. They have not yet submitted their report. As soon as we receive the report, we shall take necessary steps in the matter.

శ్రీ సి.హెచ్. రాజేశ్వరరావు (సిరిసిల్ల):— అధ్యక్షా, దాదాపు 40 శాతం సీపేజ్ ద్వారా నీరు వృధా పోతున్న సందర్భంలో 7 వ ప్రణాళికలో కేంద్రప్రభుత్వం తలపెట్టిన పథకంలో దీన్ని చేర్చామన్నారు. దీన్ని మొత్తం మాడర్నైజేషన్ చేయడానికి, లైనింగు చేయడానికి మరియు దీన్ని కంప్లీట్‌గా బాగుచేయడానికి ఎన్ని కోట్ల రూపాయలు ఎస్టిమేట్ వేశారు? మీరు చెప్పేది పాతది దానికి రూ. 16 కోట్లు అయిందని చెప్పారు. ఇప్పుడు క్రొత్తగా ఎన్ని కోట్ల రూపాయలు ఎస్టిమేట్ వేశారు? ఈ సంవత్సరంలో విడుదల చేయడానికి మీరు ఎంత అంచనా వేస్తున్నారు?

శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి :— అధ్యక్షా, రెండు పథకాల క్రింద ఈ నిజాం సాగర్‌ను చేర్చడం జరిగింది. రాజేశ్వరరావుగారు అడిగినట్లుగా మాడ్రనైజేషన్ ఆఫ్ కెనాల్ సిస్టిం అనే పథకం క్రింద నిజాంసాగర్ ప్రాజెక్టు గురించి మాడ్రనైజ్ చేయడం జరుగుతూ వుంది. దీనికి దాదాపు రూ. 100 కోట్లు ఖర్చు అవుతుంది. వరల్డు బ్యాంకు సహాయంతో సెంట్రల్ గవర్నమెంటు చేపట్టిన 'నేషనల్ వాటర్ మేనేజ్‌మెంట్ స్కీమ్'లో కూడా ఈ నిజాంసాగర్ ప్రాజెక్టును చేర్చడం జరిగింది. దాని ఎస్టిమేట్ గవర్నమెంటు ఆఫ్ ఇండియా నుంచి రావడం జరుగుతుందని మనవి చేస్తున్నాను.

## ACCIDENTS IN TIRUMALA GHRT ROAD

74—

*1219-Q.-Sri M. Rami Reddy (Tirupathi) :—Will the Minister for Endowments and Housing be pleased to state :

(a) the number of Bus accidents occured on Tirumala Ghat Road during 1983-84 and 1984-85 ; and

(b) the steps taken by T.T.D. to prevents such accidents ?

దేవాదాయ, గృహనిర్మాణశాఖలమంత్రి (శ్రీ ఎన్. యతిరాజారావు) :— (ఎ) తిరుమల ఘాట్ రోడ్డుపై బస్సు ప్రమాదాలు 1983–84 మూడు, 1984–85లో ఒకటి జరిగాయి.

(బి) వాహనాల వేగాన్ని అదుపు చేయడానికి ఘాట్ రోడ్డుపై, ముఖ్యమైన ప్రదేశాలలో స్పీడుబ్రేకర్లు ఏర్పాటు చేశారు. దానివల్ల డ్రైవర్లు బస్సులను ఎంత వేగంతో నడుపుతున్నది జాగ్రత్తగా గమనిస్తూ ఉండడానికి బస్సుల వేగాన్ని క్రమబద్ధం చేయడానికి వీలవుతున్నది. ప్రమాదాలను నివారించేందుకుగాను రెండు ఘాట్ రోడ్లపైన కొన్ని ప్రదేశాలలో రోడ్లు వెడల్పు చేసి మార్పు చేయడం జరిగింది. బస్సు మలుపు తిరిగే ప్రదేశాలలోను, ప్రమాదాలకు ఆస్కారంవున్న ప్రదేశాలలోను సైను బోర్డులను కూడా ఏర్పాటు చేయడం జరిగింది.

శ్రీ పి వెంకటపతి (సత్తెనపల్లి):— ఇటువంటి ప్రమాదాలు జరుగకుండా ప్రత్యేకమైన ప్రార్థనలు ఏమైనా ఏర్పాటు చేశారా?

శ్రీ ఎన్. యతిరాజారావు:— అవి మీరు ఏమైనా నేర్పితే, జరిపితే నేర్చుకుంటామండి.

శ్రీ ఆర్. చెంగారెడ్డి (నగరి):— అధ్యక్షా, ఇంతకు ముందు టిటిడి అధ్వర్యంలో ట్రాన్స్‌పోర్టు వున్నప్పుడు ప్రమాదాలు చాలా తక్కువ వున్నాయి. ఇప్పుడు ఆర్.టి.సి. కి అప్పగించిన తరువాత ప్రమాదాలు ఎక్కువగా వున్నాయని ప్రజలు అంత అపోహపడుతున్నారు. మళ్ళీ, టిటిడి కి అప్పగించే ఆలోచన వుందా? ప్రజల సంక్షేమం దృష్ట్యా తీసుకుంటారా?

శ్రీ ఎన్. యతిరాజారావు — 1983-84, 1984-85 సంవత్సరాలలో ఎన్ని ప్రమాదాలు జరిగాయని మాత్రమే అడగడం జరిగింది. ఇప్పుడు ఆర్.టి.సి.కి అప్పగించిన తరువాత చాలా సమర్థవంతంగా జరుగుతున్నది. టి.టి.డి.కి అప్పగించే సమస్య ఉత్పన్నం కాదు.

శ్రీ ఆర్. చెంగారెడ్డి:— అంతకు ముందు ఆక్సిడెంట్లు జరిగాయా లేదా చెప్పండి?

(సమాధానంలేదు)

శ్రీ సి.హెచ్. విద్యాసాగర్ రావు (మెట్‌పల్లి):— రోప్‌వే వేయడానికి ప్రతిపాదన వుంది. ఆ రోప్‌వే పని ఏమైనా జరుగుచున్నదా? దాని గురించి ఇన్‌వెస్టిగేషన్ చేస్తున్నారా?

శ్రీ ఎన్. యతిరాజారావు:— రోప్‌వే గురించి రైల్వే ఇంజనీరింగు సర్వీసెస్ వారికి వ్రాయడం జరిగింది. వారు సర్వే చేస్తున్నారు. దానికి లోగడ కూడ నేను అసెంబ్లీ సమావేశాలలో ఎస్యూరెన్సు ఇవ్వడం జరిగింది. రోప్‌వే విషయంలో సర్వే పూర్తి కాగానే దాని పని కూడా తొందరగా ప్రారంభిస్తాము

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు —ఒక సంవత్సరం లోపల అవుతుందా?

(సమాధానంలేదు)

## Minimum Wages To Agricultural Labour

75—

*2349-Q —Sarvasri P. Ramaiah (Nidumolu) Jakka Venkaiah (Allur), N. Raghava Reddy (Nakkrekal), B. Hanumanthu (Palair), K. Bujji (Bhadrachalam) and G. Yadagiri Reddy (Ramannapet):- Will the Minister for Labour and Printing be pleased to state:

(a) whether there is any proposal to revise the existing rates of Minimum Wages to Agricultural labour in the State;

(b) if so, the date from which they are going to come into force;

(c) whether there is adequate machinery to oversee the implementation of the agricultural minimum wages; and

(d) if not, the steps taken by the Government to restructure the machinery to suit the present needs?

కార్మిక, ముద్రణ శాఖ మంత్రి (శ్రీ పి. ఇంద్రారెడ్డి):— (ఎ) అవును.

(బి) కనీస వేతనాల చట్టాన్ని సవరించే ఒక ముసాయిదా కనీస వేతనాల సలహా మండలి సమక్షంలో వుంది. దాన్ని 7-4-86 న చర్చించడం జరుగుతుంది. జరిగాక దానికి ఆమోదం ఇవ్వడం జరుగుతుంది.

(సి) అవునండి.

(డి) ఈ ప్రశ్న కు తావులేదంటే.

శ్రీ పి. రామయ్య:— అన్ని అవునండి, కాదండి అని సమాధానాలు వస్తున్నాయి రెండు సంవత్సరాలకు ఒకసారి వ్యవసాయ కార్మికుల కనీస వేతనాలు రివైజ్ చేయవలసి వుంటుంది ఇంతకు ముందు ఎప్పుడు చేశారు? ఇప్పుడు ఏప్రిల్‌లో జరగబోయేదానికి ఎందుకు ఇంత ఆలస్యం జరిగింది? అధ్యక్షా, తమకు తెలియంది కాదు, గ్రామసీమలో వ్యవసాయ కార్మికుల స్థితి గర్భదారిద్ర్యంగా వుంది. కొన్నిచోట్ల మూడు తవ్వల వేతనం అన్నారు. 5 లకు తక్కువ వేతనం వుండే ప్రాంతాలు ఇప్పటికీ మన రాష్ట్రంలో వున్నాయి. అందు వల్ల ఆ వేతనాలు ఈరోజు ధరలకు అనుగుణంగా సవరించి వాటిని అమలు జరపడానికి ఒక ప్రభుత్వ స్టాట్యుటరీ మెషినరీని నియమిస్తే తప్ప వారికి రక్షణ వుండదు మండలానికి ఒక అధికారిని వేసి చట్టబద్ధంగా అధికారాలు కల్పించి అమలు జరిపితే తప్ప లాభముండదని నా ప్రశ్న యొక్క ఉద్దేశ్యం. ఆ విధంగా మంత్రిగారు వ్యవసాయ కార్మికుల గర్భదారిద్ర్య పరిస్థితులకు దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం యొక్క ఆలోచనను చెప్పాలని మనవి చేస్తున్నాను

శ్రీ కె. ఎర్రన్నాయుడు (హరిశ్చంద్రాపురం) :— 'సత్యమేవ జయతే' వెలగడం లేదు అధ్యక్షా.

శ్రీ పి. వెంకటపతి:— కనీస వేతనాల చట్టాన్ని అమలు పరచడానికి కేంద్ర ప్రభుత్వం నియమించినటువంటి కొందరు అనరరీ ఆర్గనైజర్స్ కొన్ని బ్లాకుల్లో వున్న మాట నిజమేనా? అయితే, వారికి ఇస్తున్నటువంటి వేతనాలు వ్యవసాయ కార్మికులకు చెల్లించే కనీస వేతనాలకంటే అతి హీనంగా ఆర్గనైజ్ చేస్తున్నటువంటి వారికి ఇస్తున్న మాట నిజమా? ఇది అన్ని సమితులకు వర్తింపచేస్తారా?

శ్రీ పి. ఇంద్రారెడ్డి:— గౌరవ సభ్యులు అడిగినట్లుగా కనీస వేతనాల చట్టాన్ని ప్రభుత్వం న్యాయంగా 5 సంవత్సరాలకు ఒకసారి సవరించవలసి వుంది ఈనాడు వ్యవసాయ కార్మికుల దుర్భర దారిద్ర్య పరిస్థితులకు దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం రెండు సంవత్సరాలకు ఒకసారి కనీస వేతనాలను సవరించడం జరుగుతుంది. 1983 సంవత్సరంలో వ్యవసాయ కార్మికులకు కనీస వేతనాలు సవరించడం జరిగింది. ఈనాడు కనీస వేతనాల కోసం వేతన బోర్డుల్లో అన్ని కార్మిక సంఘాల ప్రతినిధులు బోర్డులో వుండడం జరుగుతుంది ఆలస్యం జరిగిందని గౌరవ సభ్యులు చెబుతున్నారు. ఈ నెల ఏప్రిల్ 7వ తారీఖున కనీస వేతనాల మండలి సమావేశమవుతుంది. ఈ వేతనాలను సవరించడానికి తయారుచేసిన ముసాయిదాను ఆరోజు చర్చిస్తారు. ఆ రోజు దానికి ఆమోదం తెలపడం జరుగుతుంది ఏప్రిల్ నెలాఖరు వరకు సవరించిన కనీస వేతనాలను వ్యవసాయ కార్మికులకు వర్తింపచేయడానికి అన్ని చర్యలు ప్రభుత్వం తీసుకొంటుంది. కనీస వేతనాలు అమలుపరచడానికి సిబ్బంది విషయంలో గౌరవ సభ్యులు అడిగారు 1985 సంవత్సరంలో కనీస వేతనాలను అమలు పరచడానికి మొత్తం 128 ఏ.ఎల్.వోస్. వుండగా, రాష్ట్ర ప్రభుత్వం అదనంగా

76 మందిని రూ. 82 లక్షలు ఖర్చుపెట్టి వేసుకోవడం జరిగింది. ప్రత్యేకంగా వ్యవసాయ కార్మికులకు కనీస వేతనాలు వర్తింపచేయడానికి 76 మంది ఏ.ఎల్.వో.స్‌ను, జాయింటు కమీషనరును ప్రత్యేకంగా రాష్ట్ర ప్రభుత్వం నియామకం చేయడం జరిగింది. ఎఫెక్టివ్‌గా అమలుపరచడంకోసం చర్యలు తీసుకుంటున్నది. వ్యవసాయ కార్మికులు దాదాపు 83 లక్షల మంది ఎవరైతే అన్ ఆర్గనైజ్డ్‌గా, అసంఘటితంగా వున్నారో వారు దోపిడికి గురి కాకుండా రాష్ట్ర ప్రభుత్వం శక్తివంచన లేకుండా జిల్లా స్థాయిలో, మండల స్థాయిలో, తాలూకా స్థాయిల్లో కూడా కనీస వేతనాలు పొందడానికి వ్యవసాయ కార్మికులను చైతన్యవంతం చేయడం జరుగుతున్నది.

8-50 a m శ్రీ పి. వెంకటపతి :—అసలు విషయం చెప్పలేదు

శ్రీ పి. ఇంద్రారెడ్డి :—చెపుతున్నాను అధ్యక్షా, ఇంకా అనేక విధములుగా లేబర్ ఆఫీసర్స్, ఇనస్పెక్టర్స్, వి.డి.వో.స్, బి.డి.వో.స్, ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్స్ (అగ్రికల్చర్, పంచాయితీ రాజ్) మొదలైన అధికారులు కూడా ఈ కార్యక్రమాన్ని అమలుపరిచేలా చూడాలనిచెప్పి ఆదేశాలు జారీచేయడం జరిగినది 40 బాకులలో ఒరిస్సా పథకం క్రింద గౌరవ వేతనం పొందుతూ ఉన్న అధికారులు కూడా అక్కడ పని చేయుడం జరుగుతోంది. వారి వేతనాల విషయం కూడా గౌరవ సభ్యులు చెప్పారు. ఇది కేంద్ర ప్రభుత్వానికి సంబంధించినది. వారు తక్కువ వేతనం పొందుతూ ఉన్న విషయంలో కేంద్ర ప్రభుత్వానికి ఆల్‌రెడీ విజ్ఞప్తి చేయడం జరిగింది.

శ్రీ పి. వెంకటపతి :—అసలు భోజనమే లేదంటే ఇంక గౌరవ వేతనం ఏమిటి ? అది సెంట్రల్ గవర్నమెంటు గాని, స్టేట్ గవర్నమెంటు గాని అసలు దీనిని అమలుపరచే విషయం చూస్తున్న వారికే యిటువంటి పరిస్థితి ఉన్నప్పుడు ఇంక వారికి ఇంటిగ్రిటి కానీ, నైతిక శక్తి కాని ఏమిటి వుంటుంది ? ఇది కేంద్ర ప్రభుత్వానికి సంబంధించినది అయినా ఆ తరువాత మీరు యివ్వొచ్చు కదా ? దానికి మళ్ళా ఆనరరీ వేతనం అనే పదము. ఇలా నిరుపేద దరిద్రులు కోట్లాది మంది ఉంటే వారికి ఆనరరీ ఏమిటి ?

శ్రీ కె. బుజ్జి :—ఇప్పుడు కనీస వేతనచట్టం గురించి మంత్రిగారు చెప్పారు, రెండు సంవత్సరాలకు ఒకసారి 'ఈ కనీస వేతన చట్టాన్ని మార్పు చేస్తున్నా'మని చెప్పారు. అయితే ఈ వేళ కేంద్ర ప్రభుత్వం చెప్పకరావడంలేదు అలాగే ఈ కనీసవేతన చట్టాన్ని అమలుపరచడానికి రాష్ట్ర ప్రభుత్వం ముందుకు రావడం లేదు. ఇప్పుడు కనీస వేతన చట్టము అమలుపరిచే కాగితాలను రెండు సంవత్సరాలకు ఒకసారి మార్పు చేస్తున్నామని అంటున్నారు. అది కాగితాల మీద మాత్రమే మార్పు చేయడం కాక కనీసం ఈ మూడవ జోన్‌లో అయినా కార్మికులకు గవర్నమెంటు చట్టముచేసి వారికి కనీస వేతనాల చెల్లింపును అమలుపరిచే ప్రయత్నం చేస్తారా ? లేకపోతే కాగితాలు మార్పు చేశామని యిట్లా దులుపుకొని పోవడమేనా ? వీటికి జవాబు యిస్తారా ?

శ్రీ పి. ఇంద్రారెడ్డి:— గౌరవసభ్యులకు ఇంతకుముందే తెలియచేయడం జరిగింది. అనేక సంవత్సరాలుగా ఉన్న ఈ కనీస వేతనాల రంగములో ఉన్నటువంటి కార్మికులకు వేతనాలు అమలు పరిచే విషయములో ఇప్పుడిప్పుడే రాష్ట్ర ప్రభుత్వం 1985వ సంవత్సరములో అదనముగా 76 ఎ.ఎల్.ఓ.స్‌ను నియామకం చేయడం జరిగింది. దీనిని పకడ్బందీగా అమలు చేయడానికి అన్ని చర్యలు తీసుకోవడం జరుగుతోంది. 1985లో దాదాపు 150 కేసులను కార్మికశాఖ అధికారులు పట్టుకొని రు. 10 వేల వరకు న్యాయమైన వేతనాలను కార్మికులకు ఇప్పించడం జరిగింది. ఇంకా విస్తృతంగా గ్రామ స్థాయి వరకు వర్తింప చేయడానికి కార్మిక శాఖ అధికారులే కాకుండా వివిధ శాఖల అధికారుల సహకారం తీసుకోవడం జరుగుతోంది.

శ్రీ మహమ్మద్ జానీ (గుంటూరు-I) :—మంత్రిగారు 'సి' కి సమాధానముగా 'అవును' అన్నారు. వ్యవసాయ కార్మికులు కుగ్రామాలలోను, పల్లె ప్రాంతాలలోను ఉంటారు. మన దగ్గర ఉన్న యంత్రాంగము కుగ్రామాలలో, పల్లె ప్రాంతాలలో ఉన్న భూస్వాముల నుంచి వ్యవసాయి కార్మికులకు ఈ కనీస వేతనాలను ఇప్పించే దానికి సరిపోయేటట్లు ఉన్నదా ? దీనికి ఖచ్చితమైన సమాధానం చెప్పాలి.

శ్రీ పి. ఇంద్రారెడ్డి:—ఇప్పుడు ఉన్నటువంటి సిబ్బంది విషయాలు తెలియచేయడం జరిగింది. ఉన్న సిబ్బంది కనీస వేతనాలు అమలు విషయం చూస్తున్నారు.

శ్రీ మహమ్మద్ జానీ :— వ్యవసాయ కార్మికులు గ్రామీణ ప్రాంతాలలో ఉంటారు. మనకు ఉన్న యంత్రాంగము గ్రామీణ ప్రాంతాలకు పోయి ఈ కనీస వేతనాల చట్టం అమలుజరగుతున్నదా అనేది చూస్తోందా? యంత్రాంగము ఉన్నదా ? లేకపోతే ఏమి చర్యలు తీసుకుంటున్నారు. కనీస వేతనాలు ఇప్పించే దానికి, కుగ్రామాలకు పోయి చూసి ఇప్పించే దానికి ఏమి ఏర్పాట్లు చేస్తున్నారు?

శ్రీ పి ఇంద్రారెడ్డి :—ఉన్న సిబ్బంది మారుమూల గ్రామాలకు పోయే దానికి అదనపు సౌకర్యాలు కల్పించే విషయములో వారికి వాహనాలు కలుగచేసి, కరపత్రాలు పంచి, మైక్రోఫోన్స్ ఇచ్చి విస్తృత ప్రచారం చేసి కనీస వేతనాలు అమలు విషయములో చైతన్యవంతము చేసే కార్యక్రమం చేపట్టడములో కార్మిక శాఖ నిమగ్నమై ఉంది.

శ్రీ జి. యాదగిరిరెడ్డి :— మంత్రిగారు ఇచ్చిన సమాధానం అమలులో లేదు. గ్రామీణ ప్రాంతాలలో వ్యవసాయ కార్మికులు నికృష్టమైన జీవితం గడుపుతూ దోపిడీకి గురవుతున్నారు. ఎక్కడైనా, ఏ జిల్లాలో అయినా వారి సిబ్బంది ఈ చట్టాన్ని అమలు చేయడం జరుగుతోందా ? అమలు చేయడానికి ప్రయత్నం చేస్తోందా ? రెండవది, ఈ కార్మికులకు వేతనాల చట్టాన్ని అమలు పరిచే దానికి సరిపోయే సిబ్బందిని నియమించడానికి ఇప్పటివరకు చర్యలు తీసుకుందా, తీసుకుంటోందా ? మూడవది రైతుల దగ్గర ఉన్న వ్యవసాయ కార్మికులు పొలాల్లో పనిచేస్తూ ఉన్నప్పుడు కరెంట్ షాక్ కొట్టి చనిపోవడం, వ్యవసాయ ఉపకరణాల కోసం చెట్లు ఎక్కి పడినప్పుడు అంగవైకల్యం చెందడం

జరుగుతోంది. అలాంటి వ్యవసాయ కార్మికులకు ఎక్స్‌గ్రేషియా ఇవ్వడానికి ఈ ప్రభుత్వం ఆలోచించే ప్రయత్నాలు చేస్తున్నదా ? వ్యవసాయ కార్మికులు వేల సంఖ్యలో అంగవైకల్యం చెందిన వారు ఉన్నారు. అలాగే కరెంట్ షాక్ కొట్టి చనిపోతున్న వారు ఉన్నారు. వారి భార్యా పిల్లలు అటువంటి పరిస్థితులలో బజారున పడి నికృష్టమైన దారిద్ర్యమును అనుభవిస్తూ కనీస జీవ భృతి లేకుండా ఉన్న వారు ఉన్నారు. అటువంటి వారికి ఎక్స్‌గ్రేషియా చెల్లించే దానికి ఈ ప్రభుత్వం ఆలోచిస్తున్నదా ?

శ్రీ పి. ఇంద్రారెడ్డి :— ప్రభుత్వం అన్ని విషయాలను పరిశీలిస్తుంది.

శ్రీ జి. యాదగిరిరెడ్డి:— పరిశీలించడం ఆలోచించడం ఎప్పుడు సమాధానమైతే చర్యలు ఎప్పుడు తీసుకుంటారు అనే దానికి నిర్దిష్టమైన సమాధానం చెప్పాలి కదా ! ఇంకా పరిశీలిస్తున్నాము అంటే ఎలా ?

శ్రీ పి. ఇంద్రారెడ్డి :— గౌరవ సభ్యులు యాదగిరిరెడ్డిగారు కనీస వేతన చట్టం ఎక్కడ అమలుపరచడం జరగడం లేదో ప్రభుత్వ దృష్టికి తీసుకువస్తే అమలు జరిపిస్తాము. కాని అన్ని రంగాలలో అమలు పరచడం జరుగుతోంది.

శ్రీ బి. హనుమంతు :— చిన్న, పెద్ద గవర్నమెంటు ఉద్యోగస్థులు పని చేస్తూ నష్టపడి వికలాంగులైతే వారికి పెన్షన్, ఇతర సౌకర్యాలు కల్పిస్తున్నారు. అట్లాగే వ్యవసాయ కార్మికులకు పొలాల్లో బండి మీద పడి దెబ్బ తగిలినా, అరక దెబ్బ తగిలినా, చెట్టు మీదనుంచి పడి వికలాంగులైనా వారికి ఆసుపత్రి సౌకర్యము, పెన్షన్, నష్టపరిహారం ఏమీ ఇవ్వడం లేదు. అటువంటి వారికి ఇవన్నీ కల్పించడానికి చట్టం చేసి ఏమైనా అమలు చేస్తారా ?

శ్రీ పి. ఇంద్రారెడ్డి :— ఈనాడు కనీస వేతనాల చట్టం అమలు విషయములో గౌరవసభ్యులు అనేక ప్రశ్నలు వేయడం జరిగింది. దీనికి రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న చర్యలు, ఇంకా అదనంగా తీసుకోవలసిన వాటి గురించి వారు సూచించడం జరిగింది. దీని విషయములో ప్రభుత్వం తప్పనిసరిగా చర్యలు తీసుకుంటుంది. మారుమూల గ్రామాలలో ఉండే వ్యవసాయ కార్మికులు కాళ్ళు, చేతులు పోగొట్టుకున్న దాని విషయములో వారు కంప్లయింట్ ఇస్తే డెప్యూటీ కమిషనర్ ఆఫ్ లేబర్ పర్యవేక్షణలో ఉన్న అధికారి చూస్తారు. పేమెంట్ ఆఫ్ కాంపెన్సేషన్ వేజెస్ క్రింద వారికి ఇప్పించడం జరుగుతుంది.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు :— ఏప్రిల్ మాసములో సవరించుదామనుకొనేటటువంటి కనీస వేతనాల సవరణకు సంబంధించిన ప్రతిపాదన ఏమిటి ? వేతనాలు ఏ ప్రాతిపదికపైన నిర్ణయించబోతున్నారు ?

శ్రీ పి. ఇంద్రారెడ్డి : — కాస్ట్ ఆఫ్ లివింగ్ ఇండెక్స్ ఆధారముగా వేతనాన్ని సవరించడం జరుగుతుంది. కాస్ట్ ఆఫ్ లివింగును బట్టి రెండు సంవత్సరాలకు సవరించడం జరుగుతుంది. కనీస వేతనాలను మూడు షెడ్యూల్స్ క్రింద విభజించి అమలుపరచడం జరుగుతోంది. మొదటి షెడ్యూల్‌లో ఉదాహరణకు ఎడల్ట్ సర్వెంట్‌కి రూ. 2400 లు వచ్చే 1986 ఎక్సయిజ్ సంవత్సరానికి

రూ. 2800, అదే సెకండ్ జోన్‌లో రూ. 2000 ఉంటే దానికి రూ. 2400, మూడవ జోన్‌లో రూ. 1600 ఉంటే దానిని రూ. 1920 కి సవరించడం జరుగుతుంది.

శ్రీ సి.హెచ్. రాజేశ్వరరావు :— కాస్ట్ ఆఫ్ లివింగ్ ఇండెక్స్ అని మంత్రిగారు చెప్పారు. రూ. 1800, రూ. 1900 సంవత్సరానికి నిర్ణయించ పోతున్నారు అంటే కాస్ట్ ఆఫ్ లివింగ్ ఇండెక్స్ ఎట్లా ఉంది ? సంవత్సరానికి రూ. 1800 అంటే నెలకు రూ. 150. ఇలా వేతనాలు మీరు సవరించబోతూ ఉంటే ఇక ఈ రాష్ట్రములోని నిరుపేదలకు భవిష్యత్తు అనేది ఉంటుందా ? కాస్ట్ ఆఫ్ లివింగ్ ఇండెక్స్ బేసిస్ ఏమిటి అన్నది వివరించండి.

శ్రీ పి. ఇంద్రారెడ్డి :— విచారిస్తాను.

Irrigation Sources In Tribal Areas

76—

*1227 Q.-Sarvasri Chanda Lingaiah (Burgumpahad) and V. Narasimha Rao (Kothuru):—Will the Minister for Tribal Welfare be pleased to state:

(a) whether irrigation sources were provided to the tribals in scheduled areas; and

(b) if so, the details of the scheme?

గిరిజన సంక్షేమ శాఖ మంత్రి (శ్రీ జి. రామారావు):-(ఎ) అవునండీ.

(బి) పథకాల వివరాలను తెలిపే వివరణను సభా సమక్షంలో ఉంచడమయింది.

(Statement)

## STATEMENT PLACED ON THE TABLE OF THE HOUSE

### 1. MINOR IRRIGATION SCHEMES COMPLETED UPTO END OF VI TH FIVE YEAR PLAN (1980-85) UNDER TRIBAL SUB-PLAN.

| Sl. No. | District | Schemes completed upto end of IVth Plan. (1969-74) | | | Schemes completed during Vth Plan (1974-78) | | | Schemes completed during Annual Plan (1978-79) | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | | No. | Expenditure in Rs. lakhs | Ayacut in acres. | No. | Expenditure in Rs. lakhs | Ayacut in acres | No. | Expenditure in Rs. lakhs | Ayacut in acres. |
| 1. | Visakhapatnam | 16 | 26.087 | 4,235 | 2 | 15.18 | 750 | 3 | 7.822 | 860 |
| 2. | East Godavari | 15 | 41.789 | 6,575 | 2 | 5.75 | 388 | – | – | – |
| 3. | West Godavari | 14 | 15.694 | 2,030 | 6 | 12.68 | 1,278 | 3 | 6.56 | 223 |
| 4. | Khammam | 35 | 26.936 | 4,971 | 10 | 33.047 | 3,809 | – | – | - |
| 5. | Warangal | 6 | 1.58 | 322 | 8 | 3.66 | 353 | 6 | 5.81 | 301 |
| 6. | Adilabad | 29 | 17.302 | 4,674 | 8 | 6.69 | 1.181 | 1 | 1.91 | 91 |
| 7. | Srikakulam | 13 | 14.947 | 4,317 | – | – | – | 7 | 4.808 | 212 |
| 8. | Vizianagaram | – | - | – | - | – | - | – | – | – |
| | TOTAL | 128 | 144.335 | 27,124 | 36 | 77.007 | 7,759 | 20 | 26.910 | 1,687 |

| Sl No. | District | Schemes completed during Annual Plan (1979–80) | | | Schemes completed during VIth Plan (1980–85) | | |
|---|---|---|---|---|---|---|---|
| | | No. | Expenditure in Rs. lakhs | Ayacut in acres | No. | Expenditure in Rs lakhs | Ayacut in acres. |
| 1. | Visakhapatnam | 1 | 5.69 | 150 | 5 | 18 36 | 2,873 |
| 2. | East Godavari | 2 | 9.764 | 312 | 5 | 22.879 | 707 |
| 3. | West Godavari | – | – | – | 6 | 42.205 | 1,657 |
| 4. | Khammam | 2 | 9.75 | 501 | 4 | 31.55 | 976 |
| 5. | Warangal | 1 | 0.90 | 400 | 8 | 35.838 | 700 |
| 6. | Adilabad | – | - | – | 10 | 25.316 | 879 |
| 7. | Srikakulam | – | – | – | – | – | – |
| 8. | Vizianagaram | – | – | – | 3 | 51.79 | 1,195 |
| | TOTAL | 6 | 26.104 | 1,363 | 41 | 227.938 | 8,987 |

STATEMENT PLACED ON THE TABLE OF THE HOUSE WITH REFERENCE TO CLAUSE (b) OF L. A. Q. NO. 1227 GIVEN NOTICE OF BY SRI CHANDA LINGAIAH AND SRI V. NARASIMHA RAO, M.L.As.

1. Minor Irrigation Schemes Completed upto end of VIth Five Year Plan (1980–85) under Tribal Sub-Plan.

| Sl. No. | District | Schemes completed upto end of IVth Plan (1969–74) | | | Schemes completed during Vth Plan (1974–78) | | | Schemes completed during Annual Plan (1978–79) | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | | No. | Expenditure in Rs. lakhs | Ayacut in acres. | No. | Expenditure in Rs. lakhs | Ayacut in acres. | No. | Expenditure in Rs. lakhs | Ayacut in acres. |
| 1. | Visakhapatnam | 16 | 26.087 | 4,235 | 2 | 15.18 | 750 | 3 | 7.822 | 860 |
| 2. | East Godavari | 15 | 41.789 | 6,575 | 2 | 5.75 | 388 | — | — | — |
| 3. | West Godavari | 14 | 15.694 | 2,030 | 6 | 12.68 | 1,278 | 3 | 6.56 | 223 |
| 4. | Khammam | 35 | 26.936 | 4,971 | 10 | 33.047 | 3,809 | — | — | — |
| 5. | Warangal | 6 | 1.58 | 322 | 8 | 3.66 | 353 | 6 | 5.81 | 301 |
| 6. | Adilabad | 29 | 17.302 | 4,674 | 8 | 6.69 | 1,181 | 1 | 1.91 | 91 |
| 7. | Srikakulam | 13 | 14.947 | 4,317 | — | — | — | 7 | 4.808 | 212 |
| 8. | Vizianagaram | — | — | — | — | — | — | — | — | — |
| | Total | 128 | 144.335 | 27,124 | 36 | 77.007 | 7.759 | 20 | 26.910 | 1,687 |

| Sl. No. | District | Schemes completed during Annual Plan (1979–80) No. | Expenditure in Rs. lakhs | Ayacut in acres. | Schemes completed during VIth Plan (1980–85) No. | Expenditure in Rs. lakhs | Ayacut in acres. |
|---|---|---|---|---|---|---|---|
| 1. | Visakhapatnam | 1 | 5.69 | 150 | 5 | 18.36 | 2,873 |
| 2. | East Godavari | 2 | 9.764 | 312 | 5 | 22.879 | 707 |
| 3. | West Godavari | .. | — | — | 6 | 42.205 | 1,657 |
| 4. | Khammam | 2 | 9.75 | 501 | 4 | 31.55 | 976 |
| 5. | Warangal | 1 | 0.90 | 400 | 8 | 35.838 | 700 |
| 6. | Adilabad | .. | .. | — | 10 | 25.316 | 879 |
| 7. | Srikakulam | .. | .. | — | — | — | — |
| 8. | Vizianagaram | .. | .. | — | 3 | 51.79 | 1,195 |
| | Total | 6 | 26.104 | 1,363 | 41 | 227.938 | 8,987 |

3. Rural Landless Employment Guarantee Programme :

Under RLEGP 957 no. of irrigation works at an estimated cost of Rs. 117.64 lakhs have been taken up as shown below during 1984–85 and 1985–86.

( Rs. in lakhs )

| Sl. No. | District | Details of MI works taken up (numbers) C.I wells | Check dams | Restoration works | L.I. works | Total | Total estimated cost |
|---|---|---|---|---|---|---|---|
| 1. | Srisailam | — | — | — | — | .. | .. |
| 2. | Vizianagaram | 1 | 7 | .. | .. | 8 | 2.00 |
| 3. | Visakhapatnam | .. | .. | 66 | .. | 66 | 7.84 |
| 4. | East Godavari | .. | 11 | 2 | 1 | 14 | 9.25 |
| 5. | West Godavari | .. | 2 | 1 | 2 | 5 | 3.00 |
| 6. | Khammam | 454 | .. | 1 | .. | 455 | 34.20 |
| 7. | Warangal | 15 | .. | .. | .. | 15 | 2.25 |
| 8. | Adilabad | 394 | .. | .. | .. | 394 | 59.10 |
| | | 864 | 20 | 70 | 3 | 957 | 117.64 |

4. N. R. E. P.

Under National Rural Employment Programme (NREP) 131 works at an estimated cost of Rs. 60.89 lakhs were taken up during 1984–85 details of which are shown below :

| Sl. No. | District | Irrigation wells | Restoration of MI tanks | Check dams | Water cisterns | Total Estimated cost |
|---|---|---|---|---|---|---|
| 1. | Srikakulam | — | — | 16 | — | 4.30 |
| 2. | Vizianagaram | 1 | 3 | 1 | 1 | 3.50 |
| 3. | Visakhapatnam | — | — | 12 | — | 2.06 |
| 4. | East Godavari | — | — | 4 | — | 9.80 |
| 5. | West Godavari | .. | 2 | 4 | — | 3.40 |
| 6. | Khammam | .. | 36 | 51 | — | 37.83 |
| 7. | Warangal | .. | — | — | — | — |
| 8. | Adilabad | .. | — | — | — | — |
| | | 1 | 41 | 88 | 1 | 60.89 |

5. Minor Irrigation Plan :

Under M. I. Plan it is proposed to take up the following works to a tune of Rs. 10.85 lakhs during 1985–86 :

(Rs. in Lakhs)

| Sl. No. | District | Amount released during 1984–85 | Works taken up: Restoration works | Works taken up: Check dams | Estimated cost of works taken up | Tentative allocation for 1985–86 |
|---|---|---|---|---|---|---|
| (1) | (2) | (3) | (4) | (5) | (6) | (7) |
| 1. | Srikakulam | 0.40 | 2 | — | 0.65 | 0.15 |
| 2. | Vizianagaram | 0.20 | 1 | 1 | 0.50 | 0.27 |
| 3. | Visakhapatnam | 0.70 | 7 | — | 2.30 | 0.84 |
| 4. | East Godavari | 0.30 | 2 | 2 | 1.50 | 0.39 |
| 5. | West Godavari | — | 1 | — | 0.25 | 0.12 |
| 6. | Khammam | 0.50 | 4 | — | 2.50 | 0.69 |
| 7. | Warangal | 0.50 | 3 | — | 1.35 | 0.33 |
| 8 | Adilabad | 1.00 | — | — | 1.80 | 0.36 |
| | Total | 3.60 | 20 | 3 | 10.85 | 3.15 |

6. Drought Relief Works :

Under Drought 2316 works (shown below) at an estimated cost of Rs. 379.70 lakhs are taken up during 84–85 and 85–86.

| | Irrigation wells | M.I. works | Check dams | L.I. | other works | Total: Nos. | Total: Estimated cost |
|---|---|---|---|---|---|---|---|
| Srikakulam | 8 | 16 | 44 | — | 14 | 82 | 18.70 |
| Vizianagaram | 23 | — | 21 | 7 | — | 51 | 13.75 |
| Visakhapatnam | — | 23 | 1 | — | — | 24 | 13.40 |
| East Godavari | — | 8 | — | 1 | 1 | 10 | 7.10 |
| West Godavari | 60 | 19 | 2 | 9 | — | 90 | 18.90 |
| Khammam | 156 | 13 | 1 | — | — | 170 | 38.23 |
| Warangal | — | 96 | 4 | — | — | 100 | 33.62 |
| Adilabad | 1789 | — | — | — | — | 1789 | 236 10 |
| Total | 2036 | 175 | 73 | 17 | 15 | 2316 | 379.70 |

శ్రీ పి. వెంకటపతి :— అధ్యక్షా, అనేక ... దు ... అమలు జరగడం లేదని, అన్యాయం జరుగుతోంది ... ఒక్కటి కూడా పరిష్కారం కాలేదు. ... ఎన్ని పరిష్కరించబడుగున్నాయి ? ... పెండింగులో ఉన్నాయి ? ఇది తీవ్రమైన సమస్య. దీనికి ... సమాధానం ...

(జవాబు లేదు)

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డి (మలక్ పేట) :— ... ఇరిగేషన్ విషయంలో ప్రశ్న వేశాను. దానికి సభాసమయంలో వివరాలు ఇచ్చారు. ఎస్. ఆర్. ఇ. పి. క్రింద ... వరంగల్, ఆదిలాబాద్ జిల్లాలలో నిల్ గా ఉంది. మైనర్ ఇరిగేషన్ ... ఇవి ట్రైబల్ జిల్లాలు కావా ? ... ట్రైబల్స్ ... రకమైన ఎటిట్యూడ్ ని ఈ గవర్నమెంటు తీసుకొని ... మైనర్ ఇరిగేషన్ ఫెసిలిటీస్ కల్పించాలి.

శ్రీ జి. రామారావు :— అధ్యక్షా, ... జిల్లాలో ట్రైబల్స్ ఉన్నారు కానీ అక్కడ కొన్ని పథకాలు ... సుకోలేదు. ... ఈ సంవత్సరం ఆ జిల్లాలో తీవ్రంగా ... జరుగుతుంది. కొన్ని కొన్ని ... లో ... కొన్ని పథకాలు తీసుకోవడం జరుగుతుంది ... కొన్ని ... లో కొన్ని ... కొన్ని జిల్లాలలో ఇతర పథకాలు — ... కంగా ... కోవడం ... 7వ ప్రణాళికలో తప్పకుండా అన్ని జిల్లాలలో తీసుకుంటాము అని మనవి చేస్తున్నాను

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డి :— అధ్యక్షా, రెండు ... స్కీములు శ్రీకాకుళం జిల్లాలో తీసుకోలేదు ; ఎందుకు ? ... నుంచే ఎందుకు తీసుకోలేదు ?

మిస్టర్ స్పీకర్ :— ఈ సంవత్సరం చేయబోతున్నట్లు చెప్పారు ... దా ? ఎన్ని తీసుకోలేదనేదే ప్రశ్న కానీ ఎందుకు తీసుకోలేదనేది కాదు.

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డి :— దీనికి జవాబు చెప్పాలి ...

శ్రీ జి. రామారావు :— పరిశీలించి తప్పకుండా అన్ని జిల్లాలకు తీసుకుంటామని మనవి చేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ :— రీసెంట్లీ ఫార్ములేట్ చేశారు కదా ?

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డి :— శ్రీకాకుళం పాత జిల్లానే. ఆర్. ఎస్. ఇ. జి. పి. క్రింద ఒక్క పని కూడా శ్రీకాకుళంలో తీసుకోలేదు. రూరల్ లాండ్ లెస్ ఎంప్లాయిమెంటు క్రింద, మైనర్ ఇరిగేషన్ క్రింద ఒక్క ప్రోగ్రాం తీసుకోలేదు. శ్రీకాకుళంలో ట్రైబల్స్ ఉన్నంతగా ఎక్కడా లేరు. ఎన్. ఆర్. ఇ. పి. క్రింద వరంగల్, ఆదిలాబాద్ లలో ఒక్కటి తీసుకోలేదు. శ్రీకాకుళం, ఆదిలాబాదు జిల్లాలలో ఉన్నంత మంది ట్రైబల్స్ ఎక్కడా లేరు. ఆ రెండు జిల్లాలలో ముఖ్యమైన ప్రోగ్రాంస్ కూడా తీసుకోకపోవడానికి కారణం ఏమిటి ?

శ్రీ ఆర్. చెంగారెడ్డి - మంత్రి గారికి స్పీకర్ గారు రెస్పాన్స్ ఇస్తున్నారు.

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డి :— అధ్యక్షా, మీరు మా రెస్క్యూకి రావాలి. రిప్లయి చెప్పమనండి.

మిస్టర్ స్పీకర్ :— తీసుకోలేదు అంటున్నారు కదా ?

శ్రీ. ఎన్. ఇంద్రసేనారెడ్డి :— ఎందుకు తీసుకోలేదో చెప్పమనండి.

శ్రీ జి. రామారావు :— అదిలాబాద్ జిల్లాలలో ఎన్. ఆర్. ఇ. పి. తీసుకున్నాము. శ్రీకాకుళం జిల్లాలో తీసుకుంటాము. ప్లాన్ వేశాము. వివరాలు తప్పకుండా అందజేస్తాను. తప్పకుండా శ్రీకాకుళంలో కూడా తీసుకుంటాము.

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డి :— ఇదేనా జవాబు అధ్యక్షా ?

శ్రీ డి. శ్రీపాదరావు (మంథని) కరీంనగర్ జిల్లాలో మహాదేవపురంలో ట్రయిబల్స్ చాలా ఉన్నారు. ఈ పథకాలు, ఇరిగేషన్ సోర్సెస్, ట్రయిబల్ ఫెసిలిటీస్ అని డిక్లేర్ చేసినవి కూడా తీసుకోలేదు. స్పెషల్ స్కీములు ఏవీ ఇవ్వలేదు. ఇక్కడ చాలా మంది ట్రయిబల్స్ ఉన్నారు.

శ్రీ జి. రామారావు :— కరీంనగర్‌లో ట్రయిబల్స్ ఉన్నారు. తప్పకుండా పరిశీలించి తీసుకుంటాము.

శ్రీ డి. శ్రీపాదరావు :— అధ్యక్షా, కరీనగర్ మహాదేవపురం విషయం చెప్పమనండి.

శ్రీ జి రామారావు :— తప్పకుండా పరిశీలిస్తాను.

శ్రీ జె. సి. దివాకర రెడ్డి (తాడిపత్రి) :— లిస్టు ప్రకారం చూస్తే రాయలసీమలో ట్రయిబల్స్ ఉన్నారా లేదా అనే అనుమానం వస్తున్నది. ఉంటే ఎందుకు ఒక్క పని కూడా చేపట్టలేదు ? నిర్దిష్టమైన సమాధానం కావాలి. ఉన్నారా ? ఉంటే ఎందుకు చేపట్టలేదు ?

శ్రీ జి. రామారావు :— అధ్యక్షా, ఇది కొత్త ప్రశ్న.

శ్రీ జె. సి. దివాకరరెడ్డి :— ఇది కొత్త ప్రశ్న ఎందుకు అవుతుంది ? సమాధానం చెప్పమనండి.

(జవాబు లేదు)

శ్రీ కుడిపూడి ప్రభాకర రావు (అమలాపురం) :— అధ్యక్షా, ఒక క్లారిఫికేషన్. ముఖ్యమంత్రి గారికి సంబంధించిన శాఖలను కొన్ని, ఇతర మంత్రులతో సమాధానం చెప్పించడానికి అనుమతి ఇచ్చారు. అదే రకంగా ట్రయిబల్ వెల్ ఫేర్ మంత్రి గారి ప్రశ్నలకు సమాధానం చెప్పడానికి మరొక మంత్రిగారికి అనుమతి ఇవ్వాలి. సభ్యులు అనేక ముఖ్యమైన ప్రశ్నలు వేస్తున్నారు. సమాధానం కావాలి. మీరు కూడా మొహమాటం పడవలసి వస్తుంది. తమరు ముఖ్యమంత్రిగారికి పర్మిషన్ ఇచ్చారు కదా ?

మిస్టర్ స్పీకర్ :— మీరు సూచన చేశారుగా.

శ్రీ వి. నరసింహారావు :— అధ్యక్షా, శ్రీకాకుళం, విజయనగరం జిల్లాల లోని గిరిజన ప్రాంతాలలో మైనర్ ఇరిగేషన్ క్రింద సీతంపేట, బొమ్మలక్ష్మీ పురం గిరిజన ప్రాంతాలలో ఎన్ని ఇరిగేషన్ స్కీములు ప్రతిపాదనలో ఉన్నాయి? అవి అమలులోకి రావడానికి ప్రభుత్వం చర్య తీసుకుంటుందా ?

శ్రీ జి. రామారావు :— అధ్యక్షా, వివరాలు తెప్పించి తప్పకుండా పరిశీలించి, చర్య తీసుకోవడం జరుగుతుంది. ఈ సంవత్సరంలో తీసుకుంటాము. వివరాలు కావాలంటే సభలో పెట్టాము. ఇంకా మరి కొన్ని వివరాలు కావా లంటే స్పీకరు గారి ద్వారా సభ్యులకు అందజేస్తాము. తప్పకుండా అమలు చేస్తాము.

## Direc Elections to Municipal Chairmen

77—

*1879-Q.-Sarvasri U. Venkateshwarlu (Bapatla), G. Nagi Reddy (Dharmavaram), U. Ramachandra Raju (Vijayawada West). and V. Narayana Rao (Sirpur) :—Will the Minister for Municipal Administration be pleased to state :

(a) whether there is any proposal to conduct direct election to the Office of Municipal Chairmen; and

(b) if so, when ?

మునిసిపలు పరిపాలనా శాఖ మంత్రి (శ్రీ కె. కళా వెంకటరావు) :—

(ఎ) లేదండీ.

(బి) ఈ ప్రశ్నకు తావులేదు.

9-10 a.m. డాక్టర్ వై. ఎస్. రాజశేఖర రెడ్డి (పులివెందల):—పురపాలక సంఘ అధ్యక్ష పదవులకు నో కాన్ఫిడెన్స్ మోషన్‌లో సింగిల్ గూప్ మెజారిటీ సిస్టమ్ తెచ్చి కేవలం మునిసిపల్ చైర్మన్లను అది కూడా కార్పొరేటర్స్ యొక్క దయాదాక్షిణ్యాల మీద ఆధారపడేట్లుగా చట్టం మారింది కాబట్టి మొత్తం మునిసిపాలిటీ వ్యవస్థల యొక్క పరిస్థితి అన్యాయంగా తయారవుతోంది. చాలా లంచగొండితనం పేరుకుపోయింది. ఖచ్చితమయిన పద్ధతిలో పని చేయాలని అంటే ప్రత్యక్ష ఎన్నికలు తప్ప వేరే మార్గం లేదు. లేకపోతే ఓల్డు సిస్టమ్ 2/3 మెజారిటీ పద్ధతి ఉంటే తప్ప నో కాన్ఫిడెన్స్ మోషన్ మూవ్ చేయడానికి వీలులేదనే పద్ధతిని ప్రభుత్వం ఆలోచిస్తుందా?

శ్రీ కె. కళా వెంకటరావు:—ఇంత వరకూ ఆ ప్రశ్న ఉత్పన్నం కాలేదు.

డాక్టర్ వై. ఎస్. రాజశేఖరరెడ్డి:—ఉత్పన్నం కాలేదు కాదు. మంత్రి గారి పర్సనల్ ఎక్స్‌పీరియన్స్ విషయంలో వాస్తవం అవునా కాదా?

వాస్తవానికి తెలుగు దేశం పార్టీ కూడా మునిసిపల్ చైర్మన్ విషయంలో వారికి సంబంధించిన మునిసిపల్ చైర్మన్ ఖచ్చితంగా, మర్యాదగా, లంచగొండి తనం లేకుండా పని చేయాలని అనుకున్నప్పుడు, చేయలేక వారి మునిసిపాలిటిని వారే రద్దు చేసుకోవలసిన పరిస్థితి వచ్చిందా? లేదా? వచ్చినప్పుడు అటువంటి ఇబ్బంది ఉత్పన్నం కాకుండా ఉండడానికి ఇప్పటికయినా ప్రత్యక్ష ఎన్నికలు 2/3 మెజారిటీతో కాని ఏర్పాటు చేయడానికి ప్రయత్నం చేస్తారా?

శ్రీ కె. కళా వెంకటరావు:—గతంలో సూచించిన విషయాలను ప్రభుత్వం ఆలోచనలోకి తీసుకుంటుందని అధ్యక్షుల వారి ద్వారా మనవి చేస్తున్నాను.

శ్రీ పి. వెంకటపతి:—అసలు ఈ పురపాలక సంఘాలన్నిటికి గడువు లోపల ఖచ్చితంగా ఎన్నికలు జరుగుతాయా?

శ్రీ కె. కళా వెంకటరావు:—ఈ ప్రశ్న దీనికి సంబంధించినది కాదు.

శ్రీ పి. వెంకటపతి:—ఇది సంబంధం లేని మాట? ఎన్నికలు గడువు ముగిసే లోపు జరుపుతున్నారా? దానికి సమాధానం ఇస్తున్నారా?

శ్రీ కె. కళా వెంకటరావు:—ఇంత వరకూ చట్ట ప్రకారం జరిగే విధానాలను ప్రభుత్వం చేస్తూనే ఉన్నది. దీనికి వారు డివియేషన్‌కు వచ్చారు కాబట్టి సరయిన సమాధానం చెప్పడం కష్టం.

శ్రీ పి. వెంకటపతి:—డీవియేట్ అవడం కాదు. గడువు గురించి అడుగుతున్నాము.

శ్రీ సి హెచ్. విద్యాసాగరరావు:—ఎన్నికలు నిర్ణీత సమయంలో జరుపుతారా, లేదా?

శ్రీ కె. కళా వెంకటరావు:—తప్పకుండా, తీసుకున్న కార్యక్రమాలన్ని సక్రమంగా జరుగుతున్నాయి. ఇక ముందు కూడా అలాగే జరుగుతాయి.

శ్రీ సి హెచ్. విద్యాసాగరరావు:—ఇంతకు ముందు చట్టప్రకారం కావడం కాదు. కోర్టు ఆదేశం ప్రకారం జరిగినాయి.

మిస్టర్ స్పీకర్:—నోబడి నోస్ ఎబౌట్ ఇట్.

## Setting up of Meterological Unit in the Coastal Area

78—

*1387–Q.–Sri A. Ramanarayana Reddy (Rapur) and Smt. Y. Sita Devi (Madanapalli) :—Will the Minister for Revenue be pleased to state:

(a) whether there is any proposal to set up a Meterological Department in the coastal area; and

(b) if so, where it will be set up?

రెవిన్యూశాఖ మంత్రి (శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసులురెడ్డి) :—

(ఎ) ఔనండి.

(బి) రాష్ట్రంలోని ఈ క్రింది తెలిపిన ప్రదేశాలలో క్లాసు సిన్ అబ్జర్వేటరీ అను 7వ పంచవర్ష ప్రణాళికా కాలంలో ఏర్పాటు చేయాలని భారత వాతావరణ శాస్త్ర శాఖ ప్రతిపాదించింది, అవి ఏవనగా :—

1. కావలి (నెల్లూరు జిల్లా)
2. నర్సాపురం (పశ్చిమ గోదావరి జిల్లా)
3. వాడరేవు (ప్రకాశం జిల్లా)
4. తుని (తూర్పు గోదావరి జిల్లా)

ప్రమాదాలను సూచించే సెట్లు ఉన్న ప్రదేశాల జాబితా జత చేయడమయింది. ఈ పద్ధతి 1986, ఏప్రిల్ మధ్యకాలం నుండి పని చేయడం ప్రారంభిస్తుంది.

'List of Disaster Warning System Stations in Andhra Pradesh'

1. State Headquarters, Hyderabad.
2. Meteorological Centre, -do-
3. All India Radio, Hyderabad, Visakhapatnam and Vijayawada.

Nellore district :

1. Nellore 2. Gudur 3. Kavali 4. Sullurpet 5. Kota 6. Muthukur 7. Indukurpet 8. Sriharikota (SHAR)

Prakasam district :

9. Ongole 10. Chirala 11. Chinnaganjam 12. Vetapalem 13. Kothapatnam 14. Kandukur 15. Ulavapadu 16. Singarayakonda.

Guntur district :

17. Nizampatnam 18. Bapatla 19. Tenali 20. Guntur 21. Repalli 22. Nagaram.

Krishna district :

23. Avanigadda 24. Machilipatnam 25. Bantumilli 26. Vijayawada 27. Kaikalur 28. Movva 29. Pamaru 30. Mandavalli 31. Chellapalli 32. Nagayalanka 33. Srikakulam 34. Koduru 35. Gallapalem

East Godavari district :

36. Shakkanattupalli 37. Amalapuram 38. Mummidivaram 39. Kakinada 40. Razole 41. Yanam (Union Teritorry of Pondicherry)

శ్రీ ఎడిపూడి ప్రభాకరరావు:— 1977 లో దివిసీమ ఇన్సిడెంటు జరిగిన తరువాత మచిలీపట్నంలో పెట్టడానికి ఆనాడు కేంద్రప్రభుత్వం సూచించింది. ఆ ప్రపోజల్ ఎంతవరకూ వచ్చింది?

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసులురెడ్డి:— ఒకటి విశాఖపట్నంలో వుంది. సైక్లోన్ వార్నింగ్ సెంటర్ స్టాండ్‌బైగా మచిలీపట్నంలో ఉంది. కానీ ఎక్కువగా పని చేస్తున్నది విశాఖపట్నంలోనిదే పనిచేస్తున్నది.

శ్రీ ఎడిపూడి ప్రభాకరరావు:— కేంద్రప్రభుత్వం రాడార్ సెంటర్ ఒకటి పెట్టడానికి 1977 లో అంగీకరించింది.

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసులురెడ్డి:— కేంద్రప్రభుత్వంచేసే కార్యక్రమము అది. రాష్ట్రప్రభుత్వం చేసే కార్యక్రమం కాదు. మచిలీపట్నంలో స్టాండ్‌బైగా సైక్లోన్ వార్నింగ్ సెంటర్ పెట్టింది ఉంది.

శ్రీ పి. వెంకటపతి:— నిజాంపట్నంలో ఒక ఓడరేవు ఉంది కనుక అటువంటిది ఏర్పాటుచేయడానికి పరిశీలిస్తుందా?

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసులురెడ్డి:— గుంటూరు జిల్లా నిజాంపట్నంలో డిసాస్టర్ వార్నింగ్ సిస్టంక్రింద రిసీవర్ ఒకటి ఏర్పాటు చేయడం జరుగుతుంది.

శ్రీ టి. సీతారాం:— శ్రీకాకుళం జిల్లాలో వంశధార నది వరదలు తీవ్రం. అక్కడ వాతావరణ పరిశోధన కేంద్రం ఒకటి ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు తెలిసింది. ఆ ప్రయత్నం ఎంతవరకూ వచ్చింది?

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసులురెడ్డి:— శ్రీకాకుళం కాదు. విశాఖపట్నంలో సైక్లోన్ వార్నింగు సెంటర్ ఉంది.

డా. శ్రీ ఎస్. చంద్రమౌళి (చీరాల):— చీరాల ఓడరేవు మైనర్ పోర్టు డెవలప్‌మెంటుకు ఏర్పాటు చేస్తారా? కేంద్ర మంత్రివర్గంలో వున్నప్పుడు పి. వి. నరసింహారావుగారు కూడా దానిని గురించి హామీ ఇచ్చారు. అలాంటిది ఏర్పాటు చేస్తే మెటీరియలాజికల్ డెవలప్‌మెంటుకు ఉపయోగపడుతుంది. దానిని గురించి పరిశీలించి సానుకూలత పెరగడానికి సెంట్రల్ గవర్నమెంటుతో సంప్రదించి, దానిని ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకుంటారా?

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసులురెడ్డి:— ఓడరేవుకు క్లాస్‌వన్ అబ్జర్వేటరీ పెట్టడం జరిగింది. మిగిలింది ఈ ప్రశ్నకు సంబంధించినది కాదు.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి (మలక్‌పేట):— శ్రీకాకుళం జిల్లాకు ప్రక్కనే ఉన్న విశాఖపట్నంలో పెట్టాము అన్నారు. విశాఖపట్నంకు, శ్రీకాకుళంకు డిస్టెన్స్ చాలా ఉంది. అక్కడ కూడా ప్రత్యేకమయిన ఏర్పాటు చేస్తారా? యానాం మన రాష్ట్ర పరిధిలోకి వస్తుందా? లేక దాని కంట్రోలు మన స్టేట్‌కు సంబంధంగా పెట్టుకున్నారా?

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసులురెడ్డి:— గా నాం అని సేను చెప్పయి ఇవ్వ లేదు.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి:— మీ రిచ్చిన రిటెన్ రిప్లయిలో ఉంది. ఇవ్వ లేదు అంటే ఎలా ?

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసులురెడ్డి: ఈ యూనియన్ టెరిటరీ. ప్రాకెట్లో స్పష్టంగా వేసి ఉంది డిసాస్టర్ వార్నింగ్ సెంటర్ సిస్టం క్రింద ఒక రిసీవర్ పెట్టగలిగాము. మన రాష్ట్ర బోర్డర్‌లో ఉంది.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి:— దానికి సంబంధించిన సంబంధాలు మనకు ఏమన్నా ఉన్నాయా ?

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసులురెడ్డి:— డిసాస్టర్ వార్నింగ్ సెంటర్ సిస్టమ్ క్రింద అక్కడ రిసీవర్‌లో రిసీవ్ చేసిన తరువాత ఓడలో అందరికీ ఇన్‌ఫారమ్ చేస్తారు. అది తగిన చోటు అని అక్కడ పెట్టారు. చుట్టుపక్కల ప్రదేశాలకు అక్కడి నుండి రిలే చేస్తారు.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి:— శ్రీకాకుళం, విశాఖపట్నంకు డిస్టెన్స్ చాలా ఉంది అని అడిగాము. దానిగురించి ఏమీ చెప్పలేదు. శ్రీకాకుళంలో ప్రత్యేకమయినది ఏదయినా ఏర్పాటుచేస్తారా ?

( సమాధానం లేదు. )

Nationalisation of Bus Routes In Srikakulam District

79—

*3711-Q.-Sarvasri K. Yerrannaidu and G. Shyamsunder Shivaji (Sompet) :—Will the Minister for Transport, Roads and Buildings be pleased to state :

(a) whether there is any proposal to nationalise the bus routes in Srikakulam district ;

(b) if so, the details thereof?

రోడ్లు, భవనాల శాఖ మంత్రి (శ్రీ కె. జానారెడ్డి): -

(ఏ) లేదండీ.

(బి) ఈ ప్రశ్నకు తావులేదు.

శ్రీ కె. ఎర్రన్నాయుడు :— శ్రీకాకుళం జిల్లాలో ప్రవేటు బస్సులను జాతీయం చేయాలనే ఉద్దేశ్యంతోనే ఒక బ్రహ్మాండమైన బస్సు స్టాండును ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్డు ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్ వాళ్లు కట్టడం జరిగింది. దానికి అనుబంధంగా టెక్కలిలో కూడా ఒక పెద్ద బస్సు స్టాండును కట్టి గ్రామ పంచాయతీలకు లీజుకు ఇచ్చిన పరిస్థితి ఏర్పడింది. ఇంతకు ముందు ప్రభుత్వంలో అక్కడ ప్రవేటు వాహనాల యజమానులు కుమ్మక్కు అయి దానిని పోస్టుపోన్

చేసుకుంటూ వస్తున్నారు. మన ప్రభుత్వం అలాగా నిర్దిష్టంగా ఎప్పుడు జాతీయము చేస్తారో చెప్పవలెనని మంత్రిగారిని కోరుతున్నను. నిర్దిష్టంగా తెలియజేయాలి. లేకపోతే అపోహలకు తావు ఏర్పడుతుంది.

శ్రీ కె. జానారెడ్డి :—అధ్యక్షా, కార్పొరేషన్‌కు ఒక్కొక్క సంవత్సరం ఒక్కొక్క జిల్లా మొత్తం బస్సు రూట్లను నేషనలైజ్ చేసి స్వాధీనం చేసుకొనే కెపాసిటీ వున్నది ఇప్పుడు ప్రస్తుతం 5 జిల్లాలలో పాక్షికంగా నడుస్తున్నది. 5 జిల్లాలలో నేషనలైజ్ చేయవలసి వుంది. ఒక్కొక్క జిల్లా వారీగా తీసుకోడానికి ఇప్పుడు ప్రయత్నం లో వున్నది. ఈ సంవత్సరం కడప నుంచి ప్రైవేటు వాహనాలను స్వాధీనం చేసుకోవడం జరిగింది ప్రతి కారణం పద్ధతియొక్క ఆలోచన ఇదే విధంగా వుండవచ్చుని భావిస్తున్నాను. ఇప్పటికి శ్రీకాకుళంలో పార్ట్‌లీగా 70 బస్సులను ప్రవేశ పెట్టి, ముఖ్యమైన ప్రదేశాలకు ఎక్కువ దూరం వున్న చోటికి నడుపుతున్నాము. 1, 2, 3, సంవత్సరాలలో పూర్తిగా బస్సు రూట్లను జాతీయం చేస్తామనే వుద్దేశ్యంతో అదనంగా కొన్ని బస్సులను పెట్టకుండా బస్సులను నడిపే ప్రైవేటు వాళ్ళు కానీ, ఆర్. టి. సి. సంస్థ కానీ కొత్త రూట్లకు వేయకుండా, అదనంగా బస్సులను వేయకుండా వుండేటటువంటి ఒక స్కీమును తయారు చేశారు. ఆ స్కీమును ప్రభుత్వం ఒప్పుకున్నది కాబట్టి అనాటి నుంచి ఏ ఒక్క బస్సు కూడా అటు ప్రైవేటు వాళ్లు ప్రవేశ పెట్టడానికి వీలు లేకుండా ఇటు ఆర్. టి. సి. వాళ్ళు ప్రవేశ పెట్టడానికి వీలులేకుండా పోతుంది. ఎక్కడ ఎక్కువ బస్సులను ప్రవేశ పెట్టడానికి వీలుందో అక్కడ మాడిఫికేషన్ స్కీము తయారు చేయాలని ప్రభుత్వం ఒక సారి డైరక్షన్ ఇచ్చింది. ఆ నాడు మాడిఫికేషన్ స్కీము తయారు చేసి ప్రభుత్వం ముందు పెట్టినప్పుడు ఆ నాడు వున్న ప్రభుత్వం ఆ స్కీమును తిరిగి అప్రూవల్ చేయలేదు. వున్నది వున్నట్లుగా అంటే ప్రవేటు వాళ్లు ఏలా నడుపుతున్నారో అలాగే ఆర్.టి.సి. సంస్థను కూడా పెంచడానికి వీలు లేకుండా ఆర్డరు ఇచ్చినది. ఆ ఆర్డరు ఇప్పటివరకు కొనసాగుతున్న మూలాన కొన్ని రూట్లలో అయినా అదనపు బస్సులను ప్రవేశ పెట్టడానికి వీలు లేకుండా వున్నది. ఇప్పుడు ప్రభుత్వం ముందర తిరిగి ఒక మాడిఫికేషన్ స్కీమును పెట్టారు. హియరింగ్‌కు సిద్ధంగా వున్నది. ఏప్రెల్ 29, 30 తారీఖులలో హియరింగ్ పూర్తిచేసి కొన్ని బస్సులను శ్రీకాకుళంలో ప్రవేశ పెట్టడం జరుగుతుంది అన్నది పూర్తి ఉద్దేశ్యం కానీ మొత్తం రూట్లు జాతీయం చేయాలనే విధానం ప్రభుత్వ పరిశీలనలో వుందని మనవిచేస్తున్నాను.

శ్రీ పి. చంద్రశేఖర్ (మహబూబ్‌నగర్) : — అధ్యక్షా, మంత్రిగారు ఇప్పుడు శ్రీకాకుళంలో బస్సు రూట్లు ఇప్పుడే జాతీయం చేసే ఆలోచన లేదు అన్నారు. కానీ అక్కడ బస్సు రూట్లు జాతీయం చేయనందువలన ఆర్.టి.సి. బస్సులు కొన్ని రూట్లలో తిరుగుతూ వున్నాయి. కానీ చాలా చోట్ల ప్రవేటు బస్సులు తిరుగుతున్నందున ఆర్.టి.సి. బస్సులు ఆగడానికి కట్టిన బస్సు స్టాండులు నిరుపయోగం అయిపోయాయి. ఆర్. టి. సి. బస్సు స్టాండుకు బస్సు కొరకు జనం రావడం లేదు. అదే గాక టెక్కలి, విజయనగరంలలో కూడా బస్సు

స్టాండులు కట్టారు. కానీ బస్సు రూట్లు జాతీయం చేయనందు వల్ల అక్కడ కూడా బస్సు స్టాండులు నిరుపయోగం అయిపోయాయి. మరి దీని ద్వారా ఆర్.టి.సి.కి ప్రతి నెల ప్రతి సంవత్సర కోట్ల రూపాయల నష్టం వస్తున్నది. కనుక అలాంటి స్థలాలను (మరి ఆర్.టి.సి.కి నష్టం వస్తున్న స్థలాలను) త్వరగా జాతీయం చేసే విషయం గురించి మంత్రిగారు ఆలోచన చేస్తారా?

శ్రీ కె. జానారెడ్డి :— అధ్యక్షా, ఆ నాడు 1976వ సంవత్సరం నుంచి 1980వ సంవత్సరం లోపల మొత్తం బస్సు రూట్లను జాతీయం చేసామనే వుద్దేశ్యంతో బస్సు స్టాండులను ముందరే కట్టడం జరిగిందో మరి ఏమి ఆలోచించి ఆ రోజుల్లో కట్టారో కానీ ఆ తరవాత వచ్చిన ప్రభుత్వం లేజ్ లీజు పెట్టి సర్వీసెస్ చేయాలనే వుద్దేశ్యంతో ఏం లాటి బస్సులను ప్రైవేటు రూట్లలో వేసే పథకం మూలాన సుమారు 500 బస్సులు ఆ విధంగా. 200 బస్సులు విశాఖపట్నంలో ప్రవేశ పెట్టడం వలన ఒకేసారి 700 బస్సులు 3, 4, సంవత్సరాలలో ప్రవేశ పెట్టడం జరిగింది. 3, 4, సంవత్సరాలలో జాతీయం చేయాలనే వుద్దేశం సారి కాక ఆ విధంగా కొనసాగవలసిన పరిస్థితి ఏర్పడింది. కానీ వాస్తవంగా అక్కడ బస్సు స్టాండులను ముందుచూపుతోనే కట్టినారు. అది కొంత వృథా అయినప్పటికీ దానిని వుపయోగించుకోడానికి సంస్థ ప్రయత్నం చేస్తుంది. ఇప్పుడు నేను చెప్పినట్లు మాడిఫికేషన్ స్కీము ద్వారా సుమారుగా 80, 70, బస్సులను అదనంగా శ్రీకాకుళంలో వేయడానికి ప్రయత్నం జరుగుతోంది. పూర్తిగా జాతీయం చేయడానికి ప్రతిపాదనలు ఆలోచిస్తున్నాము. త్వరలో ప్రయత్నాలు చేస్తామని మనవిచేస్తున్నాను.

శ్రీ జి. శ్యామసుందర శివాజి :— అధ్యక్షా, శ్రీకాకుళం జిల్లా వెనుకబడిన జిల్లా అని వాడుక వున్నది కానీ మంత్రిగారి సమాధానం చూస్తే రాష్ట్రంలో అంతా బస్సు రూట్లను జాతీయం చేసిన తరువాతనే శ్రీకాకుళం జిల్లాను చేపట్టేటట్లు వున్నారు. ఓవర్ లాపింగ్ వేరియేషన్ సిస్టమ్ శ్రీకాకుళం జిల్లాలో వున్నది. ప్రతి మండల్ కేంద్రానికి ఆర్.టి.సి. బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించాలనే వుద్దేశ్యంతోనే ప్రవేశ పెట్టిన మండల్ వ్యవస్థ ఈ ఓవర్ లాపింగ్ వేరియేషన్ స్కీమ్ వలన అది అమలు కావడం లేదని మంత్రిగారు సెలవిచ్చారు. కాబట్టి ఈ ఆర్.టి.సి. వాళ్లు ఎలాగు ఇప్పుడిప్పుడే బస్సులను నడపలేకుంటున్నారు. కాబట్టి ప్రవేటు బస్సులను వేసే అవకాశం కల్పిస్తారా? ఈ వేరియేషన్ సిస్టమ్ మీద క్రొత్త బస్సు రూట్లను ప్రవేశ పెడుతున్నప్పుడు మన ట్రాన్స్‌పోర్టు అథారిటీ వాళ్ళు కోర్టుకు వెళ్లకుండా ఈ ప్రవేటు బస్సు ఓనర్స్ కోర్టుకు వెళ్లడం వాస్తవమేనా?

శ్రీ కె. జానారెడ్డి :— అధ్యక్షా, ఆ నాడు యిచ్చిన ఈ మాడిఫికేషన్ స్కీము ద్వారా ఆర్. టి. సి. వాళ్ళు అక్కడ అదనంగా బస్సులను వేయడానికి వీలు లేదు. ప్రవేటు వాళ్లు కూడా అదనంగా బస్సులను వేయడానికి వీలు లేదని నిర్ణయించడం జరిగింది. అందుకనే ఆర్.టి.సి. వాళ్ళు అదనంగా బస్సులను

వేద్దామని పోయిన ప్రైవేటు వాళ్ళు గెల్చుకుంటున్నారు కాబట్టి అదనంగా బస్సులను వేయడానికి వీలు లేదని కోర్టుకు పోతున్నారు. ఆ విధంగా వారు, మేము, ఇద్దరము వేయకుండా అయినది. 29, 30 తారీఖులలో మాడిఫికేషన్ వేయడం జరుగుతుంది అప్పుడు అతి ముఖ్యమైన పెద్ద రూట్లలో ఇంకా 50, 60, ఆర్.టి.సి. బస్సులను ప్రవేశ పెట్టడానికి వీలు కలుగడమే కాకుండా, ప్రజల సౌకర్యార్థం అక్కడక్కడ వున్న రూట్లలో ప్రైవేటు వాళ్ళు కూడా బస్సులను నడపడానికి అదనపు రూట్లు ఏర్పరుస్తున్నాము. అవే కాకుండా మొత్తం జాతీయం చేసే విషయం అతి త్వరలో ఆలోచిస్తామని గౌరవ సభ్యులకు మనవిచేస్తున్నాను.

శ్రీ టి. సీతారామ్ :— అధ్యక్షా, ఏ ప్రజల ప్రయోజనం కోసం మనం ఈ బస్సు రూటను జాతీయం చేయాలనుకొంటున్నామో ఆ వుద్దేశ్యంతో గతంలో శ్రీకాకుళం జిల్లాను జాతీయ కరణ చేయాలనుకొంటున్నటువంటిది మంత్రిగారు ప్రకటించడం జరిగింది. రూట్లు అన్ని కూడా సర్వే చేయబడ్డాయి. ఫలానా రూట్లు ఆర్.టి.సి. తీసుకోబడుతుందని చెప్పడం జరిగింది. కానీ ఏమవుతూ వుందంటే ఆర్.టి.సి. బస్సులు రావడం లేదు. ప్రైవేటు బస్సులను వెళ్ళనివ్వడం లేదు. దాని మూలంగా చాలా ఇబ్బందులు వున్నాయి. ఆ విధంగా సర్వే చేసిన రూట్లకు ఇప్పుడయినా ప్రైవేటు బస్సులను త్రిప్పుకోడానికి, ప్రజలకు ప్రయాణ సౌకర్యం కల్పించడానికి ప్రభుత్వం స్పష్టమైన ఆదేశాలు జారీ చేయ గలదా?

శ్రీ కె. జానారెడ్డి :—అధ్యక్షా, ఏప్రెల్ 29, 30 తారీఖు లో ఆర్.టి.సి మాడిఫికేషన్ అప్రూవ్ చేసుకున్నాము. దాని తదుపరి ప్రైవేటు బస్సులను ప్రవేశ పెట్టడానికి ఆర్.టి.సి. బస్సులను ప్రవేశ పెట్టడానికి వీలు కలుగుతుంది. అది రెండు మాసాలలో జరుగుతుంది. దానికి ఎలాంటి అభ్యంతరం లేదు.

శ్రీ కె. యెర్రంనాయుడు —అధ్యక్షా, ఇప్పుడు మంత్రిగారు శ్రీకాకుళం 9 30 a.m.
జిల్లాలో 70 బస్సులు పాక్షికంగా తిరుగుతున్నాయని సమాధానం చెప్పారు. ఈ రూట్సులో ప్రైవేటు బస్సులు కూడా తిరుగుతూ వుండడం. ఆర్ టి.సి వారు ప్రైవేటు వారు లాలూచీ పడుతుండడం వలన, పాసెంజర్లు వున్నప్పటికి ఆర్.టి.సి. వారు వెళ్ళిపోతూవుండడం, ప్రైవేటు వారు ఎక్కించుకుని వెళ్ళడం జరుగుతున్నది. పాక్షికంగా వున్న చోట్ల కూడా నేషనలైజ్ చేసి ఆర్.టి.సి. బస్సులు మాత్రమే ఆపరేట్ చేస్తారా?

(జవాబు లేదు)

## Inclusion of Vaddera Community In S. C. List

80—

*1539.-Q.–Sarvasri V. Sreeramulu (Wardhannapet), and V.Jaipal (Parkal):—Will the Minister for Social Welfare and Tourism be pleased to state:

(a) the total population of Vaddera Community who are living in most pitiable conditions as labourers;

(b) whether there is any proposal to include them in S. C. List as was done in the case of Washermen ; and

(c) if not, the reasons therefor?

సాంఘిక సంక్షేమ శాఖా మంత్రి (శ్రీమతి కె. ప్రతిభాభారతి):— (ఎ) వెనుకబడిన తరగతుల జాబితాకు సంబంధించిన జనాభా లెక్కలు సేకరించనందున ఈ రాష్ట్రంలో వెనుకబడిన తరగతిలో చేర్చిన వడ్డె కులానికి సంబంధించిన జనాభా లెక్కలు లేవు.

(బి) (సి) ప్రస్తుతానికి అటువంటి ప్రతిపాదన ఏది ప్రభుత్వ పరిశీలనలో లేదు.

శ్రీ ఎ. జైపాల్:—అధ్యక్షా, ఈ రోజుల్లో, ప్రతి రోజూ, యీ రాష్ట్రంలోని వివిధ కులాల వారు తమ కులాలను యస్.సి. జాబితాలో చేర్చమని రజకులు కానివ్వండి, జాలర్లు కానివ్వండి— ప్రధాన మంత్రిగారికి, రాష్ట్ర ముఖ్య మంత్రి గారికి వినతి పత్రాలు సమర్పించుకుంటున్నారు, ఈ వాస్తవాన్ని దృష్టిలో పెట్టుకుని, యీ కులాల వారి అభ్యర్థనను గమనించి, యీ జాబితాలను పునర్ విభజించే ప్రసక్తి ఏమైనా వున్నదా? దీనికి సంబంధించి ఒక కమిటీని నియమించే ఆలోచన ఏమైనా ప్రభుత్వానికి వున్నదా?

శ్రీమతి కె. ప్రతిభా భారతి:—అయా కులాల వారు రిప్రజెంటేషన్స్ యివ్వడం జరిగింది. ఏ కులాన్ని యస్.సి. జాబితాలో ఇంక్లూడ్ చెయ్యలేదు.

శ్రీ జె. చిత్తరంజన్ దాస్:—ముఖ్యంగా ఈ వడ్డెర కులస్థుల పరిస్థితి చాలా హీనంగా వుంది. స్త్రీలతో సహా అంతా వెళ్లి రాళ్లుకొట్టుకుని జీవించ వలసిన హీనస్థితిలో వున్నారు. ఈ వడ్డెర జాతి విషయంలో ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుని వీరిని యస్.సి. జాబితాలో చేర్చే ప్రయత్నం చేస్తారా; లేకపోతే, కనీసం వీరికి వేరే అవకాశాలయినా కల్పించేందుకు పూనుకుంటారా?

శ్రీమతి కె. ప్రతిభా భారతి:—ఈ విషయమై మహమ్మద్ జాని గారు ముఖ్య మంత్రి గారికి రిప్రజెంటేషన్ యిచ్చారు. దానిపై సవివరంగా పరిశీలించడం జరుగుతుంది. ఈ కులాల వారిని యస్.సి. జాబితాలో చేర్చడానికి ప్రత్యేకమైన పరిస్థితులేమి లేకపోవడం వలన చేర్చ లేదు.

శ్రీమతి ఎం. ఇందిర:—బలహీన వర్గాల వారు తమ కులాలను యస్.సి. జాబితాలో చేర్చమని కోరుతున్నారు. యస్.సి. రిజర్వేషన్ పెంచే ప్రతిపాదన ప్రభుత్వం వద్ద వున్నదా?

శ్రీమతి కె. ప్రతిభా భారతి:— ఇది కేంద్ర ప్రభుత్వం వారు కాన్‌స్టిట్యూషన్ ద్వారా చేయాలి.

శ్రీ సి హెచ్. విఠల్ రెడ్డి:—కులాలన్నవి—ఆర్థిక దౌర్భాగ్య పరిస్థితులలో ఏర్పడినవి. వడ్డెర కులం ఆర్థికంగా చాలా నికృష్ట జీవితం గడుపుతున్న కులాల క్రిందకు వస్తుంది. గత కాంగ్రెసు ప్రభుత్వంలో కూడ వడ్డెరలను యస్ సి. జాబితాలో చేర్చాలని అప్పుడు వున్న మంత్రిగారు అంగీకరించారు. వడ్డెర వాళ్ళ ఆర్థిక సంస్థితి చాలా అధ్వాన్నంగా వుంది కాబట్టి, యిప్పుడు వున్న మంత్రిగారు పునరాలోచించి, యీ వడ్డెరలను యస్.సి. జాబితాలో చేర్చడానికి అభ్యంతరాలేమి వున్నాయో పరిశీలించి, చేర్చడానికి చర్యలు తీసుకుంటారా?

శ్రీమతి కె. ప్రతిభా భారతి :— యస్.సి. లో చేర్చాలంటే కొన్ని నార్మ్స్ వున్నాయి. నాలుగు నార్మ్స్ వున్నాయి. అస్పృశ్యత అందులో మెయిన్ క్రైటీరియా; తరువాత, సామాజికంగా వెనుకబడివుండడం, విద్యాపరంగా వెనుకబడి వుండడంయిట్లా నాలుగు వున్నాయి. ఈ వడ్డెర కులానికి చెందిన వారు యిందులోకి రారు కాబట్టి వారిని యస్.సి. లో చేర్చాలని ప్రభుత్వానికి లేదని గౌ.సభ్యులకు తెలియజేస్తున్నాను. ఆర్థికంగా వెనుకబడిన వారు-అని అంటే, ఆర్థికంగా వెనుకబడిన కాస్ట్స్ యింకా చాలా వున్నాయి. అప్పుడు వారందరినీ కూడా చేర్చవలసిన పరిస్థితి ఏర్పడుతుంది. ముఖ్యంగా మనం ఆలోచించవలసి ది "అస్పృశ్యత" అన్నది అని మనవిజేస్తున్నాను.

శ్రీ బి. బాల్ రెడ్డి (కారవాన్) :—ఈనాడు వడ్డెరల పరిస్థితి చాలా హీనంగా వుంది, ఇందులో రాళ్లుకొట్టి బ్రతికేవారు ; మట్టి త్రవ్వి బ్రతికే వారు వున్నారు. వారీనాడు కాంట్రాక్టర్ల క్రింద బాండెడ్ లేబర్ గా నికృష్ట జీవితం గడుపుతున్నారు. వారి పరిస్థితి చాలా అన్యాయంగా వుంది. వారికి యస్ సి. జాబితాలో ఎందుకు చేర్చకూడదు ?

శ్రీమతి కె. ప్రతిభా భారతి :— నేను యింతకుముందు మనవిచేశాను, వారు నికృష్టమైన జీవితాన్ని గడుపుతూవుండవచ్చు. కాని వారు అస్పృశ్యులు కారు . . . .

శ్రీ బి. బాల్ రెడ్డి :—గత ప్రభుత్వంలో నిర్ణయం తీసుకున్నారు . . .

శ్రీమతి కె. ప్రతిభా భారతి :—వారికి అవసరమైన ఫెసిలిటీస్ కలగజేస్తాం.

శ్రీ కుదుపూడి ప్రభాకర రావు :—యస్.సి.లు గాని, యస్.టి. లు గాను నిర్ణయించడానికి, గతంలో 1969 లో బ్రహ్మానందరెడ్డి గారు ముఖ్యమంత్రిగా వున్నప్పుడు అనాడు బాక్ వర్డ్ క్లాసెస్ కమిషన్-అనంతరామన్ కమిటీని-వేసి, వారికి టర్మ్స్ అఫ్ రిఫరెన్స్ యిచ్చి, అప్రత్యేక క్రైటీరియా క్రిందకు వచ్చిన వారిని బి.సి. క్రింద రికగ్నయిజ్ చెయ్యమని వారు టర్మ్స్ ఆఫ్ రిఫరెన్స్ యివ్వడంజరిగింది. ఆ రకంగా యివ్వడం వలన యీనాడు సుప్రీంకోర్టులో ఎవరూ ఛాలెంజ్ చేసే అవకాశం లేదు. అలాగే అనేక కులాల వారు తమని బి.సి. లోను, యస్.సి. లోను, యస్.టి. లోను చేర్చమని, యిచ్చిన రిప్రజెంటేషన్స్ ప్రభుత్వంముందు వున్నాయి, వీటిని దృష్టిలో పెట్టుకుని, గతంలో వలె, యిప్పుడు

ప్రభుత్వం ఒక కమిషన్‌ను నియమించి. వాటికి ప్రత్యేక టర్మ్స్ ఆఫ్ రిఫరెన్స్ ఇచ్చి ఆయా క్రైటీరియాను బట్టి ఎవరు దేనికిందకు వస్తారో నిర్ణయించి, చర్యలు తీసుకోవడానికి ఒక కమిషన్ నియమించడానికి ఆలోచిస్తారా ?

శ్రీమతి కె. ప్రతిభా భారతి :— ప్రస్తుతానికి ఆ ఆలోచన లేదు. పరిశీలన చేస్తాం.

శ్రీ మసాల ఈరన్న :— ధ్యజా, ఎ గ్రూపు, బి గ్రూపు, సి గ్రూపు, అని ఇప్పటికే దొంగ సర్టిఫికెట్లు తీసుకుని చాలా మంది వున్నారు, 1981 సెన్సస్ రిపోర్టు ప్రకారం ప్రభుత్వం యాక్షన్ తీసుకుని హరిజనులకు న్యాయం చెయ్యడానికి ప్రయత్నిస్తుందా ? ఇప్పటికే యీ గ్రూప్సులో–వాటి ప్రకారం సర్టిఫికెట్స్ తీసుకున్న వారున్నారు. వాటికి స్వస్తి చెప్పి, హరిజనులకు, గిరిజనులకు న్యాయం చెయ్యాలంటే మంత్రిగారు శ్రద్ధ తీసుకోవాలి, ఈ విషయంలో న్యాయం చెయ్యమని నేను మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీమతి కె. ప్రతిభా భారతి :— ప్రభుత్వం తప్పకుండా శ్రద్ధ తీసుకుంటున్నది. ఇంకా శ్రద్ధ తీసుకుంటుందని తమద్వారా వారికి మనవి చేస్తున్నాను.

శ్రీ మహమ్మద్ జాని (గుంటూరు-I) :— ఈ వడ్డెర కులం వారి సాంఘిక, ఆర్థిక పరిస్థితులపై ముఖ్యమంత్రిగారికి డిటెయిల్డ్‌గా రిప్రజెంటేషన్ ఇచ్చాను. మంత్రిగారు కూడా ఆ విషయం పేర్కొన్నారు. ఎస్.సి. జాబితాలో వారిని చేర్చుకోలేని పరిస్థితి వుంటే, వారి సాంఘిక. ఆర్థిక పరిస్థితులను మెరుగుపరచడానికి ప్రభుత్వం వారి విషయంలో ప్రత్యేక చర్యలేమైనా తీసుకుంటుందా ?

శ్రీమతి కె. ప్రతిభా భారతి :— ఈ విషయం తప్పకుండా పరిశీలన చేస్తాం.

శ్రీ బి. హనుమంతు :— ఒక కులాన్ని యస్.సి. లోగాని, యస్.టి. లోగాని చేర్చడానికి ఎవరికి అధికారం వుంది? కేంద్రప్రభుత్వానికా, రాష్ట్ర ప్రభుత్వానికా ? ఆ విషయం చెప్పాలి.

శ్రీమతి కె. ప్రతిభా భారతి :— కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం రెకమెండ్ చేసి పంపిస్తే కేంద్రప్రభుత్వం ఆలోచిస్తుంది.

## SHORT NOTICE QUESTIONS AND ANSWERS

8-00 a. m.

### Issue of Notices to Gram Sarpanches of Mahaboobnagar District Towards Payment of Electricity Dues

S.N.Q.No.4485.-W-Sarvasri N. Venkataiah (Kodangal) and M.V. Rama Rao (Ramachandrapuram):–Will the Minister for Panchayati Raj be pleased to state:

(a) whether the district Collector of Mahaboobnagar has issued notices to all the villages Sarpanches informing that their cheque drawing powers would be with-drawn and they would be removed

from their posts as disciplinary measures if electricity charges were not paid to the respective Panchayats and their explanations be submitted within a week time;

(b) whether the Government have authorised the Collector to issue such notices;

(c) if not, the action to be taken by the Government against the said officer?

పంచాయత్ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి (శ్రీ కె. రామచంద్రరావు) :—(ఎ) లేదండీ. అయితే మహబూబ్‌నగర్ జిల్లా పంచాయతీ అధికారి, ప్రకటితం కాని గ్రామ పంచాయతీలకు చెందిన కొంత మంది సర్పంచ్‌లకు, బకాయిలు చెల్లించడానికి గ్రామ పంచాయతీలకు తగినన్ని నగదు నిల్వలు వున్నప్పటికీ వారు విద్యుచ్ఛక్తి చార్జీల బకాయిలను చెల్లించనందున వారిని విధులు గాని చేయకుండ ఎందుకు నిషేధించరాదో కారణ చూపవలసిందని నోటీసులు జారీ చేశారు.

(బి) 1964, ఆంధ్ర ప్రదేశ్ గ్రామ పంచాయితీల చట్టం 2వ భాగానికి గల 2వ అనుసూచిలోని 5వ నియమం క్రింద జిల్లా పంచాయితీ అధికారి ఒట్టి నోటీసులు జారీచేసే అధికారం ఉంది. అందువల్ల ప్రభుత్వం అందుకు ఈ విషయంలో అనుమతి ఇవ్వాల్సిన అవసరం లేదు.

(సి) ఈ ప్రశ్నకు తావు లేదు.

శ్రీ ఎన్. వెంకటయ్య :—మిస్ అప్రొప్రియేషన్ జరిగినపుడు సర్పంచ్‌ల 9-40 a.m. పైన చర్య తీసుకోవడానికి పంచాయతీల చట్టములో ప్రొవిజన్ పెట్టారు దుర్విని యోగం చేయకుండా పాస్ బుక్స్‌లో జమ చేస్తే డ్రా చేయడానికి లేకుండా చర్య తీసుకొనే ప్రొవిజన్ లేదు. మహబూబ్‌నగర్ జిల్లాలో సామూహికంగా పంచాయతీ సర్పంచ్‌లు డబ్బును పాస్ బుక్స్‌లో నిలువ వుంచారో వారందరి మీద ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ కౌంటర్ సిగ్నేచర్‌తోనే చెక్ డ్రాయింగ్ పవర్స్‌ని పెడుతూ ఆదేశాలిచ్చారు. ఇది చాల పొరపాటు. ఇటువంటి ఆదేశాలిచ్చి సక్రమంగా వుంచిన పంచాయతీ సర్పంచ్‌లను అవమాన పర్చడమే తప్ప మరొకటి కాదు. అలా నోటీసులిచ్చిన అధికారులపైన ఏమి చర్య తీసుకొంటారు?

శ్రీ కె. రామచంద్రరావు :— సామూహికంగా ఆదేశాలివ్వడం జరుగ లేదు, మహబూబ్‌నగర్ జిల్లాలో నాన్ నోటిఫైడ్ గ్రామాలు 1075, దానిలో 926 గ్రామ పంచాయతీలు ఎలక్ట్రిసిటీ ఛార్జెస్ కట్టలేదు. నవంబరు 1985 నాటికి విద్యుచ్ఛక్తి బకాయిలు 35,69,105.50 రూపాయలు ఎలక్ట్రిసిటీ బకాయీల విషయంలో ఆ డిపార్టుమెంటుకు సంబంధించిన జిల్లా అధికారులు వ్రాయడం, జనరల్ బాడీ సమావేశాలలో చెప్పడం జరుగుతోంది. ఎగ్జిక్యూటివ్ అధికారు లకు నోటీసులివ్వడం జరిగింది. 926 గ్రామ పంచాయతీలలో 541 గ్రామ

పంచాయతీలకు తగినన్ని నిధులు నిల్వ వున్నప్పటికి ఎలక్ట్రిసిటీ ఛార్జెస్ కట్టడం లేదు. జిల్లా పంచాయతీ ఆఫీసర్ పర్స్యూ చేయడం వల్ల 541 గ్రామ పంచాయతీలలో 127 గ్రామ పంచాయతీలు పూర్తిగా ఎలక్ట్రిసిటీ బకాయీలు కట్టడం జరిగింది. మిగతా 315 పంచాయతీలలో 77 పంచాయతీలకు మాత్రమే ఇటువంటి నోటీసు యివ్వడం జరిగింది. ఎలక్ట్రిసిటీ బకాయీలు కట్టలేదనే ఉద్దేశ్యముతో 15 రోజులలో బకాయీలు కట్టకపోతే నిధులు డ్రా చేయకుండా ఎందుకు నిషేధించరాదో కారణం చూపవలసిందని షో కాజ్ నోటీసు యివ్వడం జరిగింది. చెక్స్ డ్రా చేయడానికి ఎక్జిక్యూటివ్ ఆఫీసర్ కౌంటర్ సిగ్నేచర్ తీసుకోవాలని చెప్పడం జరిగింది. బకాయీలు కట్టిన వాటికి చెక్ డ్రాయింగ్ పవర్స్ యివ్వడం జరిగింది. 1075 గ్రామ పంచాయతీలలో 77 గ్రామాలకు మాత్రమే ఎలక్ట్రిసిటీ బకాయీలు కట్టలేదనే కారణంతో చెక్ డ్రాయింగ్ పవర్స్ విత్‌డ్రా చేయడానికి కారణం చూపవలసిందని షో కాజ్ నోటీసు యివ్వడం జరిగింది.

శ్రీ ఎన్. వెంకటయ్య:- ప్రభుత్వం ప్రత్యేకమైన ఆదేశాలివ్వలేదని చెప్పారు. ఎలక్ట్రిసిటీ బకాయీలు వసూలు కావాలనే దానిలో ఎవరికి అభ్యంతరంలేదు. ప్రభుత్వమిచ్చిన నోటీసు చదివి వినిపిస్తాను. "The Sub-Treasury Officer Kodangal is requested not to honour the cheques of Grama Panchayat presented by the Sarpanch, with out the counter-signature of the Extension Officer, Panchayat." ఎందుకు ఈ విధమైన ఆదేశాలిచ్చి సర్పంచ్ లను అవమానపరుస్తున్నారు? డబ్బును దుర్వినియోగం చేస్తే ఆదేశాలివ్వవచ్చు కాని కేవలం పాస్ బుక్స్‌లో వుంచినంతమాత్రాన చెక్ డ్రాయింగ్ పవర్స్ విత్‌డ్రా చేస్తూ, ఇ.ఒ. కౌంటర్ సిగ్నేచర్‌తో డ్రా చేసే పద్ధతి ఏ రూల్స్‌లో లేదు. ఈ అధికారాలను దుర్వినియోగం చేసిన అధికారులపైన ఏమి చర్య తీసుకొంటున్నారు? ఇప్పుడిచ్చిన ఆదేశాలను విత్‌డ్రా చేస్తారా?

శ్రీ కె. రామచంద్రరావు :— ప్రత్యేకంగా దీనికి ప్రభుత్వం అనుమతి యివ్వవలసిన అవసరం లేదు. గ్రామ పంచాయతీల చట్టం 2 వ విభాగానికి గల 2 వ అనుసూచిలోని 50 వ నియమం క్రింద జిల్లా పంచాయతీ అధికారికి పవర్స్ ఉన్నవి. నిధులు వుండి కూడా ఎలక్ట్రిసిటీ ఛార్జెస్ సంబంధించిన అధికారులు పర్స్యూ చేస్తున్నప్పటికి, ఇ.ఒ. పర్స్యూ చేస్తున్నప్పటికి కట్టకపోవడం వల్ల చెక్ డ్రాయింగ్ పవర్స్ సీజ్ చేయడానికి షో కాజ్ నోటీసు యివ్వడం జరిగింది. ఎందుకు కట్టలేదో 15 రోజులలో తెలియచేయాలని చెప్పడం జరిగింది. ఇ.ఒ; పంచాయతీ కౌంటర్ సిగ్నేచర్‌తో డ్రా చేయాలని చెప్పబడింది. నిధులు వుండి కూడా కట్టని పంచాయతీలను వెంటనే కట్టడానికి పర్స్యూ చేయాలని సంబంధించిన అధికారులకు చెప్పడం జరిగింది. 77 పంచాయతీలకు మాత్రమే నోటీసు యివ్వడం జరిగింది. బకాయీలు కడితే చెక్ డ్రాయింగ్ పవర్స్ యివ్వడం జరిగింది. బకాయీలు కట్టిన వెంటనే చెక్ డ్రాయింగ్ పవర్స్ తిరిగి యివ్వవలసినదిగా సంబంధించిన అధికారులకు చెప్పడం జరిగింది.

శ్రీ కె. హనుమంతరావు (న్యూజివీడు):— చెక్ డ్రాయింగ్ పవర్స్ అధికారులు విత్‌డ్రా చేసిన సందర్భాలలో 3 నెలలు లేక 6 నెలలు టైము వుంది. ఆ టైము తరువాత మిస్ అప్రాప్రియేషన్ జరిగిందా, నెగ్లిజెన్స్ ఆఫ్ డ్యూటీ అనేది వుందా అనేది తెలుసుకొని చర్య తీసుకోవడం జరగడం లేదు. 6 నెలల టైము అయిపోయిన తరువాత మిస్ అప్రాప్రియేషన్ వుంటే కేసు పెట్టి వారిని తీసివేయడానికి చర్యలు తీసుకోవాలి లేకపోతే చెక్ డ్రాయింగ్ పవర్స్ యివ్వాలి. ఈ విషయంలో తగు ఆదేశాలిస్తారా?

శ్రీ కె. రామచంద్రరావు:— మిస్ అప్రాప్రియేషన్ వున్నచోట వేరే పద్ధతి అవలంభించడం జరిగింది. ప్రాపర్ నోటీసు యిచ్చి చట్టబద్ధంగా చర్య తీసుకొంటారు. వెంకయ్యగారు సూచించిన కేసులో మిస్ అప్రాప్రియేషన్ లేదు. గ్రామ పంచాయతీలకు నిధులున్నా ఎలక్ట్రిసిటీ బకాయీలు కట్టలేదనే కారణం చేత, సంబంధించిన అధికారులు పర్స్యూ చేస్తున్నప్పటికీ కట్టనందువల్ల వార్నింగ్‌గా నోటీసు యివ్వడం జరిగింది. 15 రోజులలో కారణం తెల్పాలని, ఈ మధ్య కాలములో ఇ.ఒ; పంచాయతీ కౌంటర్ సిగ్నేచర్‌తో డబ్బు తీసుకొనవచ్చునని ఆదేశాలివ్వడం జరిగింది. ఇలా నోటీసు ఇవ్వడం సరియైంది కాదని సంబంధించిన అధికారులను చెప్పడం జరిగింది. ఇ.ఒ. పంచాయతీలకు పంపించి చెక్స్ డ్రా చేసి బకాయీలు కట్టాలని చెప్పడం జరిగింది. మిస్ అప్రాప్రియేషన్ వేరు. మిస్ అప్రాప్రియేషన్ వుంటే తీసివేయడానికి చర్య తీసుకొంటాం.

శ్రీ పి. వెంకటపతి (సత్తెనపల్లి):— ఈ విధంగా సామూహిక పద్ధతిలో నిర్వహించడం అంటే ఎన్నికయిన తరువాత వారి విధులలో విఫలమవుతున్న విషయం వుంది. వారి ఆత్మగౌరవం దెబ్బ తినకుండా ప్రత్యేక రూల్స్‌ని తయారు చేయడం మంచిది. ఎలక్ట్రిసిటీ ఛార్జెస్ పంచాయతీ నిధులనుంచి సెపరేట్ చేసి చెల్లించే ఏర్పాటు చేస్తారా?

శ్రీ కె. రామచంద్రరావు:— ప్రభుత్వం పరిశీలించింది. పంచాయితీలలో నిధులు లేనపుడు రాబోయే నిధులనుంచి డైరెక్టు పేమెంటు చేయడానికి అవకాశం కలుగజేసూ కలెక్టరుకు అధికారాలివ్వడం జరిగింది. అడ్జస్టు కాబోయే నిధుల నుంచి కలెక్టరు ఎలక్ట్రిసిటీ ఛార్జెస్ కట్టడానికి ప్రొవిజన్ ఏర్పాటు చేశాం. నిధులు వుండి కట్టకపోతే ఇటువంటి యిబ్బందులు వస్తున్నాయి. నాన్ నోటిఫైడ్ పంచాయితీలలో ఇ.ఒ. లు వున్న కారణం చేత ఈ విధంగా నోటీసు యివ్వడం జరిగింది. యిబ్బంది పెట్టాలని కాదు. గౌరవం తగ్గించాలనే ఉద్దేశ్యం కాదు.

శ్రీ జి. ఎర్రునాయుడు (చోడవరం):— కలెక్టరుకు ఆదేశాలు ఇచ్చామని 9-50 a.m.
మంత్రిగారు చెప్పారు. నా నియోజకవర్గంలో సుమారు పది గ్రామాలలో కట్టని వారు వున్నారు. వారిపై ఏమీ చర్య తీసుకోలేదు. డైరెక్టుగా నిధికి జమ అయ్యేట్లు చట్టాన్ని సవరిస్తారా?

శ్రీ కె. రామచంద్రరావు:— కలెక్టరుకు ఆదేశాలు ఇవ్వడం జరిగింది. ఎలక్ట్రిసిటీ కనెక్షన్‌కు నిధులు లేని పక్షంలో వచ్చే నిధుల నుండి అయినా డైరెక్టుగా ఎలక్ట్రిసిటీబోర్డుకు కట్టటానికి ఏర్పాట్లు చేశాము. ఏదైనా స్పెసిఫిక్ కేసెస్ వుంటే గౌరవసభ్యులు వ్రాసి ఇస్తే ఆదేశాలు ఇవ్వడం జరుగుతుంది.

శ్రీ వి. శ్రీరాములు:— గ్రామాలలో ఒకటి నుండి అయిదు పర్సెంటు మాత్రమే వసూళ్లు అవుతున్నది. గ్రామాలలో స్ట్రీట్ లైట్స్‌కు, ప్రొటెక్టెడ్ వాటర్ సప్లయికి చార్జెస్ ప్రభుత్వమే భరించాలని ముఖ్యమంత్రిగారి రైతాంగం గత సంవత్సరం విజ్ఞప్తి చేసుకోవడం జరిగింది. దాని గురించి ఆలోచన చేయడం జరిగిందా?

శ్రీ కె. రామచంద్రరావు:— గ్రామ పంచాయితీలకు అదనంగా ఆర్థిక వనరులు కలిగించాలి. మంచినీటి పథకానికి సంబంధించి కమ్మర్షియల్ టారిఫ్ కాకుండా ఎగ్రికల్చరల్ టారిఫ్ ప్రకారం తక్కువ రేటుకు ఇవ్వాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం ఆర్డర్స్ జారి చేయడం జరిగింది. కాని ఇంప్లిమెంటేషన్ స్టేజిలో ఎలక్ట్రిసిటీబోర్డు వారు అభ్యంతరం చెప్పారు. దానిని సాల్వ్ చేయటానికి రేపు అయిదవ తేదీన విద్యుత్ శాఖామంత్రిగారు, నేను, సంబంధిత అధికారులు కలసి చర్చించటానికి ఒక సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఆ సమావేశంలో తక్కువ టారిఫ్‌తో స్ట్రీట్ లైట్స్‌కు, ప్రొటెక్టెడ్ వాటర్ సప్లయికి ఎలక్ట్రిసిటి ఇవ్వటానికి, ప్రభుత్వ పరంగా భరించటానికి నిర్ణయం తీసుకోవడం జరుగుతుందని మనవిచేస్తున్నాను.

## Misappropriation of Funds by the Secretary Co-operative Bank of Dodapudi

80.—B

SNQ No. 4185–X: Sarvasri G. Yerru Naidu, Y. Venkata-Rao (Repalle) and G. Surya Rao (Allavaram) :—Will the Minister for Cooperation be pleased to state :

(a) whether it is a fact that one Sri Koneti Satyanarayana who worked as Secretary of the Cooperative Bank of Dondapudi, Arjapuram and Manchavanipalem in Ravikamatham Mandal of Visakhapatnam district has misappropriated one lakh of rupees by issuing false receipts;

(b) whether it is a fact that the properties of ryots are being attached forcibly in Kotha Kota?

సహకార శాఖామంత్రి (శ్రీ వై. రామకృష్ణుడు) :— (ఎ) అవునండీ. శాసన సభ్యులు శ్రీ జి. ఎర్రు నాయుడు నుండి అర్జీ అందిన మీదట, దొండపూడి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం మాజీ కార్యదర్శి శ్రీ కోనేటి సత్యనారాయణ తప్పుడు రశీదులు ఇచ్చి ఆ సంఘం నిధులను దుర్వినియోగ పరచాలన్న ఆరోపణను గురించి పాడేరు తాలూకా సహకార శాఖ అధికారి విచారణ జరిపారు. తనిఖీ చేసిన మీదట ఆ సంఘం మాజీ కార్యదర్శి ఇచ్చిన 11 రశీదులకు సంబంధించిన రూ. 5,951–50 ల మొత్తాన్ని ఆ సంఘం నగదు పుస్తకంలో నమోదు చేయలేదని కనుగొనడం జరిగింది. ఆంధ్రప్రదేశ్ సహకార సంఘాల చట్టంలోని 51వ విభాగం క్రింద సంఘం వ్యవహారాలను గురించి విచారణ జరపడానికి విశాఖపట్నం జిల్లా సహకార శాఖ అధికారి, 15–2–1986న సహకార శాఖ విస్తరణాధికారిని విచారణధికారిగా నియమించారు. విచారణ నివేదిక అందవలసి ఉంది.

(బి) విశాఖపట్నం సహకార కేంద్ర బ్యాంకు అమ్మకాల అధికారి 1986 జనవరిలో ఎక్జిక్యూషన్ పిటీషన్లను అమలు పరుస్తు బకాయీలు చెల్లించని 9 మంది సభ్యుల స్థిరాస్తులను మాత్రం జప్తు చేసినట్లు ప్రభుత్వానికి నివేదించడం జరిగింది.

శ్రీ కె. ఎర్రన్ నాయుడు:—నిన్న గాక మొన్న మంత్రిగారు ఎక్కడా జప్తు చేయలేదని చెప్పడం జరిగింది. వారు సభను తప్పుత్రోవ పట్టిస్తున్నారని అనుకుంటున్నాను. అగ్రాపురం, మూచవానిపాలెం, దొండపూడి మొదలైన వెనుక బడిన ఏరియాలలో కోపరేటివ్ వ్యవస్థ ఎట్లా వున్నదో ఎవరికి తెలియనిది కాదు. కోనేటి సత్యనారాయణ, ప్రెసిడెంట్ కలసి మూడు సంవత్సరముల క్రిందట రైతులు కట్టిన డబ్బును జమ చేయకుండా ఎన్ని తప్పుడు రసీదులు ఇచ్చారో ఆ వివరాలు మీకు అందజేస్తున్నాను. అన్యథా, మంత్రిగారు తన సమాధానంలో 5950 రూపాయల ఏభయి పైసలు మాత్రమే జమ కాలేదని తెలిపారు. ఇది చాలా బాధాకరమైన విషయం, సేల్ ఆఫీసర్ నోటీసు కూడా ఇవ్వకుండా, అయినా, సెక్రటరీ, మొత్తం సిబ్బందితో రైతులు ఇండ్లలో లేని సమయంలో వెళ్లి తలుపులు పగలగొట్టి జప్తు చేసినవి వున్నాయి. తులంన్నర బంగారం తీసుకు వెళ్లారు. నేను స్వయంగా చూశాను. గిన్నెలు, చెంబులు కూడా పట్టుకు పోయారు. డ్రాట్ ప్రాంతంగా ప్రకటించినప్పటికి వారి నిరక్షరాశ్యతను ఆధారం చేసుకొని డబ్బు కట్టినా కట్టలేదని ఆస్తులు జప్తు చేయడం దారుణమైన విషయం. నేను మనవి చేసేది ముందుగా కోనేటి సత్యనారాయణను సస్పెండ్ చేయాలి. రైతుల నుండి జప్తు చేసిన అస్తులను తిరిగి వారికి ఇప్పించాలి. కోనేటి సత్యనారాయణ గారి మూడు ఎకరాల పల్లపు భూమి గురించి ఏమి చేస్తారో మంత్రి గారు చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ వై. రామకృష్ణుడు:— నేను నా సమాధానంలో చెప్పడం జరిగింది. శాసన సభ్యులు 34 ఫోటోస్టేట్ కాపీల రసీదులను సంబంధించి అందజేశారు. కోపరేటివ్ ఆఫీసర్ విచారణ జరిపి 11 రసీదులకు సంబంధించి 5950 రూపాయల 50 పైసలు మాత్రం జమ చేయలేదని ఎక్స్‌పెండిచర్ సెక్రటరీ ఖర్చు చేసినట్లు నా వద్ద ఇన్ఫర్మేషన్ వుంది. సస్పెండ్ చేయవలసిందిగా ఉత్తర్వులు ఇవ్వడం జరిగింది. జప్తు చేసిన ఆస్తులకు సంబంధించి పూర్తిగా విచారించాలనే ఉద్దేశ్యంతో సెక్షన్ 51 క్రింద డి సి ఓ. విచారణ చేయడం జరుగుతున్నది. అది పూర్తి అయి ప్రూవ్ అయితే దానికి సంబంధించిన అధికారులపై చర్యతీసుకోవడం జరుగుతుంది. డ్రాట్ ఏరియాలుగా డిక్లేర్ అయిన కొన్ని చోట్ల లోన్స్ వసూలు చేశారని చెప్పారు. స్మాల్ అండ్ మార్జినల్ ఫార్మర్స్ నుండి వసూలు చేయవద్దని చెప్పడం జరిగింది. సన్నకారు, చిన్నకారు రైతుల నుండి వసూలు చేయడం జరగదని చెప్పడం జరిగింది. అసెంబ్లీలో వచ్చిన తరువాత ఆ ఎస్యూరెన్స్ ప్రకారం ఆదేశాలు జిల్లాలకు ఇవ్వడం జరిగింది. ఈ కేసుకి సంబంధించినంత వరకూ పూర్తి ఎంక్వయిరి చేయాలని సెక్షన్ 51 ఎంక్వయిరీ చేయడం జరుగుతుందని మనవి చేస్తున్నాను. ఎంక్వయిరీ అయ్యేలోగా సంబంధిత అధికార్లను సస్పెండ్ చేశాము. ఎంక్వయిరీ రిపోర్టు రాగానే తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

10-00 a.m. శ్రీ వి. శ్రీరాములు:- చిన్నకారు, సన్నకారు రైతుల నుండి వసూలు చేయరాదని మంత్రిగారు చెప్పామన్నారు. మేము గ్రామాలకు వెడితే, అక్కడ వారి నుండి గొల్లు ఊడగొట్టి, తలుపులు బద్దలు కొట్టి, పోలీసులను తీసుకువెళ్ళి, కరువు ప్రాంతంగా నిర్ణయించిన గ్రామాలు అయినప్పటికి బలవంతంగా వసూలు చేస్తున్నారు. అదేమని అడిగితే, కలెక్టరుగారు ప్రభుత్వం నుండి మాకేమి ఆదేశాలు రాలేదని, బకాయిలు వసూలు చెయ్యమని వస్తున్నాయని అంటున్నారు. డబ్బు కోసం అంటే ఏ కేంద్ర ప్రభుత్వం నుండో, మరో రకంగానో తీసుకోవాలి. రైతులను ఆదుకోవాలి. అంతేకాని కరువు ప్రాంతాలలో కూడా బలవంతంగా వసూలు చేయడం మంచిది కాదు. ఇప్పటికైనా కరువు ప్రాంతాలలో కలెక్టరు గారు ఆ రకంగా బలవంతంగా వసూలు చేయకుండా చర్యలు తీసుకుంటారా?

శ్రీ వై. రామకృష్ణుడు:— అధ్యక్షా, ఇంతకు ముందే చెప్పాను. పోయిన సారి 24న ఎసెంబ్లీలో వచ్చినప్పుడు, సభ్యులు అడిగిన ప్రకారంగా ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం, ఆల్ రెడి ఆదేశాలు జిల్లాలకు పంపడం జరిగింది. సభ్యులు వివరాలు టేబుల్ మీద పెట్టమన్నారు. ఒకటి రెండు రోజులలో పెట్టడం జరుగుతుంది. ఇక ముందు ఇటువంటివి జరగకుండా చూసే బాధ్యత తీసుకోవడం జరుగుతుంది.

డా॥ ఎం. వి. మైసూరారెడ్డి (కమలాపురం) — అధ్యక్షా, వసూలు చేసిన బకాయిలు వెనక్కి ఇస్తారా అని ఎర్రం నాయుడు గారు అడిగారు. సమాధానం లేదు. కడప, కర్నూలులో జప్తులు చేశారు. ప్రకాశం జిల్లాలో కూడా వసూలు చేశారు. వాటిని వెనక్కి ఇస్తారా? ఇప్పుడు ఉన్న రుణాలు రద్దు చేసే ఆలోచన వారి దృష్టిలో ఉందా? ఆ రకంగా చేస్తే మంచిది.

శ్రీ వై. రామకృష్ణుడు:—అధ్యక్షా, ఈ ప్రశ్నకు సంబంధించి జవాబు చెబదామని అనుకున్నాను. ఎర్రం నాయుడు గారు అడిగినట్లుగా రుణాలు తిరిగి ఇవ్వాలనుకోవడం జరిగింది. సెక్షన్ 51 ఎంక్వయిరీ జరుగుతుంది. ఎంక్వయిరీలో బినామీ ట్రాన్స్‌యాక్షనా, ఎవరు తీసుకున్నారు, ఎవరు కట్టాలి మొదలైన వివరాలు తేలతాయి. బినామీ అయితే, అక్రమం అయితే తిరిగి ఇవ్వడానికి వీలులేదని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎం. వి. మైసూరారెడ్డి :—ట్రాన్సాక్షన్ బినామీ అయితే అంటున్నారు. రైతు వద్ద నుండి వసూలు చేసినది...

(జవాబు లేదు)

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి:—అధ్యక్షా, సంబంధిత అధికారిని సస్పెండ్ చేయమని ఆదేశాలిచ్చామన్నారు. డబ్బు డిపాజిట్ చేయనందుకు, వారి వద్ద ప్రాపర్టీస్ సీజ్ చేశారా? గవర్నమెంటు మనీ-పబ్లిక్ మనీ డిపాజిట్ చేయనందుకు క్రిమినల్ కేసు పెట్టారా? పెట్టకపోతే పెట్టే ఆలోచన ఉందా?

శ్రీ వై. రామకృష్ణుడు:—కో-ఆపరేటివ్ సొసైటీల యాక్టివిటీస్ ప్రకారం జప్తు చేయడానికి పూర్తిగా డబ్బు రాబట్టడానికి సెక్షన్ 51 ఎంక్వయిరీ అయ్యేంత

నగం చేయగలిగేది ఏమీ ఉండదు. ఎంక్వయిరీ పూర్తి అయ్యేలోగా సస్పెన్షన్‌లో పెట్టడం జరిగింది. ప్రాసిక్యూట్ చేయడానికి, మిస్ అప్రాప్రియేట్ చేసిన ధనం వసూలు చేయడానికి ప్రభుత్వానికి అన్ని హక్కులూ ఉన్నాయి.

శ్రీ యు. సాంబయ్య (నేరెళ్ళ) —గత 24న శాసన సభలో జిల్లావారిగా శివాలు సభా సమక్షంలో పెడతామన్నారు. కరీంనగర్ జిల్లాలో ప్లానింగ్ బోర్డు సమావేశంలో కలెక్టరుగారిని ఈ జప్తుల విషయం అడిగినపుడు తనకు ఎటువంటి ఆదేశాలు రాలేదన్నారు. ఇప్పటికైనా అటువంటి ఆదేశాలు జారీచేస్తారా?

శ్రీ వై. రామకృష్ణుడు:—23-2-86 న సెంట్రల్ బ్యాంకు నుండి ఎం.డి. ఆల్ రెడీ ఆదేశాలిచ్చారు. ఆ కాపీ టేబుల్ మీద పెడతాను.

శ్రీ కె. ఎర్రన్నాయుడు:—మూడు ఎకరాల భూమి రెండు సంవత్సరాల క్రితమే...

మిస్టర్ స్పీకర్:—ప్రత్యేకమైనవి ఉంటే మంత్రిగారితో మాట్లాడడం, రిప్రజంటేషన్ ఇవ్వడం చేయండి.

## WRITTEN ANSWERS TO QUESTIONS

### INDUSTRIAL ESTATE IN PIDUGURALLA SAMITHI GUNTUR

101—

518 Q.— Sri M. Venkateswara Rao:—Will the Minister for Revenue be pleased to state :

(a) whether the A.P. Industrial Infrastructure Corporation has started the construction work of Industrial Estate this year in Nadikude village in Piduguralla Samithi of Guntur District;

(b) whether the Government are aware that some persons have illegally occupied a part of the land belonging to the Corporation and obstructing the construction work of the industrial estate; and

(c) the action taken by the Government to evict the encroachers and to see that the construction work is continued without being obstructed?

A.—

(a) Yes, Sir,

(b) Yes, Sir,

(c) The stay granted by Government was vacated in Government Memo No. 2047/L2/84; dated 23-8-1985 and the Collector. Guntur was requested to get the encroachers evicted without further loss of time and if there is possibility alternate sites may be provided only to the eilgible encroachers.

Exemption of Village Development Officer for Attending Agricultural work

102—

1363-(G) Q.—Sarvasri V.Venkateswara Rao, D. Venkata Rao and S. Venugopala Chari:—Will the Minister for Panchayati Raj and Rural Development be pleased to state:

(a) whether it is a fact that the Government have issued a G.O. exempting the Village Development Officers for attending the agriculture work;

(b) if so, the reasons thereof?

(c) whether there is any proposal to withdraw the said G O.?

A.—

(a) In the context of the implementation of T. & V, system in the State for increased Agriculture Production under Agricultural Extension Project with the assistance of the World Bank, the Government have issued orders in June, 1985 deleting Agricultural Extension work from the job chart of the Village Development Officers excepting Agriculture Extension work all other items of Agriculture and allied Agriculture activities like distribution of Agriculture inputs, i.e., seed pesticides, Fertilizers and the work relating to distribution of Minikits and collections of loan application and implementation of other Agricultural programme of D.R.D.A., D.P.A.P., I.T.D.A., and S.C., S.T. and B.C. Corporation etc., are still with the Village Development Officers. This position was also clarified to all Collectors, Zilla Parishads and Panchayat Samithis in Memo. No. 67604/Sam III/851, dt. 29-8-85. The Agriculture Extension work is entrusted to Village Extension Officers of Agriculture Department under the T. & V system.

(b) The T. & V system under Agriculture Extension Project of the World Bank contemplates improving the organisational structural and methodology of Agricultural Extension scheme by establishing single line of command with the full time village extension workers and the extension Headquarters. The Job Chart of village Development Officers, has undergone a number of changes with introduction of several new schemes like I,R D.P., D P.A,P., I.T.D.A., S.C., S.T., and B.C. Corporation scheme, and Weaker section housing Programme and N.R.E.P./R.L.E,G.P.. etc, In the context of implementation of T & V system and entrustment of several new functions relating to rural development to the Village Development Officers the Government felt that the Agriculture Extension work should be taken out from the Village Development Officers and entrusted to village Extension Officers of Agriculture Department

under T & V system and accordingly orders were issued. All other Agriculture and allied Agricultural activities are ret in d with the Village Developmen Officers.

(c) No.

House site Pattas issued to B.Cs. n Alur Town

103---

1243 Q.—Sri M. Eranna:-Will the Minister for Social Welfare be pleased to state :

(a) whether it is a fact that the Tahasildar ha issued house-site pattas to the Backward Classes in Alur Town in the year 1977;

(b) wheth r the said pattadars have constructed any houses in S.No. 723 of Alur;

(c) whe her it is also a fact that the said pattas issued to the Backward Classes have been cancelled in 1983. if so the reasons for cancellation of pattas; and

(d) after the said cancellation whether the pattas have been issued to he said Backward Classes again at some other place?

A.--

(a) Yes, Sir. During the year 1977, the Tahasidar. Alur has issued 208 house-site pattas to Backward Classes.

(b) No, Sir. None of them have constructed houses on the Plots allotted to them.

(c) Yes, Sir. As the beneficiaries have violated the condition of erecting hut or house within six months period their pattas were cancelled in the year, 1983.

(d) No, Sir.

Veterinary Hospta's in Warangal District

104—

1956-(F) Q. Sarvasri Vannala Srieramulu, A Narendra and Baddam Bal Reddy:—Will the Minister for Agriculture and Animal Husbandary be pleased to state :

(a) whether there are any proposals to establish Veterinary Hospitals at Ellanda and Perkedu villages of Wardhannapet Constituency of Warangal District; and

(b) if so, when?

A.—

(a) No, Sir.

(b) Does not arise..

Payment of Bonus and Dearness Allowances to the Workers of Boat Building Yard Kakinada

105—

1359-(X) Q.—Sarvasri M Gopalakrishna and G. Butchaiah Chowdary:—Will the Minister for Agriculture and Animal Husbandry be pleased to state :

(a) whether it is a fact that the A. P. State Fishries Corporation failed to pay Bonus and Dearness Allowances to the workers of Boat Building Yard, Kakinada from 1981; and

(b) if so, the reasons and steps taken by the Government ?

A.—

(a) and (b) Andhra Pradesh Fishries Corporation has sought exemption from payment of Bonus to its employees. This is under examination of Government. Corporation is paying Dearness Allowance at the rates of State Government to its employees with effect from 1–3–1984. The question of payment of D. A arrears from 1-6–1981 to 29-2-1984 is under examination by the Board.

Loss to Milk Producers in Chittoor

106—

1362-(N) Q. Sarvasri R. Chenga Reddy, M. V. Mysoora Reddy, J. C. Divakar Reddy and V. Rambhupal Chowdary:—Will the Minister for Agriculture and Animal Husbandry be pleased to state :

(a) whether it is a fact that the Milk Producers in Chittoor District are incurring loss due to the non-formation of Chittoor district Producers Co-operative Elections;

(b) whether there is any proposal to form Chittoor Milk Producers Co-operative Union in the near future; and

(c) the reasons for the delay in the formation?

A.—

(a) No,Sir.

(b) and (c) Chittoor Milk Producers Co operative Union will be formed as soon as the W. P. filed by Sri Vallivedu Krishna Reddy before the High Court is disposed off

As the matter is pending in the Andhra Pradesh High Court, no action could be taken for registration of the proposed Chittoor District Co-operative Milk Producers' Union.

Loss to Chittoor Milk Factory

107—

1362-(O) Q.—Sarvasri R. Chengareddy, J. C. Divakar Reddy, M. V. Mysoora Reddy and V. Rambhupal Chowdary:—Will the Minister for Agriculture and Animal Husbandry be pleased to state:

Whether it is a fact that the Chittoor Milk Factory is sustaining a loss of about Rs. 2000 per day due to some irregularities in transporting milk powder from Chittoor to Hyderabad?

A.—

No Sir. Since the approved transport contractor failed to place vehicles, the General Manager, Chittoor had engaged vehicles on quotation basis and transporting the materials to Hyderabad. In this process the extra expenditure incurred, if any, over and above the approved contract rate will be recovered from the approved contractor as per the terms and conditions of the tender. Hence there is no loss to Federation.

Construction of Police Control Room near Charminar

108—

1350-(O) Q.-Sarvasri Baddam Bal Reddy, A. Narendra, N. Indrasena Reddy, Ch. Vidyasagar Rao and R. Ravindranath Reddy:-Will the Minister for Home be pleased to state :

(a) whether it is a fact that decision has been taken for the construction of a police control room near Charminar in Old City;

(b) whether land was acquired for the construction of the control room; and

(c) if so, the time by which it will be completed?

A.—

(a) Yes, Sir.

(b) Orders had been issued in G. O. Ms. No. 251, Home, dated 14-5-1985 for acquiring 454 Sq. mts. of private land. This is in addition to alienating 636 Sq mts. of Government Land.

(c) Sri Haji Mirza Humayun, Proprietor of Minar Cafe, Charminar, who is one of the occupiers of the notified land has filed Writ Petition No. 5988/85 against the Land Acquisition proceedings, in

the High Court and the High Court granted interim directions not to disposes the petitioner, pending disposal of the Writ Petition. The matter is thus subjudice.

Decoity Against Jetti Seetharamaiah, Tenali

109-

1357-(I) Q.-Sri Alapati Dharma Rao:-Will the Minister for Home be pleased to state :

(a) whether the Government are aware that on the night of 16/17-8-1985 at about 2-00 p. m. Police Constable No. 988 of Mangalagiri Police Station, two Home guards and 3 other civilians had committed decoity against one Jetti Sitaramaiah of Tenali on the eastern out-skirts of Mangalagiri on the Vijayawada, Tenali road and robbed Rs. 3,500 from him: and

(b) if so, action taken by the Government?

A.-

(a) No Sir.

(b) Does not arise.

Theft in Indian Overseas Bank, Tirupathi

110—

1358-(F)-Q.-Sarvasri D. China Mallaiah, V. Narayan Rao, B. J. Pakeerappa, C. Vittal Reddy and G. Yadagiri Reddy;-Will the Minister for Home be pleased to state :

(a) whether it is a fact that a theft was committed with a different modus operandhi in the Indian Overseas Bank, Tirupathi, 53 days back;

(b) if so, the total amount stolen; and

(c) the action taken against the culprits?

A.—

(a) Yes Sir, by the messenger of the Indian Overseas Bank on 28-6-1985 but not around 4-8-85.

(b) Rs. 70,000/-

(c) Arrested and remanded to Judicial Custody and the case is being charged.

Offences in the State

111—

1359-(K) Q-Sri Mohd. Amanullah Khan:-Will the Minister for Home be pleased to state :

(a) total number of offences in the State committed during the financial year 1983-84 and 1984-85;

(b) No. of cognizable and non-cognizable offences;

(c) the ratio of offences during the financial year 1983-84 and 1984-85;

వారు నిర్మాణం చేసిన లిఫ్ట్ ఇరిగేషను స్కీమ్సు ఇవి. మక్తాల్ ప్రాంతంలో, బుడగల్ ప్రాంతంలో కమీషను అయి ఆపరేషనులో ఉన్న స్కీము ఇది. ఈ స్కీము ఉద్దేశానికి అనుగుణంగా మొత్తం ఏరియా డెవలప్ చేయలేకపోయినా కనీసం నాట్లు వేసిన 1400 ఎకరాలకు అయినా ఈ సంవత్సరం నీరు అందుతుందని ఆశించారు. ఆ రైతులు వ్యయప్రయాసలకు లోనై ఆ భూమిలో నాట్లు వేసారు. ఇప్పుడు అక్కడ పంపుసెట్లు ఫెయిల్ కావడం వల్ల ఆ రైతులు చాలా నిరాశానిస్పృహలకు గురి అయినారు. ఆ పంపుసెట్సు సరిదిద్దే ప్రయత్నంలో డిపార్టుమెంటువారు వైఫల్యం చెందినట్లు తెలుస్తున్నది. కష్టపడి సాగుచేసుకున్న ఐడి క్రాప్ అయినా చేతికి అందకుండాపోయి పూర్తిగా కృషించి, నశించిపోయే పరిస్థితులు ఏర్పడ్డాయి. పంపుసెట్సు రిపేరు చేయడానికి స్పేర్ పార్ట్సు పూనా నుంచి తెప్పిస్తే తప్ప రిపేరు కావడానికి వీలు లేదని తెలుస్తున్నది. దీనికి కార్పొరేషనువారు తగిన శ్రద్ధ తీసుకోవాలి. గవర్నమెంటు కూడా ఈ పంపుసెట్సు బిగించినప్పుడు కార్పొరేషనువారికి కావలసిన నిధులు సమకూర్చి ప్రోత్సహించాలి. ప్రస్తుతం ఆ పంట పాడుకాకుండా ఉండుటకు, రైతులకు రక్షణ కల్పించడానికి ప్రభుత్వం ఏమి చేస్తుందనే వివరాలు చెప్పాలని కోరుతున్నాను.

పెద్ద తరహా, మధ్య తరహా నీటి పారుదల శాఖ మంత్రి (శ్రీ కె.ఇ. కృష్ణ మూర్తి) :—

మహబూబ్‌నగర్ జిల్లాలోని గూడెబళ్ళూరు ఎత్తిపోతల పథకం 1981, ఏప్రిల్‌లో ప్రారంభం అయింది. కృష్ణానది నుండి నీటిని తోడిపోసి, రెండు దశలలో మొత్తం 3,500 ఎకరాల ఆయకట్టను ఈ పథకం క్రిందకు తీసుకు రావాలని ఉద్దేశించారు. మొదటి దశలో 1485 ఎకరాలను, రెండవ దశలో మిగిలిన 2015 ఎకరాలను అభివృద్ధి పరచటానికి ఉద్దేశించారు. మొదటి దశ పనులు దాదాపు పూర్తయ్యాయి. 1250 ఎకరాల ఆయకట్టకు నీరు సరఫరా చేశారు. ఈ పథకం కోసం సికింద్రాబాదులోని మెస్సర్సు వోల్టాస్ కంపెనీ నుండి 175 అశ్వ శక్తి గల వర్టికల్ టర్బైను పంపులు అయిదింటిని కొనుగోలు చేశారు. వీటి ఖరీదు రూ. 5.97 లక్షలు. మెస్సర్సు కిర్లోస్కర్ కంపెనీ ఈ పంపులు, మోటార్లు తయారు చేసింది. టర్న్-కీ ప్రాతిపదికపై ఈ పనిని వోల్టాస్ కంపెనీకి అప్పగించడం జరిగింది. పంపులు పనిచేయడం ప్రారంభించిన తేదీ నుండి పన్నెండు నెలల పాటు లేదా డిస్పాచ్ చేసిన తేదీ నుండి 18 నెలల పాటు గ్యారెంటీ గడువు వుంది.

ఈ పథకంలో అమర్చిన అయిదు పంపులలో 2వ నెంబరు పంపు ఒక్కటి మాత్రమే ప్రారంభం నుండి బాగా పనిచేస్తున్నది. మిగిలిన నాలుగు పంపులు ప్రారంభం నుండి సరిగా పనిచేయకుండా ఇబ్బంది కలుగ చేస్తున్నాయి. ఈ పథకం క్రింద గల ఆయకట్టకు రెండవ నెంబరు పంపు ఒక్కటే నిరంతరంగా నీరు సరఫరా చేస్తున్నది.

ప్రారంభం నుండి ఈ పథకం క్రింద సాగు అయిన ఆయకట్టు వివరాలు ఈ క్రింది విధంగా వున్నాయి :—

| సంవత్సరం | ఖరీఫ్ పంట కాలం | రబీ పంట కాలం |
|---|---|---|
| 1982 | 44 ఎకరాలు | ఏమీ లేదు. |
| 1983 | 81 ఎకరాలు | 206 ఎకరాలు. |
| 1984 | 268 ఎకరాలు | 374 ఎకరాలు. |
| 1985 | 840 ఎకరాలు | 1250 ఎకరాలు. |

ఆయకట్టు క్రమంగా అభివృద్ధి చెందుతూ వున్నది, 1984 ఆఖరు వరకు గరిష్టంగా 374 ఎకరాల ఆయకట్టుకు మాత్రమే నీరు సరఫరా అయింది.

రెండవ నెంబరు పంపు 9.72 క్యూసెక్కుల నీరుని సరఫరా చేయగలదు. ప్రస్తుతం వున్న 1250 ఎకరాల ఆయకట్టుకు నీరు సరఫరా చేయటానికి వీలుగా ఈ పంపును రోజుకు 16 గంటలపాటు నడుపుతున్నారు. ఈ ప్రదేశంలో ప్రతి రోజు తరచుగా లో వోల్టేజి వుంటున్నట్లు తెలిసింది. వోల్టేజి తక్కువగా వుండే సమయంలో ఆ పంపు పని చేయటం లేదు. పంట కాలంలో ప్రస్తుతం సాగు అయ్యే ప్రాంతానికి నీరు సరఫరా అయ్యేటట్లు చూడటానికి నీటి పారుదల అభివృద్ధి సంస్థ చర్యలు తీసుకొంటున్నది. చిట్టచివర ప్రాంతంలోని కొద్ది ఎకరాల ఆయకట్టుకు మాత్రమే, లో వోల్టేజివల్ల పూర్తిగా నీరు అందటం లేదు. 5వ పంపును మరమ్మతు చేయించే విషయాన్ని ఆంధ్రప్రదేశ్ చిన్న తరహా పరిశ్రమల అభివృద్ధి సంస్థ పరిశీలిస్తున్నది. రెండు పంపులు పని చేస్తే ఆయకట్టుకు నీరు సరఫరా చేయవచ్చు. అయితే, వోల్టేజి తగ్గిపోకుండా విద్యుత్ సరఫరా నిరంతరంగా ఉండాలి. నీటిని సరఫరా చేయటానికి ప్రత్యామ్నాయంగా ప్రస్తుతం రోజుకు 16 గంటలు పనిచేస్తున్న రెండవ నెంబరు పంపును 20 గంటల పాటు నడపడం జరుగుతోంది. రాష్ట్ర విద్యుత్ మండలిలో చేసుకున్న ప్రత్యేక ఏర్పాట్లతో వోల్టేజి నిలకడగా వుండేటట్లు చూస్తూ నీటిని సరఫరా చేయడం జరుగుతుంది. 10-20 a.m.
ఇంతేకాక, మొన్న మా ఎమ్.డి. అక్కడికి వెళ్లారు. వెంటనే రిపేరు చేయించి కమీషన్ వేయించారని విన్నాము. ఉదయం తొమ్మిది గంటలనుండి నిర్విరామంగా పనిచేస్తున్నది. టైల్ ఎండ్ లో ఉన్న 70 ఎకరాలకు మాత్రమే నీరు అందడం లేదు. ఆ 70 ఎకరాలకు కూడా సక్రమంగా నీరు అందజేసి, పంటకు పూర్తి రక్షణ కల్పించడం జరుగుతుంది.

శ్రీ ఎస్. ఇంద్రసేనారెడ్డి:—అయిదు పంపులు ఉన్నాయి, ఒక్క పంపు పనిచేస్తున్నది అన్నారు. మిగతా పంపులు పనిచేయించడానికి ఏమి చర్య తీసుకున్నారు? పని చేయని పంపుల విషయంలో కంపెనీకి వ్రాసారా—కంపెన్సేషన్ ఇవ్వమని అడిగారా? ఆల్టర్నేటివ్ ఫీడర్ లైను వేసి ట్రాన్స్‌ఫార్మర్ నెలకొల్పడానికి చర్య తీసుకుంటారా?

శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి:- కేవలం మొదటి పంపు మాత్రం పనిచేస్తున్నది మిగతా పంపులు చెడిపోయి ఇబ్బంది కలుగజేస్తున్నాయి. మొదటి పంపు ఏప్రిల్ 81లో రిపేరు చేయడం, మళ్లీ చెడిపోవడం జరిగింది. జూలై లో మళ్లీ రిపేరు చేశారు. మళ్లీ చెడిపోయింది. ఫిబ్రవరి 84లో మళ్లీ చెడిపోయింది.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి —కంపెనీ గ్యారంటీ ఇస్తుంది కదా-దాని మీద చర్య తీసుకున్నారా ? రెస్పాన్సిబుల్ ఆఫీసర్లు ఎవరు ?

శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి :—పంపులు చెడిపోయిన వెంటనే రిపేరు చేయడం జరుగుతున్నదని మనవిచేస్తున్నాను. సక్రమంగా ఇది పనిచేయలేదు. గ్యారంటీ పీరియడ్ ఉన్నది. చెడిపోవడం, రిపేరు చేయడంవల్ల రిప్లేస్‌మెంట్ చేయమని అడగడం లేదు. ఈ సంవత్సరం ఆ విషయం టేకప్ చేశారు. పూర్తిగా ఈ పంపులు అన్నీ రిప్లేస్ చేయమని అడగడం జరిగింది. కొత్త కంపెనీలతో సంప్రదించడం కూడా జరిగింది. అక్టోబరు 86లోగా ఈ 5 పంపులు రిపేరు చేయడం జరుగుతుంది.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి — లో వోల్టేజి ఉన్నప్పుడు కొత్త ట్రాన్స్‌ఫార్మర్స్ వేసి చేస్తారా ?

శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి :—పరిశీలిస్తాము.

శ్రీ సి. నర్సిరెడ్డి:— లో వోల్టేజి గురించి వేరే లైను వేయవలసిన అవసరం లేదు.

శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి :— ప్రస్తుత పంటను కాపాడడానికి ఎలక్ట్రిసిటీ బోర్డుతో సంప్రదించడం జరిగింది. తప్పక కాపాడుతాము.

శ్రీ సి. నర్సిరెడ్డి:— అక్కడ ఒక సబ్ స్టేషను ఉంది—ఏర్పాట్లు అన్నీ ఉన్నాయి. అక్కడ లో వోల్టేజీ ఎందుకు వస్తున్నది తెలుసుకోవాలి. ప్రత్యేక చర్యలు అవసరం లేదు. దీనితోబాటు ఇంకా రెండు మూడు లిఫ్ట్ ఇరిగేషన్ స్కీములు ఉన్నాయి. అవి అమలులోకి రావడం లేదు. పంట కాపాడుతామన్నారు—సంతోషం. అన్ని స్కీముల విషయం శ్రద్ధ తీసుకోవాలి-చర్య తీసుకోవాలి. ఇది కరువు ప్రాంతం అయినందువల్ల ప్రత్యేక శ్రద్ధ లిఫ్ట్ ఇరిగేషన్ డెవలప్‌మెంట్ కార్పొరేషను తీసుకోవలసిన అవసరం ఉంది. నేను ఆ ప్రాంతం శాసనసభ్యున్ని కాబట్టి — ఒకసారి నేను, వారు, ఎమ్. డి కూర్చుని చర్చించి దీనికి పరిష్కార మార్గం చూస్తే బాగుంటుంది.

శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి :—అది వెనుకబడిన ప్రాంతం—అందువల్లే ఇన్ని స్కీమ్సు మంజూరు చేయడం జరిగింది. రెండు స్కీమ్సు పనిచేస్తున్నాయి. మరండుడ్డి, పసుమల స్కీమ్సు అక్టోబరు వరకు పూర్తి చేస్తాము. ఒక స్కీము ఇన్వెస్టిగేషను జరుగుతున్నది. తప్పనిసరిగా శాసనసభ్యునితో కూర్చుని వారికి సంతృప్తి కలిగించే విధంగా చర్య తీసుకుంటాం.

మిస్టర్ స్పీకర్:— మొత్తం మహబూబ్‌నగర్ జిల్లా శాసనసభ్యులను కాన్ఫిడెన్సులోకి తీసుకోండి.

Matters Und r Rule 304 :

re : Suicide by two small farmers due to serious drought and floods in Adilabad district.

శ్రీ సి. రామచంద్రారెడ్డి (ఆదిలాబాద్) :— అధ్యక్షా, ఆదిలాబాదు జిల్లాలో 17వ తేది ఫిబ్రవరిలో రెండు ఆత్మహత్యలు జరిగాయని సహకార శాఖా మంత్రిగారి దృష్టికి తీసుకువస్తున్నాను. 25-2-1986న నోటీసు ఇచ్చాను. మీరు ఆమోదించారు. ఈ నోటీసు ఇచ్చాక ప్రభుత్వ అధికారులలో ఏమన్నా మార్పు వస్తుందేమోనని ఆశించాము. కాని వారు కోయర్సివ్ పద్ధతులలోనే అవమాన పరిచే పద్ధతులలోనే ఇంకా పనిచేస్తున్నారు. 27-2-1986న నిర్మల్ మండల్ ముక్తాపురంలో పోశెట్టి అనే రైతు ఆత్మహత్య చేసుకున్నాడు — అది తెలుపడానికి బాధపడుతున్నాను. ఆదిలాబాదు జిల్లా 1977 నుంచి 85 వరకు క్షామంతో అతివృష్టితో అనావృష్టితో ఏదో ఒకదానితో గురవుతున్న విషయం మంత్రి దృష్టికి తీసుకువస్తున్నాను. 1977 నుంచి 85 వరకు ఒక్క 1982 లోనే రైతులు అనావృష్టికి అతివృష్టికి గురికాకుండా కొద్దో గొప్పో పంట పండింది. కనీసం 7 సంవత్సరాలు ఎటువంటి పంట లేక ఆదిలాబాదు జిల్లా రైతాంగం ఇబ్బందులకు గురవుతున్నది. భగవంతుడు ఇలా చిన్నచూపు చూస్తున్నాడు అధికారులు ముఖ్యంగా సహకార బ్యాంకువారు పెట్టే ఇబ్బందులు చేసే అవమానాలు, గ్రామాలలో రైతులను తిట్టే విషయాలు మంత్రి దృష్టికి తీసుకువస్తున్నాను. ఇంటి ముందుకు వెళ్ళి తలుపులు తీసివేయడం జంతువులను తీసుకుపోవడం, ఈ విధంగా వసూలు చేసుకునే ప్రయత్నాలు చేస్తున్నారు. ఇంటి కప్పు మీద ఉన్న టయిల్స్, జింకు షీట్సు తీసివేస్తున్నారు. సహకార చట్టంలో ఒక జోడు ఎద్దులు, ఒక ఆయిల్ ఇంజను ఉంటే అవి తీసుకోడానికి చట్టం అనుమతి ఇవ్వదు. సీతారాం అనే గిరిజన రైతు ఎలక్ట్రిక్ మోటార్ తీసుకుపోయారు. పంట ఎండి పోయేట్లు చేశారు. సహకార బ్యాంకువారు, ల్యాండు మార్టిగేజి బ్యాంకువారు ఈవిధంగా నిర్బంధంగా వసూళ్లు చేసి, పంట పండక ఇబ్బందులు పడుతున్న రైతాంగాన్ని మరింత ఇబ్బంది పెడుతున్నారు ఆదిలాబాదు జిల్లాలో జిల్లా సహకార బ్యాంకుకు రు. 11 కోట్ల 65 లక్షలు బాకీ ఉన్నారు. అందులో మూడున్నర కోట్ల రూపాయలు గిరిజనులు మాత్రమే ఇవ్వాలి. గిరిజనులకు రెండెకరాలు, మూడెకరాలు ఎక్కడో కొండ ప్రాంతాలలో ఉంటాయి. ఆ భూములలో మాయిశ్చర్ ఉండదు. అట్టివారు మూడున్నర కోట్ల రూపాయలు ఇవ్వాలి. మహారాష్ట్ర ప్రభుత్వం అటువంటి వారికి మాఫీ చేసింది. ఇక్కడ కూడా అదేవిధంగా మాఫీ చేయాలని గిరిజన రైతులు దరఖాస్తులు పెడుతున్నారు. 10-30 a.m.
అక్కడ రైతులు ఆత్మహత్య చేసుకోవడానికి నిర్బంధంగా బాకీలు వసూలు చేయడమేనని మనవిచేస్తున్నాను. కనుక ఈ ఆదిలాబాద్ జిల్లాకు సంబంధించి యీ మొత్తం ట్రయిబల్స్ నుంచి దానిని వసూలు చేయకుండా మాఫీ చేయాలని కోరుతున్నాను. ఇప్పుడు భూసంస్కరణలు వచ్చిన తరువాత ఆదిలాబాద్ వంటి జిల్లాల్లో 14 పర్సెంటు మాత్రమే ఇరిగేషన్ సౌకర్యాలు ఉన్నాయి కనుక అక్కడ 10 ఎకరముల వరకు భూమి ఉన్నవారి మీద యెటువంటి కోయర్సివ్ మెథడ్స్ ఉపయోగించకుండా దానికి ఆర్డర్స్ ఇస్యూ చేశామని అంటున్నారు. కాని వారిని అడుగుతున్నాను, యీ సంవత్సరం అప్పులు మాత్రమే కాకుండా

పాత సంవత్సరములకు సంబంధించి కన్వర్షన్, రీషెడ్యూల్‌మెంట్ అయినవి యేవైతే ఉన్నాయో వాటిని రైతుల నుంచి నిర్బంధంగా వసూలుచేస్తే యీ సంవత్సరం రైతు అసలె పంట పండక చాలా బాధపడుతూ ఉంటే వారు పాత బాకీలు ఏ విధంగా చెల్లించగలరనేది చూడాలని కోరుతున్నాను.

డా॥ ఎస్. వేణుగోపాలాచారి (నిర్మల్) :—అధ్యక్షా, ఆదిలాబాద్ గిరిజన ప్రాంతమునకు సంబంధించిన జిల్లా అని, అంతేకాకుండా వెనుకబడిన జిల్లా అని మనవిచేస్తున్నాను. అదిలాబాద్ జిల్లాలో ఉట్నూర్ సహకార బ్యాంకులో 15 సహకార పరపతి సంఘాలు ఉన్న విషయం అందరికీ తెలిసినదే. వీటికి పర్సనల్ అసిస్టెంట్స్ రాక ముందు అక్కడున్న అధ్యక్షులు చాలా అవినీతి, అక్రమాలకు పాల్పడిన విషయం మంత్రిగారి దృష్టికి తీసుకొని వస్తున్నాను. అక్కడ కొన్ని చోట్ల అప్పులు వసూలుచేసి ఖాతాలు జమకట్టకుండా దానిని స్వాహా చేసినట్లు ఫిర్యాదులు కూడా ఉన్నాయి. మరికొన్ని సొసైటీస్‌లో అప్పులు వసూలుచేసి రసీదు కూడా యివ్వకుండా ఆ డబ్బులు స్వాహా చేసినారు. కనుక సహకార బ్యాంకులు ఆ బాకీలు వాయిదా వేసి ఆ సన్నకారు, చిన్నకారు రైతులకు అదనంగా ఆర్థిక సహాయం చేయాలని యీ విషయం గురించి ఆదేశాలు ఉన్నాయని వారికి చెబితే అక్కడ రైతులు రూ. 18 కోట్లు అప్పులు బ్యాంకుకు చెల్లించవలసి వుందని, కనీసం వసూళ్ళు కూడా కాకపోతే ప్రపంచ బ్యాంకు నుంచి తిరిగి ఋణం పొందే అవకాశం లేదని అధికారులు చెబుతున్నారు. అంతేకాకుండా యీ మధ్యనే మా నిర్మల నియోజకవర్గంలో డి శీతన్న అనే వ్యక్తి బుధవారం ఉదయం ఆత్మహత్యకు పాల్పడిన విషయం తెలిసినదే. ఆ ప్రక్క ఊరిలో హక్క్యాపూర్ సొసైటీ అధ్యక్షులు జంగారెడ్డిగారు దాదాపు నాలుగున్నర లక్షల రూపాయలు ఆ గ్రామ రైతులకు తెలియకుండా వారి పేరుతో దానిని స్వాహా చేసినట్లు తెలియవచ్చింది. అంతేకాకుండా ఎం. జగన్‌మోహన్‌రెడ్డి రైతుల పేర్లతో దానిని స్వాహా చేసినారు. ఈ విధంగా యెన్నో సొసైటీల్లో యీ పర్సనల్ అసిస్టెంట్స్ రాకముందు జరిగిన దానికి ఆ సొసైటీ అధ్యక్షులు, సెక్రటరీల మీద నిఘావేసి విచారించడానికి ఒక కమిటీని వేయాలని కోరుతున్నాను.

శ్రీ జి. మల్లేష్ (అసిఫాబాద్) :—అధ్యక్షా, అదిలాబాద్ జిల్లా చాలా వెనుకబడిన జిల్లా అని, అక్కడ గిరిజన ప్రజలు, సామాన్య కుటుంబానికి చెందిన వారు పెద్ద సంఖ్యలో ఉన్నారనే విషయం మంత్రిగారికి తెలియనిది కాదు. అక్కడ యీ సహకార సంఘాలు రైతులకు యిచ్చిన అప్పులు యేవైతే ఉన్నాయో వాటికి వడ్డీ చక్రవడ్డీగా తయారయి అది అసలును మించి ఉన్నందువల్ల రైతులు అసలే కట్టలేకుండా ఉన్నారు. ఈ నాడు మన రాష్ట్రంలో తీవ్రమైన కరువు పరిస్థితులు ఉన్నాయి. ఆ తర్వాత కరువు పరిస్థితులు మూడు సంవత్సరముల నుంచి వరుసగా ఉన్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం అదిలాబాద్‌ను కరువు

కరువు ప్రాంతంగా డిక్లేర్ చేసినప్పటికి అక్కడ రైతుల నుంచి ఆ అప్పులు బలవంతంగా వసూలు చేయడం జరుగుతోంది. వారు దానిని భరించుకోలేక యిబ్బందులు పడుతూ ఆత్మహత్యలకు పాల్పడే పరిస్థితి దాపురించింది అంటే ఆ ప్రాంత పరిస్థితి ఎంత తీవ్రంగా ఉన్నది అన్నది ఆలోచించాలి. మరియు అసలుకు మించిపోయిన చక్రవడ్డీ యేదైతే ఉందో ఆ వడ్డీని పూర్తిగా రద్దుచేసి ఆ అసలును తీర్చడానికి వాయిదా పద్ధతులు లేకపోతే అక్కడ తీవ్రమైన పరిస్థితులు ఉన్నాయని తెలియజేస్తున్నాను. ఎందుకంటే మేము ఆ ఊళ్ళకు పోయినప్పుడు వారి ఇంటిలో ఉన్న బిందెలు, ఆ యింటి తలుపులు ఊడదీసి బలవంతంగా వసూళ్ళకు పూనుకుంటున్నారని యిది అదిలాబాద్ జిల్లాలో ఉన్న ఎం.ఎల్.ఏల అందరి దృష్టికి రైతులు తీసుకొని వస్తున్నారు. కలక్టరుగారి దృష్టికి కూడా తీసుకొనిరావడం జరిగింది. కలక్టరు ఆఫీసు ముందు పికెటింగులు జరపాలనే కార్యక్రమాలు జరుగుతున్నాయి. కనుక మంత్రిగారు పరిశీలన చేసి ఆదిలాబాద్ జిల్లాలోని రైతాంగాన్ని ఆదుకోవాలని లేకపోతే తీవ్ర సంగ్రామానికి బాధ్యత వహించవలసి ఉంటుందని తెలియజేస్తున్నాను.

సహకార శాఖమంత్రి (శ్రీ వై. రామకృష్ణుడు) :—తంసి మండలంలోని భద్ర గ్రామ నివాసి శ్రీ నారాయణ, ఆదిలాబాదు జిల్లా సహకార కేంద్ర బ్యాంకు అధికార పరిధి క్రిందకు వచ్చే అంసర్ బ్యాంక్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో సభ్యుడు కాడు అయితే ఆయన భార్య శ్రీమతి జానాబాయి అండర్ బ్యాంక్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో సభ్యురాలు. ఆమె సంఘానికి రూ. 6 956/-లు బాకీ ఉంది. ఈ మొత్తంలో లోగడ చెల్లించని గడువు మీరిన పూర్వపు బకాయిలే చేరి ఉన్నాయి గాని ప్రస్తుతం తీసుకున్న మొత్తమేదీ ఇందులో చేరిలేదు. ఆమెకు 10 ఎకరాల కంటె ఎక్కువ మెట్టభూమి ఉన్నందున ఆమె సన్నకారు రైతువర్గం క్రిందకు రాదు. ఇది ముఖ్యంగా గిరిజన గ్రామం. ఇందులో గిరిజనేతరులు చాలా కొద్దిమంది నివసిస్తున్నారు. అందువల్ల 1985-86 సంవత్సరంలో ఆదిలాబాదు జిల్లా సహకార కేంద్ర బ్యాంకు అధికారులు ఈ గ్రామంలో బకాయిలను వసూలు చేసే కార్యక్రమాన్ని చేపట్టలేదు. సంఘం రూ. 6.96 లక్షల మొత్తం బాకీపడి ఉంది. ఈ పూర్తి మొత్తం 3 సంవత్సరాల కంటే ఎక్కువ కాలం నుండి బకాయి ఉంది. చట్టబద్ధమైన చర్య ద్వారా ఈ సంవత్సరంలో వసూలు చేసిందేమీ లేదు. మేనేజరు బాకీదారుకు ఏ విధమైన చట్టబద్ధమైన నోటీసును జారీ చేయలేదు. చెల్లించమని నిర్బంధ పూర్వకమైన చర్యకూడ తీసుకోలేదు ఏ విధమైన ఆస్తులను జప్తు చేయలేదు; పీడించలేదు. శ్రీ నారాయణ 15-2-1986న ఆత్మహత్యకు పాల్పడినట్లు చెబుతున్న సంఘటనకు సహకార బ్యాంకు బకాయిల వసూలుతో ఎట్టి సంబంధం లేదు.

తల మండలంలోని కోదాడ్ గ్రామనివాసి శ్రీ నర్సిములు సహకార సంఘ సభ్యుడు కాడు. అతని భార్య శ్రీమతి బి. గంగూబాయి కోదాడ్

ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సభ్యురాలు. ఆమె రూ. 2,200/- మొత్తం బకాయి ఉంది. కోదాడ్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చెల్లించవలసిన రూ. 4.40 లక్షల మొత్తంనుంచి 1985-86లో ఇప్పటివరకు 89 వేల రూపాయలను వసూలు చేయడం జరిగింది. ఆమె స్వచ్ఛందంగా 20-12-1985న ఒక వెయ్యి రూపాయలను చెల్లించింది. చెల్లింపు చేసిన 20 రోజుల తరువాత ఆమె భర్త నర్సింహులు మరణించారు. మిగిలిన మొత్తాన్ని వసూలు చేయడానికి కూడ బ్యాంకు ఆమెకు ఒత్తిడితో కూడిన నోటీసును ఏదీని జారీ చేయలేదు; నిర్బంధ పూర్వకమైన చర్యలు తీసుకోలేదు.

10 40 a.m. రుణాలను వసూలు చేసేటప్పుడు అనావృష్టికి గురి అయిన ప్రాంతాలలోని సన్నకారు, చిన్న రైతులు, బలహీన వర్గాల చెందిన రైతులపై నిర్బంధ పూర్వకమైన చర్యలు తీసుకోరాదంటూ ప్రభుత్వం ఇదివరకే నిర్దిష్ట ఆదేశాలను జారీచేసింది. ఈ రెండు కేసులు అంతే చనిపోయాయి. కేసులు కోఆపరేటివ్ బ్యాంకు అధికారుల వ్యవహారము వలన జరగలేదు. సూయిసైడ్ చేసుకున్న మాట వాస్తవమే. సూయిసైడ్ గురించి మాకు సంబంధము లేదని బ్యాంకు అధికారులు చెబుతున్నారు. ఇది ఏ విధంగా జరిగినదీ అనేది పోలీసు ఇన్వెస్టిగేషనులో తెలుస్తాయని నేను గౌరవనీయులైన సభ్యులకు మనవి చేస్తున్నాను. లోను కంటె ఇంటరెస్టు ఎక్కువ అని సభ్యులు చెప్పారు. అది కూడా నిజమే. కన్వర్షన్ ప్రతిసంవత్సరము యిస్తున్నాము. ఆ విధముగా ఆదేశాలు యివ్వడం జరుగుతున్నది. క్రాప్ ఇన్సూరెన్స్ కవరు అయితే రీఇంబర్సు చేయడం జరుగుతుంది. అదిలాబాదు డిస్ట్రిక్ట్ చూసినట్లయితే 11 కోట్ల 95 లక్షల రూపాయలు డ్యూ ఉంది. 10 కోట్ల 15 లక్షల రూపాయలు ఓవర్ డ్యూ ఉంటే కరెంట్ ఒక కోటి 82 లక్షల రూపాయలు బిల్సు ఉన్నాయి. ఇంటరెస్టు 2 కోట్ల 25 లక్షల రూపాయలు ఓవర్ డ్యూ ఉంది. ఇన్షియల్ ఎమోంట్, ఇంటరెస్టు కలిపి ఓవర్ డ్యూ ఉంటె ఎక్కువ లేదని ఇక్కడ నా దగ్గర ఉన్న సమాచారం చెబుతున్నది. అదిలాబాదు జిల్లా గురించి సభ్యులు చెబుతున్నారు. అదిలాబాదు జిల్లా యిదివరకే దీన పరిస్థితిలో ఉంది. నేను యిదివరలో చెప్పినప్పుడే దానిని క్లోజ్ చేయవలసిన అవసరం ఉందని చెప్పడం జరిగింది. అక్కడ మా అధికారులకు కలెక్షన్సు ఫోర్సిబుల్‌గా చేయవద్దని కూడా చెప్పడం జరిగింది. బ్యాంకు చూస్తే 9% ఓవరు డ్యూస్ ఉన్నాయి. ప్రజలకు యిబ్బందులు కలుగకూడదని చర్యలు తీసుకుంటున్నది. అదే విధంగా ఆచారిగారు చెప్పిన విషయానికి ఎంక్వైరీ వేయడం జరుగుతుంది. సభ్యులు మల్లేష్‌గారు పీనల్ ఇంటరెస్టు తక్కువ చేయమని కోరిన కోరికను తప్పకుండా పరిశీలించడం జరుగుతుంది.

శ్రీ సి. రామచంద్రారెడ్డి :- బ్యాంకు సూపర్‌వైజర్సు లక్షల రూపాయలు గిరిజన రైతుల దగ్గర నుంచి వసూలు చేసి రిసీట్స్ యిస్తున్నారు. కాని ఆ కలెక్షన్సు బ్యాంకుల ఎకౌంట్స్‌లోకి పోవడం లేదు. వాటిని సవరించి ఆ రైతులకు న్యాయము కల్పించవలసిందిగా మంత్రిగారిని కోరుతున్నాను.

ప్రభుత్వము గిరిజనులకు సౌకర్యములు కల్పించినా బ్యాంకు ఆఫీసర్సు పెట్టే బాధలకు తాళలేక అక్కడున్నటువంటి గిరిజనులు అడవులు పాలై పోతున్నారు. తరువాత కిరాయికి ఉంటున్నవారు బాకీ ఉంటే ఆ యింటి యజమాని తలుపులు తీసుకుని బ్యాంకు ఆఫీసర్సు పట్టుకుని పోతున్నారు. బ్యాంకు ఆఫీసర్సు ప్రవర్తన పోలీసు వారికంటె తక్కువగా ఏమీ లేదని రుజువు చేస్తున్నారు. పెళ్ళాలను అమ్మిగాని, ఆడబడుచులను అమ్మిగాని బాకీలు చెల్లించమని ఒత్తిడి చేస్తున్నారు. బ్యాంకు ఆఫీసర్సు చర్యల వలన చనిపోయిన కుటుంబాలకు ఏదైనా ఆర్థిక సహాయం చేయవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ జి మల్లేష్ :— ఇప్పుడున్నటువంటి పరిస్థితిని మంత్రిగారు కొంత వరకైనా అర్థము చేసుకున్నారని భావిస్తున్నాను. వాస్తవముగా గతములో యివి జరిగినవి. లోన్సు బాధ గిరిజనులు భరించలేక పోతున్నారు. పీనల్ ఇంటరెస్టు గురించి పరిశీలించమని నేను మంత్రిగారిని కోరినాను. దీని విషయం పరిశీలించి రద్దు చేస్తారని భావిస్తున్నాను. జిల్లాలోని యం.యల్.ఏలను డిపార్టుమెంటు వారితో సమావేశపరిచి ఈ టైము లోపల దీనిని పూర్తి చేస్తామని మంత్రిగారు హామీ యిస్తారా?

శ్రీ ఎ. గోవిందనాయక్ (ఖానాపూర్) :— అధ్యక్షా, 621 నెంబరు జి.ఓ.ను 5-12-1980 తేదీన ఇష్యూ చేసినారు. అందులో పీనల్ ఇంటరెస్టు, ఇంటరెస్టు రెండూ ప్రిన్సిపుల్ కన్నా ఎక్కువ ఉండకూడదని జి. ఓ. ఇష్యూ చేయడం జరిగింది. ఊళ్ళలో షావుకారు కూడా వడ్డీ ఎక్కువ అయితే ఆ రైతు వడ్డీ మాఫీ చేసి అసలు తీసుకోండని కోరితే షావుకారు కూడా అసలునే వసూలు చేసే సాంప్రదాయం మొత్తం ప్రపంచములోనే ఉంది. సంఘములో జరుగుతున్న విషయం అది. అపరాధ వడ్డీ మాఫీ చేసే విషయం ప్రభుత్వము ఆలోచిస్తుందా అని అడుగుతున్నాను.

మిస్టర్ స్పీకరు :— ఈ విషయాలన్నీ కోఆపరేషను బడ్జెట్ మీద మాట్లాడండి. సీరియస్ విషయం కనుక బడ్జెట్ డిమాండ్సులో మాట్లాడండి.

శ్రీ ఎ. గోవిందనాయక్ :— 5-12-1980 వ తేదీన 621 నెంబరు జి ఓ. ఇష్యూ చేయడం జరిగింది. దానిని ఇంప్లిమెంటు చేస్తారా అని అడుగుతున్నాను.

శ్రీ వై. రామకృష్ణుడు :— రామచంద్రారెడ్డి గారు రిసీట్స్ గురించి చెబుతూ అవి ఎక్కౌంట్ ఫర్ చేయలేదని చెప్పారు. అన్ని విషయాలు, బినామీ ట్రాన్సాక్షన్సు తెలుసుకోవడానికి హైయర్ ఆఫీసరుతో ఎంక్వైరి చేయించుతాను. యస్. సీస్, యస్ టీస్ నుండి కలెక్షన్సు చేయవద్దని యిదివరకే ఇన్‌స్ట్రక్షన్సు యివ్వడం జరిగింది. చనిపోయిన కుటుంబాలు ఎక్స్‌గ్రేషియా గురించి చెప్పారు. జి. ఓ. 621 ఆ సంవత్సరమునకు మాత్రమే పరిమితం చేశారు. దాని గురించి ఆలోచన చేయాలి అన్నారు. గౌరవనీయులైన సభ్యుల సూచనను పునఃపరిశీలించడం జరుగుతుంది.

## CALLING ATTENTION TO MATTERS ON URGENT PUBLIC IMPORTANCE

### re : Chlorine content in drinking water in certain villages of Prakasam district

పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి శాఖామంత్రి (శ్రీ కె. రామచంద్ర రావు ):—చోడవరం, ఉప్పలపాడు, తూమాడు, పాలేటిపాడు గ్రామాలకు రక్షిత మంచినీటి సరఫరా పథకాన్ని పాక్షికంగా వర్తింప చేసిన గ్రామాల క్రింద శివ జాబితాలో ఇదివరకే చేర్చారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన మార్గదర్శక సూత్రాల మేరకు శివ జాబితాలో చేర్చి వుండ "ఈ పథకం వర్తింప చేయని గ్రామాలకు ప్రాధాన్యత ఇవ్వాల్సి ఉంది శివ జాబితాలో పథకం వర్తింప చేయని గ్రామాలకు దానిని వర్తింప జేసిన తరువాత "పాక్షికంగా వర్తింప చేసిన" గ్రామాలను చేపట్టడం జరుగుతుంది. 7వ పంచవర్ష ప్రణాళికా కాలంలో నిధుల లభ్యతను బట్టి "పాక్షికంగా వర్తింపజేసిన గ్రామాలన్నింటికి ఈ పథకాన్ని వర్తింప జేయాలని నిర్ణయించడమయింది. చెన్నూరు గ్రామానికి సంబంధించి, రక్షిత మంచి నీటి సరఫరా పథకాన్ని రూ. 3.24 లక్షల అంచనా వ్యయంతో "జిల్లా అధికారులు మంజూరు చేశారు. రూ. 10.00 లక్షలు ఖర్చు అయ్యే రక్షిత మంచి నీటి సరఫరా పథకాన్ని మంజూరు చేసే అధికారం జిల్లా అధికారులకు ఉంది.

ఈ గ్రామాలలోని నీటిలో ఫ్లోరైడ్ ఎంత శాతం ఉండేది తెలుసుకునేందుకు రసాయనిక పరీక్ష జరపవలసిందిగా ఒంగోలు, కందుకూరులలోని పంచాయతీరాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లను కోరడమయింది. ఆ పరీక్షా ఫలితాలను బట్టి ప్రకాశం జిల్లాకు చెందిన "జిల్లా ప్రణాళికా బోర్డు" ఈ గ్రామాలకు ప్రాధాన్యత ఇస్తూ రక్షిత మంచినీటి సరఫరా పథకాలను మంజూరు చేయడానికి తగు చర్యలు తీసుకుంటుంది.

శ్రీ జి. అచ్యుత్ కుమార్ (కొండపి) :— అధ్యక్షా, కొండపి నియోజక వర్గములో చోడవరం గ్రామంలో 80 పర్సెంటు క్లోరిన్ కంటెంట్ ఉన్నట్లు కనుగొనడం జరిగింది. చాలా సంవత్సరాల నుంచి పెండింగులో ఉందని చెబుతున్నారు. ఆ గ్రామములో చాలా మంది ఒళ్ళు నొప్పులతో, కీళ్ల నొప్పులతో బాధపడుతూ ఆ గ్రామమును వదలిపెట్టి యితర గ్రామాలకు తరలి వెళ్లడం జరుగుతున్నది. ప్రకాశం జిల్లాలో కొండపి నియోజకవర్గములో మంచినీటికి ప్రజలు చాలా యిబ్బందులు పడుతున్నారు. రక్షిత మంచినీటి పథకాలు ఈ సంవత్సరములో టేక్ అప్ చేస్తారా అని మంత్రిగారిని అడుగుతున్నాను.

శ్రీ కె. రామచంద్ర రావు :—అధ్యక్షా, అయిదు గ్రామాలలో ఇప్పటికే శాంక్షను చేయడం జరిగింది. చోడవరం, ఉప్పలపాడు, తూమాడు, పాలేటిపాడు గ్రామాలకు రక్షిత మంచినీటి సరఫరా పథకాన్ని పాక్షికంగా వర్తింప జేసిన గ్రామాల క్రింద శివ జాబితాలో యిదివరకే చేర్చారు. రెండు గ్రామాలకు వెనువెంటనే రిపోర్టు తెప్పించి వీలైనంత త్వరలో కెమికల్ ఎగ్జామిన్ చేయించి శాంక్షను చేయడానికి తగు చర్యలు తీసుకోబోతున్నది.

హోం, శాసన నిర్మాణ వ్యవహారాల శాఖ మంత్రి (శ్రీ వసంత నాగేశ్వరరావు) :— 24-1-1986 తేదీ వేకువజామున 2 గంటల 10 నిముషముల సమయంలో శ్రీమతి జయలక్ష్మిని విషం త్రాగిన లక్షణాలతో ఆమె భర్త శ్రీ రంగనాథం ప్రభుత్వ ప్రధాన కార్యస్థాన ఆసుపత్రిలో చేర్పించాడు.

శ్రీ రంగనాథం కల్లూరు జూనియర్ కళాశాల నుండి బదిలీ అయి 1984 నవంబరు నుండి ఖమ్మంలో అసిస్టెంటు లైబ్రేరియన్‌గా పనిచేస్తున్నారు. ఆసుపత్రి అధికారులు 24-1-1986 తేదీ వేకువజామున 3 గంటలకు పోలీసులకు ఈ విషయాన్ని తెలియజేసారు. సమాచారం అందిన వెంటనే 24-1-1986 ఉదయం 3 గంటలకు జనరల్ డైరీలో ఆ విషయం నమోదు చేశారు. ఆసుపత్రి అధికారుల కోరిక మేరకు ఖమ్మం జుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేటు 30-1-1986 తేదీన ఆమె మరణ వాఙ్మూలాన్ని రికార్డు చేశారు. ఆమె 31-1-1986 తేదీ సాయంత్రం 4 గంటల 25 నిముషాలకు మరణించింది. ఆసుపత్రిలో చేర్పినప్పటి నుండి ఆమె భర్త, అటు పిమ్మట ఆమె తల్లి ఆమె మరణించే సమయం వరకు ఆమే వద్దే ఉన్నారు. ఆమె మరణించినట్లు ఆసుపత్రి వర్గాలు తెలియజేయగానే సి.ఆర్.పి.సి. 174వ సెక్షన్ క్రింద నేరం నెం. 17/86గా ఒక కేసును పోలీసులు నమోదు చేశారు. శవ పరీక్ష జరిపిన తర్వాత ఆమె తల్లి సమక్షంలో శవాన్ని ఆమె భర్తకు అప్పగించారు. శవ పరీక్ష జరిపిన వైద్య అధికారి ఫోరెన్సిక్ సైన్సు లేబరేటరీ నివేదిక అందవలసి ఉన్నందున తమ అభిప్రాయాన్ని నిలిపి ఉంచారు.

ఖమ్మం కాంగ్రెసు (ఐ) మున్సిపలు కౌన్సిలర్ నిమ్మల శంకర్ రావు, కుకునూరు రెవిన్యూ మండలంలో విలేజి అసిస్టెంట్‌గా పనిచేస్తున్న మహ్మద్ సలీం ఉద్దీన్ అనే వ్యక్తులు ఇల్లీగల్ కాంట్రాక్ట్సు కోసం ఆమెకు ఇష్టంలేకున్నా తనను వేధించారని ఆమెను ఆత్మ హత్యగా చెప్పమని వత్తిడి చేశారని తన మరణ వాఙ్మూలంలో పేర్కొన్నట్లు 3-2-1986న జరిగిన దర్యాప్తు సందర్భంగా తెలిసింది. అందుచేత, 3-2-1986 తేదీన ఆ కేసును సి.ఆర్.పి.సి 174 సెక్షను నుండి ఐ.పి.సి. 306 కు మార్చడం జరిగింది. నిందితుడు నిమ్మల శంకరరావు 4-2-86 తేదీన ఖమ్మం జిల్లా కోర్టు నుండి యాంటిసిపేటరీ బెయిలు పొందారు. ఆ బెయిలులోని షరతులకు లోబడి ఆయనను అరెస్టు చేసి బెయిలుపై విడుదల చేసారు. మరో నిందితుడు సలీంఉద్దీన్ పరారీలో ఉన్నాడు. సలీం ఉద్దీన్‌ను సర్వీసు నుండి సస్పెండ్ చేసే విషయం ఖమ్మం జిల్లా కలెక్టరుతో సంప్రదించి పరిశీలించడం జరుగుతున్నది. దర్యాప్తులో నిమ్మల శంకరరావు సన్నిహితులైన యస్. రవీందర్‌కు, మచ్చ అమరేందర్ రావుకు కూడా ఈ కేసుతో సంబంధం ఉన్నట్లు ఆమెను వేధించేవాడని తెలియ వచ్చింది. అమరేందర్‌రావును 16-2-1986 తేదీన అరెస్టు చేసి జుడీషియల్ కస్టడీకి పంపారు. రవీందర్ పరారీలో ఉన్నాడు ఆయనను అరెస్టు చేయడానికి పోలీసులు తగు చర్యలు

తీసుకుంటున్నారు. నిమ్మల శంకరరావు 1971 నుండి ఖమ్మం టు-టౌను పోలీసు స్టేషనులో రౌడీల జాబితాలో ఉన్నాడు. రౌడీగా వ్యవహరించిన పెక్కు కేసులతో ఆయనకు సంబంధం ఉన్నది. జయలక్ష్మి, ఈమె ఖమ్మంలో వున్న మామిళ్లగూడెం లొకాలిటీలో వుండేవారు.
10-50 a. m మునిసిపల్ కౌన్సిలర్ కూడా అదే లొకాలిటీలో వుండేవారు ఆమెకు ఇష్టము లేకున్నా, బలవంతంగా ఆమెతో ఇల్లీగల్ కాంటాక్ట్సు పెట్టుకోవాలని ప్రయత్నం చేస్తున్నారు. ఆమెకు చాలా కాలంగా, ఆమె నిరాకరించినప్పటికీ ఇబ్బంది పెడుతూ చాలాసారులు ప్రయత్నించడమే కాకుండా, కిత్రంరోజు ఆమె భర్తను మోటారు సైకిలుపై తీసుకొనిపోయి అతన్ని చిత్రహింసలు పెట్టారు శంకరరావు, మరికొంతమంది వెళ్ళి ఆమెను పదేరకంగా నానా చిత్రహింసలు పెడుతూవుంటే, అది సహించలేక, ఆమె తన ఇంటిలోవున్న గులాబి మొక్కలకు తెచ్చిన పెస్టిసైడ్స్ మందును ఇక బ్రతకడం అనవసరమని ఎంచి, త్రాగి, ఆసుపత్రిలో చేర్చిన తరువాత చనిపోయింది ఆత్మహత్య చేసుకోడానికి, నిండు ప్రాణాలు పోవడానికి కారణ మైనందున 306 సెక్షను క్రింద (ఐ. పి. సి.) 10 సంవత్సరాలు కఠిన కారాగార శిక్షను వేయడం జరిగింది ఈ కేసునుప్రభుత్వము దర్యాప్తు చేస్తున్నది. ఎలాటి జాప్యము లేకుండా పోలీసులు అక్కడపనిచేస్తున్నారు.

శ్రీ కుడిపూడి ప్రభాకరరావు:— అధ్యక్షా, మంత్రిగారు సమాధానం చెబుతూ అందులో వారు మునిసిపల్ కౌన్సిలర్ కాంగ్రెసు (ఐ) సభ్యులని....

(ఇంటరప్షన్స్)

శ్రీ వసంత నాగేశ్వరరావు — అతను మునిసిపల్ కౌన్సిలర్ కాంగ్రెసు (ఐ) తో సంబంధమున్న ప్రముఖ కార్యకర్త, నాయకుడు కూడా

(ఇంటరప్షన్సు)

శ్రీ కుడిపూడి ప్రభాకరరావు:— మంత్రిగారు పాత పద్ధతులను....

శ్రీ వసంత నాగేశ్వరరావు:— తప్పు చేసినపుడు కాంగ్రెసు (ఐ) పార్టీ వారుగాని, మరే ఇతర రాజకీయ పార్టీవారుగాని అందరూ ఒకటే. తప్పు చేసిన వారు ఏ పార్టీవారినయినా గానీ దయచేసి అలాంటవారిని అనవసరంగా వెనక వేసుకొని రావద్దని గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను. కాంగ్రెసు (ఐ) కౌన్సిలర్‌ను రేప్ చేయమనిలేదు ఎక్కడా. అదేవిధంగా ఇతర రాజకీయపార్టీల వారయినా సరే కొందరు సభ్యులు అనవసరమయిన విషయాలలో జోక్యము చేసుకోవద్దు. ప్రభాకరరావుగారు మీరు ఎంతసేపూ ఇలాంటివారిని భుజాన వేసు కొని ఎందుకు వస్తారో నాకు అర్థంకావడం లేదు..

(ఇంటరప్షన్స్)

శ్రీ కుడిపూడి ప్రభాకరరావు — నేను చెప్పేది వినండి, నన్ను మాట్లాడ నివ్వండి. కాంగ్రెసు (ఐ) కార్యకర్తయని....

(ఇంటరప్షన్స్)

శ్రీ వసంత నాగేశ్వర రావు:— ఇంత కాలం ఇలాంటి అత్యాచారాలను ఓర్పుతో సహిస్తూ వచ్చాము. ఇపుడా ఓర్పు....

శ్రీ కుడిపూడి ప్రభాకర రావు:— నేను అడిగేది ఒకటే. కాంగ్రెసు (ఐ) పార్టీకి చెందిన మునిసిపల్ కౌన్సిలర్ అని అన్నారు. ఆ మాటను ఎక్స్‌పంజ్ చేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ వసంత నాగేశ్వర రావు:— ఆమాట ఎక్స్‌పంజ్ చేయటానికి వీలులేదు అధ్యక్షా. ఆమె తన మరణ వాఙ్మూలంలో చెప్పిన మాట అది, తొలగించడానికి వీలులేదు.

Sri Kudipudi Prabhakara Rao:—As Deputy Leader of the Opposition, I am on my legs and you have to hear me. I want a clarification.

(Interruptions)

(Many members from the Congress-I benches rose up)

Mr. Speaker :— Please resume your seats.

Sri Kudipudi Prabhakara Rao:-I am requesting you to allow me to seek a clarification.

Mr. Speaker :—I am requesting you; please resume your seat. You might seek your clarification afterwards.

Sri Kudipudi Prabhakara Rao:—I am not interrupting. But I have got an objection.

Mr. Speaker :—I am requesting you to resume your seat.

Sri Kudipudi Prabhakara Rao:—As Deputy Leader of the Opposition, I am on my legs.

Mr. Speaker :—I am not permitting.

Sri Kudipudi Prabhakara Rao:-Please hear my objection.

(Interruptions)

Mr. Speaker :—No, you can get your chance later.

Sri Kudipudi Prabhakar Rao:-I am not interrupting. What are the privileges of the Deputy Leader of the Opposition, I would like to know.

Mr. Speaker :—No member can get extra privileges.

(Interruptions)

Then I will become definitely helpless. I will not be in a position to control the House.

Sri Kudipudi Prabhakara Rao:–Mr Speaker, without being heard, being a Deputy Leader of the Opposition, I am not going to sit....

(Interruptions)

Mr. Speaker:–Nothing will go on record, what Sri K. Prabhakara Rao says. Mr. Prabhakara Rao, I am asking you to resume your seat. Please resume your seat. I have all respect for the Deputy Leader of the opposition. Please resume your seat.

Sri Kudipudi Prabhakara Rao:-I have got the experience of the House for more than a decade.

Mr. Speaker:-Already Mr. Venkateswara Rao is on his legs. And you are not supposed to interrupt. No clarification you cannot Interrupt in between.

Sri Kudipudu Prabhakara Rao:-Will you give me an opportunity to explain later.

Mr. Speaker :— I said that you will be given a chance latter.

11-00 a. m. శ్రీ బి. వెంకటేశ్వరావు:-అధ్యక్షా, తమద్వారా గౌరవ సభ్యులకు దృష్టికి తెస్తున్న విషయం ఏమిటంటే తప్పను ఎవరుచేసినా తప్పును తప్పుగా తీసుకొని, దాన్ని ఇకముందు జరుగకుండా ఆలోచన చేయవలసిన అవసరం వుందని మనవి చేస్తున్నాను. నిమ్మల శంకరు సలీము అనేవారు, ముఖ్యంగా నిమ్మల శంకరు కాంగ్రె (ఐ)కి సంబంధించిన వ్యక్తి. అది యదార్థము, స్థానిక కాంగ్రెసు నాయకుడుగా చెలామణి అవుతున్న వ్యక్తి. ఈ నిమ్మల శంకరు ఇంకా కొంతమంది కలిసి ఆమెను తమతో అక్రమ సంబంధం పెట్టుకోమని ఒత్తిడి చేయడం ఆమెను తమకు లొంగేటట్లు చేయకపోతే నీ సంగతి తేలుస్తాము అని చెప్పి ఆమె భర్తను బెదిరించడం హింసించడం కూడా యదార్థమేనని కాంగ్రెసు శాసన సభ్యులకు నేను మనవి చేస్తున్నాను. కావాలంటే విచారించండి. అది యదార్థమైన విషయం. ఆ నిమ్మల శంకరు కాంగ్రెసు (ఐ) వాడే కాకుండా రౌడీషీటరు కూడాను. 1972 లో అప్పటి ఎస్. పి. రాములుగారు భర్త ఎదుటనే స్త్రీపై అత్యాచారం చేశాడని రౌడీషీటరుగా బుక్ చేయడం టౌను నుంచి బహిష్కరించడము కూడా జరిగింది. ఆనాడు ఎవరూ మాట్లాడలేదు. రెండవ విషయము. సబ్ ఇన్స్పెక్టరు ప్రాంప్టు ఏక్షను తీసుకున్నాడు, అతని మీద నా ఆరోపణ ఏమీ లేదు. కాని రెండవ వ్యక్తి సలీమ్ అనబడే వ్యక్తి ఇంకా అరెస్టు కాలేదు. అతను విలేజి అసిస్టెంటుగా కుకనూరులో పని చేస్తున్నారు. నిన్ననే అతను ఏంటిసిపేటరీ బెయిలు తీసుకున్నాడని కూడా వార్త వచ్చింది. అతను ఏంటిసిపేటరీ

బెయిలుకి వెళ్ళినపుడు కోర్టులో అతనికి వ్యతిరేకంగా పోలీసులు ఏవిధమైన అభ్యంతరము పెట్టారు అని నేను ప్రశ్నిస్తున్నాను. ఒక రాజకీయ పార్టీ నాయకుడుగా చెలామణి అవుతున్న వ్యక్తి సంఘంలో చీడపురుగులా గృహిణులపై అత్యాచారాలు చేస్తూ ఉంటే 306 సెక్షను మీద కేసు పెట్టాము అంటున్నారు, 306 సెక్షనే కాదు అటువంటి వారిపైన సెక్షను 302 క్రింద కూడా పెట్టాలి. ఇది సంపూర్ణంగా మర్డరు చేసినదానికంటే ఎక్కువ. అంతేకాదు దీనిని బయటకు రాకుండా ఉన్నత స్థాయిలో కొన్ని శక్తులు పనిచేస్తున్నాయి. అలాగే నాకు జర్నలిస్టులు అంటే చాల గౌరవం. ఒక జర్నలిస్టు 14 వ తేదీన దీనిపై వ్యాసము వ్రాశారు. మరి ఎందుకనో వారు టేబుల్ ఫ్రెండ్సు అని కూడా ప్రతీతి ఉంది. ఏమైనా ఉన్నత స్థాయిలో పలుకుబడి కలిగినటువంటి వ్యక్తులు దీనిని బయటికి రాకుండా ప్రయత్నం చేస్తున్నారని ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తున్నాను. రెండవ నిందితుడని కూడా వెంటనే అరెస్టు చేయాలి. సెక్షన్ 302 క్రింద కేసు పెట్టాలి. ఈ రకమైన ఒత్తిడులకు లొంగకుండా నిందితులపైన కఠినమైన చర్య తీసుకోవాలి. రెండవ నిందితుడు దొరకకపోవడానికి కారణమేమిటి? తను ప్రభుత్వ ఉద్యోగి కదా. అతనిమీద చర్య తీసుకున్నారా అని అడుగుతున్నాను.

మిస్టర్ స్పీకర్ :— రూలు చదివి వినిపిస్తాను. బాపిరాజుగారు మీరు వినండి.

Rule 74 (1) A member may with the previous permission of the Speaker call the attention of the Minister to any matter of urgent public importance and the Minister may make a brief statement thereon ;

Provided that no member shall be allowed to make a speech while calling the attention of the Minister to any matter of urgent public importance.

(2) There shall be no debate on such statement at the time it is made but each member in whose name the item stands in the list of business may with the permission of the Speaker ask a question;

Provided that names of not more than five members shall be shown in the list of business...."

శ్రీ ఎం. రామకృష్ణారావు (ఖమ్మం) :— అధ్యక్షా, స్త్రీలపై జరుగుతున్నటువంటి రౌడీలు స్త్రీలపై చేస్తున్న దుర్మార్గాల విషయంలో పోలీసులు తీసుకోవలసిన శ్రద్ధ ఇట్లా ఉంది. 22వ తారీకున ఇది జరిగింది. హాస్పటలులో చేర్చబడింది. 30వ తారీకున మేజిస్ట్రేట్ మరణ వాఙ్మూలం తీసుకున్నారు. 31వ తారీకున ఆమె చనిపోయింది. అయితే 31వ తారీకున ఆత్మహత్య అని కేసు పెట్టాలి కదా. అది ఆమె మింగిందా, బలవంతంగా ఎవరైనా మింగించారా అనేది

ఎన్‌క్వయిరీ చేయాలి. ఆత్మహత్య కూడా నేరమే కదా దానికి కూడా కేసు పెట్టవచ్చు. ముందుగా విచారణ కాలేదు. కాబట్టి పోలీసుల యొక్క ఈ అశ్రద్ధను గురించి పోలీసు మంత్రిగారి దృష్టికి తీసుకువస్తున్నాను. ఈ విషయంలో తనకు సంబంధం ఉందని ఒకరు యాంటిసిపేటరీ బెయిలు తీసుకున్నాడు. యాంటిసిపేటరీ బెయిలు తీసుకున్నాడు అంటే సంబంధం ఉన్నట్టే కదా. బెయిలు తీసుకున్నాడు, తనమీదకు ఏమైనా వస్తుందేమో అనే అనుమానంతో. దీనిని బట్టి ఆమె ఏవిధంగా టీజ్ చేయబడింది ఆమె భర్త ఏ విధంగా టీజ్ చేయబడ్డాడు అనేది తెలుస్తూనే ఉంది. ఆఫీసర్లపైన ఒత్తిడులు పడకుండా మంత్రిగారు దీనిపైన చర్య తీసుకోవాలని మనవి చేస్తున్నాను.

11-10 a.m. శ్రీ బి. హనుమంతు :—ఇపుడు మంత్రిగారు చదివిన స్టేటుమెంటు ప్రకారం ఆమెను ఆ రకంగా వేధిస్తూ ఉంటే అనేక పట్టణాలలో మహిళలు ఊరేగింపులు జరిపి అనేక రకాల గోల చేసినపుడు రౌడీలు మహిళలను హింసిస్తున్నపుడు యీ పోలీసు ఆఫీసర్లు ఆ రౌడీలను అరెస్టు చేయుడంలేదు. ఇప్పుడు జరిగిన సంఘటనలో ఆమె భర్తను మీరు ఆమెను మా దగ్గరకు పంపడానికి ఒప్పుకోకపోతే మిమ్మల్ని కాల్వలో పడేస్తామని' కూడా బెదరించడం జరిగింది. అటువంటి పరిస్థితులలో భర్త కూడా తనను రక్షించలేడనే భయంతో ఆమె ఆ రకంగా విషము త్రాగడం జరిగింది. ఎనిమిది మంది గూండాలతో ఆ విధంగా భర్తను బెదిరించినట్లు ఖచ్చితంగా నిరూపణ జరిగినపుడు యీ పోలీసు డిపార్టుమెంటు వారు వారందరికి సెక్షను 302 క్రింద మరణ శిక్ష వేయాలని కోరుతున్నాను.

(ఇంటరప్షన్స్)

శ్రీ వసంత నాగేశ్వరరావు :—అక్కడ ఉన్న పరిస్థితులబట్టి 306 సెక్షను క్రింద కేసు పెట్టడం జరిగింది. కాని యాన్‌టిసిపేటరీ బెయిలు తీసుకొని మునిసిపల్ కౌన్సిలర్ బయటకు వచ్చారు. పోతే సభ్యులు వెంకటేశ్వరరావు గారు అడిగిన పుత్తనూరులో పనిచేస్తున్న రెవెన్యూ మండలంలో ఉన్న సలీమ్ విషయంలో అతను గవర్నమెంటు ఉద్యోగి కాబట్టి సూపరింటెండెంట్ ఆఫ్ పోలీసు కలక్టరు గారికి లెటరు వ్రాసారు. ఇపుడు అతనిని సస్పెండు చేయడం జరిగింది. ప్రభుత్వ పరంగా తీసుకోవలసిన చర్యలన్నీ తీసుకొని నిందితులను తప్పకుండా అరెస్టు చేస్తాము. ఇందులో ఎవరి వత్తిడులకు లొంగే ప్రసక్తి లేదు. నిందితులను అరెస్టుచేసి పోలీసు డిపార్టుమెంటు వారు సక్రమంగానే తమ కార్యాన్ని నిర్వర్తిస్తున్నారు.

శ్రీ బి. వెంకటేశ్వరరావు :—ఈ నిమ్మల శంకర్ మీదనే మరొక రెండు కేసులు ఉన్నాయి. చెల్లెల్ని వ్యభిచార వృత్తిలోకి దింపాలని ప్రయత్నం చేసి బలవంతము చేస్తే ఇదివరకు కేసు పెట్టడం జరిగింది. ఆ కేసు కూడా యీ కేసుతో పర్యాప్తు చేయిస్తున్నారా ?

శ్రీ వసంత నాగేశ్వరరావు :—ఈ నిమ్మల శంకర్ అనే అతను ఒక రౌడీ. ఆ విషయం ఖమ్మం టౌన్‌లో ఉన్నవారందరికీ కూడా తెలుసు. ఈయన రౌడీ అని ఖమ్మం రైల్వే స్టేషన్‌లో ఫోటోతో కూడా ప్రజలకు తెలియపరచడానికి ప్రకటన చేయబడింది.

శ్రీ కుడిపూడి ప్రభాకరరావు :—నేను మాట్లాడినది ప్రిజుడిస్‌గా అధ్యక్షులవారు తీసుకోకూడదు. నేను ఎపుడూ అధ్యక్ష స్థానానికి గౌరవం యిస్తాను. ఇపుడు హోమ్ మంత్రిగారు కూడా నన్ను అర్థం చేసుకోవాలి. ఈ కాల్ ఎటెన్‌షన్ ఏమిటో కేసు ఏమిటో నాకేమీ తెలియదు. కాని మంత్రిగారు మాట్లాడినపుడు "కాంగ్రెసు పార్టీ కౌన్సిలర్" అని అన్నారు. మంత్రిగారు ఒక రాజకీయ పార్టీ పేరును యిక్కడ చెప్పవలసిన పని లేదు. దుర్మార్గులు ఎవరైనా. వారు చేసిన పనులను ఖండించవలసిందే. ఏ పార్టీవారు అయినా దుర్మార్గం చేసినపుడు అందరూ ఒకటే, కాబట్టి మంత్రిగారు మాట్లాడిన "కాంగ్రెసు పార్టీ కౌన్సిలర్" అనే పదాన్ని దయచేసి అధ్యక్షులవారు ప్రొసీడింగ్స్ నుంచి ఎక్స్‌పంజ్ చేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ వసంత నాగేశ్వరరావు :—ఆయన కాంగ్రెసు పార్టీ సభ్యుడు. ఆయన కాంగ్రెసు పార్టీలోని పెద్ద మనుషులను సన్మానించినపుడు కన్వీనర్‌గా కన్‌వీనింగ్ కమిటీలలో మెంబరుగా కూడా ఉన్నారు.

శ్రీ కుడిపూడి ప్రభాకరరావు :—నేను చెప్పేది ఏమిటంటే కాంగ్రెసు పార్టీకి సంబంధించిన మునిసిపల్ కౌన్సిలర్ అనే మాటను ఎక్స్‌పంజ్ చేయాలని కోరుతున్నాను.

( జవాబు లేదు )

శ్రీ కె. బాపిరాజు (కైకలూరు) :—నేను యీ కేసు మెరిట్స్, డీమెరిట్స్‌లోకి పోవడం లేదు. కాని హోంశాఖామాత్యులు సమాధానం చెప్పినపుడు కాంగ్రెసు సభ్యుడు అనే పదం వాడనవసరంలేదు. తరువాత హోం శాఖా మంత్రిగారికి అనేకరకాల బాధలు ఉన్నా వారు ఎక్స్‌యిట్ కాకుండా ఉండాలి. ఒకవేళ ఎవరైనా సభ్యులు ఆయనను ప్రొవోక్ చేసినా ఆయన ప్రొవోక్ కాకుండా ఉంటే యీ సభయొక్క విలువను పెంచినవారు అవుతారు. కాబట్టి మంత్రిగారికి యికముందు ఎక్సయిట్ కాకూడదనే లోచన ఉందా ?

శ్రీ వసంత నాగేశ్వరరావు : —ఖమ్మం అంటే నాకు బాగా తెలుసు. వాస్తవంగా ఆ పట్టణంలో ఒక యువతి ఆత్మహత్య చేసుకునే పరిస్థితిని యీ గూండాలు రౌడీయిజమ్‌తో ప్రవర్తించడంవల్ల జరిగినందనే ఆవేశంతో నేను ఆ విధంగా మాట్లాడవలసివచ్చింది. ఆమె వ్రాసిన వాంగ్మూలంలో "నేను బ్రతికి ఉండి లాభంలేదని, నాకు రక్షణ యిచ్చేవారు లేరని అందువల్ల ఆత్మహత్య చేసుకుంటున్నానని" వ్రాసి చనిపోవడంవల్ల నాకు బాధ కలుగుతున్నది. ఏ పార్టీకి సంబంధించిన వారు అయినా యిటువంటి వాటిని ఖండించాలి.

శ్రీ ఎం. బాగారెడ్డి (జహీరాబాద్) :—అధ్యక్షా, హోమ్ మినిష్టరుగారు యిందులో ఎక్స్‌పయిట్ కావలసిన అవసరం లేదు ఎందుకంటే యిటువంటి సంఘటనలు రోజూ రాష్ట్రంలో జరుగుతూనే ఉంటాయి వాస్తవాలు యిక్కడ సభ్యులు చెప్పినప్పుడు వారు ఎక్స్‌పయిట్‌మెంటుతో మాట్లాడితే ఆయన ప్రమాదానికి గురి అవుతారని అనుకుంటున్నాను.

శ్రీ వసంత నాగేశ్వరరావు :—గౌరవ ప్రతిపక్ష నాయకులంటే నాకు గౌరవం ఉంది. ఆవేదనతో బాధతో నేను ఆ విధంగా ఎక్సయిటుమెంటుగా అనవచ్చింది.

శ్రీ కుడిపూడి ప్రభాకరరావు : – నేను చెప్పిన "కాంగ్రెసు మునిసిపల్ కౌన్సిలర్" అనే మాటను ఎక్స్‌పంజ్ చేయాలని కోరుతున్నారు.

## PAPERS LAID ON THE TABLE

Mr. Speaker:--All tha Papers are deemed to have been laid. on the Table of the House.

Copy of:-

1. G.O. Ms. No. 1220, Revenue Department dated 29-10-1985
2. 23rd Annual Report of the A.P. Small Scale Industrial Development Corporation Limited for the year 1983-84.
3. Amendment issued to the A.P. Foreign Liquor and Indian Liquor Rules, 1970 issued in G.O. Ms. No. 1086, Revenue (E) Department, dt. 25-9-1985.
4. Amendment issued to the Andhra Pradesh Drift Wood Rules, 1975 issued in G.O. Ms. No. 412, F and R.D. (For.III) Department dated 25-10-1985.
5. Amendment to the A.P. Forest Produce Transit Rules, 1970 issued in G.O. Ms. No. 449, (For. III) Dated 25-11-1985.

## GOVERNMENT BILLS

The Andhra Pradesh Entertainments Tax (Amendment) Bill, 1986.

Minister for Commerical Taxes (Sri P. Ashoka Gajapathi Raju):- Mr Speaker, I beg to move:

"That leave be granted to introduce the Andhra Pradesh Entertainments Tax (Amendment) Bill, 1986."

Mr. Speaker:—Motion moved.

The question is :

"That leave be granted to introduce the Andhra Pradesh Entertainments Tax (Amendment) Bill, 1986 be granted".

(Pause)

**The motion was adopted and the Bill was introduced.**

## Annual Financial Statement (Budget) For 1986-87 (General Discussion)

శ్రీ సి.హెచ్. రాజేశ్వరరావు:— అధ్యక్షా, ఈనాడు బడ్జెట్ పై చర్చ జరుగుతున్నది. బడ్జెట్ పై చర్చ అంటే సంవత్సర కాలానికి బడ్జెట్ కార్యక్రమాలను రూపొందించి ప్రజలలో ప్రజాస్వామ్య చైతన్యాన్ని కలిగించి ఆర్థికాభివృద్ధి కార్యక్రమాలద్వారా రాష్ట్రం ప్రగతిని సాధించేటటువంటి సందర్భంగా చర్చిస్తున్నాం తప్ప ఇంకొకటి కాదు. దీనిలో మంత్రులు, ప్రభుత్వ సిబ్బంది, శాసన సభ్యులుగా మేమూ మా పాత్రను నిర్వహిస్తున్నాం. ఈరోజు వేడి వేడిగా చర్చిస్తున్నాం ఈనాడు రాష్ట్రంలోని ప్రజలు బడ్జెట్ గురించీ, ప్రభుత్వం పని తీరు గురించీ, ప్రభుత్వ విధానాలగురించీ ఎట్లా భావిస్తున్నారో అదే మనకు గీటురాయి. ఇక్కడ వారం రోజుల క్రితం రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్‌ను ప్రవేశపెట్టింది, అట్లాగే కేంద్ర ప్రభుత్వం బడ్జెట్‌ను ప్రవేశపెట్టి నాలుగు రోజులయింది. బడ్జెట్ ప్రవేశపెట్టింది ఏ పార్టీ ప్రభుత్వమయినా కావచ్చు, కేంద్రంలో కాంగ్రెసు-ఐ పార్టీ వుండవచ్చు, రాష్ట్రంలో తెలుగుదేశంపార్టీ ప్రభుత్వం ఉండవచ్చు. కాని ఈ బడ్జెట్ ప్రభావం సామాన్యమైన కష్టజీవిపై ఏ విధంగా వుందో ఒక్కసారి పరిశీలిస్తే-పన్నులు, ద్రవ్యోల్బణం, రూపాయి విలువ తగ్గడం-వీటన్నిటి ప్రభావం వల్ల మా కష్టాలు తెలుసుకొనేది ఎవరు, మా సమస్యలను పరిష్కరించేది ఎవరు అనే పద్ధతిలో ప్రజలు వ్యతిరేకిస్తున్నారు, ఖండిస్తున్నారు లేదా దీనితో మాకు ఏమీ పనిలేదు, ఏదో ప్రభుత్వం, మంత్రులు, శాసన సభ్యులు చేసుకొంటున్నారు. మా కష్టాలను తొలగించే నాథుడు లేడు అనే పద్ధతిలో నిర్లిప్తంగా ఉండిపోతున్నారు. ఏమైనప్పటికీ పార్లమెంటరీ డెమొక్రసీలో సంవత్సరానికి ఒకమారు ఆదాయం, వ్యయం లెక్కలు చూసుకోకతప్పదు కాబట్టి బడ్జెట్‌ను ప్రవేశపెడుతున్నారు. ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన దాదాపు నాలుగు వేల కోట్ల రూపాయల బడ్జెట్‌లో 166.50 కోట్ల రూపాయలు లోటు వుండడం పెద్ద సమస్య అని నేను చెప్పదలచుకోలేదు. లోటును భర్తీ చేసుకొనడానికి అనేక మార్గాలు ఉన్నాయి. ఆ మాటకు వస్తే డెవలపింగ్ ఎకానామిలో లోటు బడ్జెట్ సహజమే. అందువల్ల లోటు విషయం గురించి ప్రధానంగా చెప్పకుండా ప్రభుత్వ విధానాలగురించి ఈ సందర్భంగా మీ దృష్టికి తేవడం అవసరంగా నేను భావిస్తున్నాను. రాష్ట్ర ప్రభుత్వ బడ్జెట్ లోటు 166 కోట్ల

(Mr. Deputy Speaker in the Chair)

రూపాయలు అయితే కేంద్ర ప్రభుత్వం 8,650 కోట్ల రూపాయల లోటుతో దాదాపు 60 వేల కోట్ల రూపాయల బడ్జెట్‌ను ప్రవేశపెట్టింది. ఆ లోటును ఎట్లా భర్తీ చేసుకోవాలో మంత్రులకు తెలుసు. మనం చూశాం, బడ్జెట్‌ను ప్రవేశపెట్టడానికి కొద్ది రోజుల ముందే కేంద్ర ప్రభుత్వం పెట్రోలియం ఉత్పత్తుల ఆహార ధాన్యాల ధరలు పెంచి దాదాపు రెండున్నర వేల కోట్ల రూపాయల మేరకు వనరులను సమీకరించుకొంది. రాష్ట్ర ప్రభుత్వం కూడా అలాంటి పద్ధతిలోనే ఆలోచన చేయవచ్చు. కాని మొత్తం మీద ఈ బడ్జెట్‌ల యొక్క ప్రభావం రాష్ట్ర ప్రజలపై, దేశ ప్రజలపై చాలా తీవ్రంగా ఉందనీ, దానివల్ల

ప్రజలు ఆందోళన చెందుతున్నారనే విషయం మాత్రం మీ దృష్టికి తేదలచు కొన్నాను. మన రాష్ట్ర ఆర్థిక పరిస్థితి చూద్దాం. ఇక్కడ అంకెలు ప్రధానం కాదు. కాని రోజు రోజుకూ పెరిగిపోయిన లోటువల్ల అప్పులకూ గురి అవుతూ దాదాపు 3,500 రూపాయల అప్పు అయి ప్రతి సంవత్సరం రెండు వందల కోట్ల రూపాయల వడ్డీ చెల్లించవలసిన పరిస్థితిలో ఉన్నాం. రాష్ట్ర బడ్జెట్‌ను కేంద్ర బడ్జెట్‌తో విడదీసి చూడడానికి వీలులేదు. మనది నాలుగు వేల కోట్ల రూపాయల బడ్జెట్ అయితే కేంద్ర ప్రభుత్వానిది 50 వేల కోట్ల రూపాయల బడ్జెట్. మనది కేవలం రాష్ట్రానికి సంబంధించినది అయితే కేంద్ర ప్రభుత్వానిది మొత్తం దేశానికి సంబంధించిన బడ్జెటు. వాళ్ళకు అనేక వనరులు ఉన్నాయి. మన బడ్జెటును కేంద్ర బడ్జెటుతో విడదీయడానికి వీలులేదు కాబట్టి కేంద్ర ప్రభుత్వ విధానాలవల్ల కలిగే దుష్ఫలితాలను తప్పించుకొని మన బడ్జెట్ ద్వారా స్వతంత్రమైన ఆర్థిక సిద్ధాంతాన్ని రూపొందించుకొనే సమస్యలేనే లేదు. రాష్ట్రంలోనూ, కేంద్రంలోనూ ఉన్న ప్రభుత్వాలు వేరు వేరు పార్టీలవి అయితే కావచ్చు, వాటి విధానాలు వేరు కావచ్చు కాని ఆచరణలో మాత్రం రెండు బడ్జెటుల యొక్క సమిష్టి ప్రభావం ప్రజలపై పడుతుంది ఈ రెండు బడ్జెటులను చూస్తే రాష్ట్రంలోగానీ, దేశంలోగానీ ప్రగతితో కూడిన ప్రణాళికాబద్ధమైన ఆర్థికాభి వృద్ధిని క్రమంగా సాధించుకొనే పద్ధతి కనపడడంలేదు. విలక్షణమైన సాంఘిక సంక్షేమాన్ని సాధించే ఉద్దేశంతో రాష్ట్ర బడ్జెటును రూపొందించామని ఆర్థికశాఖా మంత్రిగారు చెప్పారు. మామూలు సాంఘిక సంక్షేమం కాదు, విలక్షణ మయిన సాంఘిక సంక్షేమాన్ని సాధిస్తామనిచెప్పారు. అట్లాగే కేంద్ర ప్రభుత్వం వారు చెప్పింది గ్రోత్ విత్ సోషియల్ జస్టిస్ అని. అంటే సాంఘికాభివృద్ధినీ, సాంఘిక న్యాయాన్నీ సాధించుకొంటూ పోతున్నామని అన్నారు. మాటలలో తేడా ఉండవచ్చుకాని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వారు చెప్పింది ఒకటే, అయితే దానిని ఎంతవరకుసాధించారు? నేను బడ్జెటు యొక్క ఫిలాసఫీలోకి పోదలచుకొన్నాను. రాష్ట్ర బడ్జెటుగానీ, కేంద్ర బడ్జెటు గానీ పెట్టుబడిదారి చక్రబంధం నుంచి విడిపోవడం లేదు. ఉభయులు కూడా పెట్టుబడిదారీ వ్యవస్థనే పోషించి కొనసాగిస్తున్నారు. ఇప్పటిలో పెట్టుబడిదారీ విధానాన్ని సంపూర్ణంగా వదలిపెట్టి సోషలిజం వైపు పోతారని, పోగలుగుతారని కూడా నేను చెప్పడంలేదు. ప్రజల కనీసవసరాలను దృష్టిలో పెట్టుకోకుండా ప్రజలపై పన్నులు వేసి, డబ్బు సేకరించి టెక్నాలజీ విషయంలో అమెరికా, తదితర పాశ్చాత్య దేశాలతో పోటీ పడదామని ఆలోచించే బడ్జెట్ ద్వారా ప్రజల సమస్యలు పరిష్కారం కావు. 1960వ సంవత్సరం నాటితో పోల్చు కొంటే మొన్న కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ ప్రతిపాదించేనాటికి రూపాయి విలువ 11 పైసలకు పడిపోయింది. మరునాటికి మరి కొంత తగ్గిపోయి 1960 వ సంవత్సరంతో పోల్చుకుంటే నేడు రూపాయి విలువ 9 పైసలకు తగ్గిపోయింది. ఈ పనికిరాని రూపాయిని పెట్టుకుని మనం బడ్జెటును తయారు చేసుకొంటున్నాం, వందల కోట్లు అంటున్నాం, వేల కోట్లు అంటున్నాం, ఏమి కోట్లో ఎవరికి అర్థం కావడం లేదు. బడ్జెట్‌పై ఏదో చర్చించాలి కాబట్టి చర్చిస్తున్నాం తప్ప

నిజానికి ఆర్థిక వ్యవస్థ తల్లక్రిందులైపోయి అస్తవ్యస్తంగా తయారైందని మనవి చేస్తున్నాను. 1970–71వ సంవత్సరపు అంచనాలను బట్టి గత కొద్ది సంవత్సరాలుగా మన రాష్ట్రీ ఆదాయం ఏ విధంగా పెరిగిందో చెపుతాను. దాని ప్రకారం రాష్ట్రీ ఆదాయం 1980–81లో 3,432.012 కోట్ల రూపాయలు ఉంటే 1981–82లో 3,900.702 కోట్లు, 1982–83లో 3,875.10 కోట్లు ఉంది. 1983–84లో 4,200.64 కోట్లు ఉంటే 1984–85వ సంవత్సరం వచ్చేసరికి 3,991.084 కోట్లకు వచ్చింది. అంటే ఏమిటి? ఎక్కడికి పోయాం? 1980–81లో 3,432 కోట్ల రూపాయలు ఉంటే 1984–85 నాటికి మాత్రీ 3,991 కోట్ల రూపాయల ఆదాయమే వచ్చిందనే పరిస్థితికి వచ్చాం. వ్యవసాయాభివృద్ధి, పారిశ్రామికాభివృద్ధి జరుగుతున్న రాష్ట్రంలో ఎగుమతి, దిగుమతి వ్యాపారం జరుగుతున్న రాష్ట్రంలో 5,6 సంవత్సరాల సుదీర్ఘ కాలం అనంతరం కూడా కేవలం కొన్ని వందల కోట్ల రూపాయల ఆదాయాన్ని మాత్రమే పెంచుకోగలిగాం. జనాభా పెరిగింది, దానితోపాటు శ్రమ చేసే శ్రామికుల సంఖ్య పెరిగింది. పారిశ్రామిక సంపద పెరిగింది. వ్యవసాయ సంపద పెరిగింది, దీనివల్ల ఆదాయం పెరిగింది అంటున్నాం. కాని ఎంత పెరిగింది? 5 సంవత్సరాల కాలంలో 5 వందల కోట్ల రూపాయలకు మించి ఆదాయం పెంచుకోగలగలేదు. ఏమిటి ఈ వైఫల్యం? పరిశ్రమలు ఉన్నాయి, వ్యవసాయం ఉంది, అనేక రకాలైన వనరులు ఉన్నాయి. అలాంటప్పుడు ఇంత పెద్ద ప్రభుత్వ యంత్రాంగం ఉండి కూడా రాష్ట్రం యొక్క ఆర్థిక స్థోమతను పెంచుకొని రాష్ట్రీ అభివృద్ధికి ప్రయత్నాలు చేయవలసిన గురుతర బాధ్యతను గుర్తించాలనే ఆలోచనే వీళ్లకు లేకుండాపోయింది. ప్రభుత్వం అంటే పని నడవడం, పరిపాలన సాగడం, ప్రగతిని సాధించడం. కాని దశాబ్దాలు గడుస్తున్నా సాంఘిక ప్రగతిని సాధించడం లేదు, అనుకున్న దిశలో సాంఘిక న్యాయం సాగడడం లేదు. అందువల్లనే 1970–71 లెక్కల ప్రకారం గత 5 సంవత్సరాలుగా మన ఆదాయం 4 1/2, 5 వందల కోట్ల రూపాయలకు మించి పెరగ లేదు. దీనిని బట్టి మనం ఎంత వెనక్కి పోతున్నామో ఒకసారి ఆలోచించండి. ఇది రిటార్డెడ్ ప్రోగ్రెస్ తప్ప ప్రజల అవసరాలను తీర్చడానికి, రోజు రోజుకూ పెరిగిపోతున్న దారిద్ర్య సమస్యను పరిష్కరించడానికి ఏ మాత్రం సరిపోని విధంగా ఉంది. దీని గురించి తీవ్రంగా ఆలోచిస్తే తప్ప ఈ రాష్ట్రం ఒక అడుగుకూడా ముందుకు పోదు. ఇది స్టేటస్‌కో బడ్జెట్, అంటే యథాతథ పరిస్థితిని తెలియజెప్పే బడ్జెట్. ఎన్నో తియ్యని మాటలు చెప్పారు. తెలుగు భాషలో ఉన్న తీపిదనాన్ని ఎంత విస్తరించి చెప్పినా వాస్తవ జీవితంలో ఇది కఠోరంగా ఉంది, చేదుగా ఉంది, బాధాకరంగా ఉందని మనవి చేస్తున్నాను. పర్ కేపిటా ఇన్‌కం లెక్కలు తీసుకొంటే 1970–71లో 647 రూపాయలు, ఉంటే, 1981–82లో 781 రూపాయలు, 1982–83లో 710 రూపాయలు, 1983–84లో 743 రూపాయలు, 1984–85లో 691 రూపాయలు ఉంది. 1986–87లో పర్ కేపిటా ఇన్‌కం 660, 670 రూపాయల కంటే మించి ఉండదు.

ఏమిటి ఈ రు. 600, రు. 700 సంవత్సరాదాయం? 12 మాసాలకు 600 11-30 a.m. రూపాయలు ఆదాయమా? సంవత్సరానికి 12 మాసాలు అయితే నెలకు 50 రూపాయలు ఆదాయం లేదు. సంవత్సరాదాయం కూడా ఆల్ ఇండియా స్థాయిలో తీసుకుంటారు. ఆల్ ఇండియాలో తక్కువ ఉంది అంటారు. ఆల్ ఇండియా అంటే, మధ్యప్రదేశ్, ఉత్తర ప్రదేశ్, అస్సాం, లాంటి ప్రాంతాలలో గిరిజన తదితర వెనుకబడిన తనాన్ని దృష్టిలో పెట్టుకుని బాగున్నామనుకుంటే, ఇది ఆత్మ సంతృప్తి చేసుకునే పరిస్థితి. ఆల్ ఇండియాలో పోల్చుకుంటే ఒక 10 రూపాయలు ఎక్కువ లేదా తక్కువ వుండవచ్చు. కాని, సంవత్సరానికి రు. 700 మనిషికి ఆదాయం అంటే ఇది నిజంగా రాష్ట్రప్రగతిని ప్రతిబింబించదు. ఇది ఆంధ్ర స్థితిని ప్రతిబింబించదు. అదే కాదు, జనాభా పెరుగుదలను దృష్టిలో పెట్టుకుంటే, నాగరికత పెరుగుదల దృష్టిలో పెట్టుకుంటే, ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకుంటే, యువకుల అవసరాలను దృష్టిలో పెట్టుకుంటే విద్య, వైజ్ఞానికావసరాలు దృష్టిలో పెట్టుకుంటే ఈ ఆదాయాలు తిరోగమనాన్ని సూచిస్తున్నాయి. రోజురోజుకు మన ఆర్థిక విధానంలో స్థానం చేసుకునేటటు వంటి బలహీనతలలో దిగజారడం తప్ప ఇది అభివృద్ధికి సంకేతమని సోపానమని ఎవరైనా చెప్పుకుంటే ఆత్మవంచన తప్ప, బాధ్యతారహితం తప్ప ఇది సరైంది కాదని నేను వినయపూర్వకంగా మనవి చేస్తున్నాను. శాసన సభలో ఏదో ఒక పక్షం నుంచి ప్రతిపక్షం వారు మాట్లాడుతున్నారు అనుకోకుండా తెలుగుదేశం పార్టీ వారైనా, అన్ని పక్షాల వారికి ఈనాడు రాష్ట్రంపట్ల హెచ్చు బాధ్యత వుంది, కాబట్టి, ఒకసారి హృదయపూర్వకంగా, ఆబ్జెక్టివ్‌గా ఆలోచించండి. మనం ఎక్కడ వున్నాం? ఎంత దారిద్ర్యంలో వున్నాం? ఎంత పేదరికంలో వున్నాం? రాష్ట్ర ఆదాయం చితికిపోయి వుంది. దాన్ని దృష్టిలో పెట్టుకుని, ప్రణాళికా ఆచరణ, వనరులు సంపాదించుకొనే బాధ్యతను దృష్టిలో పెట్టుకుని ముందడుగు వేయాల్సిన అవసరం వుందని నేను గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను. కన్స్యూమర్ ప్రైసెస్ 1960–61 లో రు. 100 వున్నట్లయితే సామాన్య ప్రజలు వాడుకునే 14 వస్తువుల ధరలు ఎంతవరకు పెరిగింది అని లెక్క చూసుకుంటే, 1980–81 లో రు 406 కు 1981–82 లో 460, 1982–83 లో 489, 1983–84 లో 545, 1984–85 లో 588 కు పెరిగింది. 1985–86 సంవత్సరంలో 600 లకు వస్తుంది. ఈ విధంగా 600 రెట్లు పెరిగింది. 25 సంవత్సరాల కాలంలో 600 పర్సెంటు పెరిగింది. ఇలా పెరిగితే మనం ఎక్కడ వున్నాం? రు. 50 తలసరి ఆదాయం క్రింద వున్నాం, ఇది రాష్ట్ర ప్రగతా అని అడుగుతున్నాను. ఇది విలక్షణమైన ప్రగతి అంటారా? రాజీవ్ గాంధీ సోషల్ జస్టిస్‌కు అనుకూలంగా వున్నారంటారా? సంతుణమైన, సంపూర్ణమైన పరిశుద్ధమైన ప్రజాభివృద్ధి సంక్షేమం ఉరకలు పరుగులతో కొనసాగుతుందని ఎన్. టి. రామారావు గారు తెలుగు భాషలో అందచందాలతో చెప్పే విషయాలను విని ప్రజలు తలలు ఊపవచ్చు బహిరంగ సభలలో బాగా వుందని, బెషుగ్గా వుందని అనవచ్చు కాని గౌరవ సభ్యుడుగా సమస్యలను అర్థం చేసుకుని, ఆర్థిక

విధానంలో లోటుపాట్లను పరిశీలించే విధానం ఎక్కడ వున్నదని అడుగుతున్నాను. ఎలా ఖర్చుచేయాలి ? గురుతర బాధ్యత గలవారు కూడా ఇదే విధంగా చప్పట్లు కొట్టడం, తలలూపడం కొనసాగిస్తే రాష్ట్రాన్ని, దేశాన్ని అన్యాయం చేసిన వారవుతారు. మరొకసారి ఆలోచించండి ? మనం ఇంకా ఇబ్బందిలో వున్నాం. ఎన్నో సమస్యలను ఎదుర్కొంటున్నాము. దానికి కారణం ఏమిటి ? పరిష్కారం చేయవలసిన బాధ్యత ఏమిటో ఒకసారి నేను మీ దృష్టికి తెచ్చుకున్నాను. ఎందుకు ఇటూ సాగుతుంది ? నేను 25, 30 సంవత్సరాల రాజకీయాలలోకి పోవడం అవసరం. ఎవరిని కూడా నేను ఖండించడం లేదు. విధానాలను మాత్రం ఖండించకపోతే నేను ఇక్కడ తిన్న భోజనానికి న్యాయం కాదు. ఈ రాష్ట్రంలో ఈ దేశంలో 38 సంవత్సరాల నుంచి పరిపాలించిన అధికార పార్టీ సంపూర్ణంగా పెట్టుబడిదారీ విధానాన్ని అనుసరించారు. అత్యంత సులభంగా, చురుకుగా, డబ్బులు సంపాదించుకుని బొజ్జలు పెంచుకుని, మిద్దెలు, మేడలు కట్టుకుని, బాగా లక్షలు సంపాదించి పైకి రావాలనేటటువంటి పద్ధతిలో పెట్టుబడిదారులు వున్నారు. దేశాన్ని అభివృద్ధి చేసుకుంటూ బ్రతకడం కాదు, అందరి కొంపలు ముంచి ప్రత్యేకించి పేదవారి కొంపలు ముంచి సులభంగా డబ్బు సంపాదించుకునే టటువంటి ఈ బడుగు దేశంలో ఉద్భవించిన పెట్టుబడిదారి విధానం ఇది. పూర్వం 400 ఏళ్ల క్రింద మొట్టమొదట యూరప్‌లో పెట్టుబడిదారీ విధానం వచ్చినప్పుడు పేదలను సమీకరించి, సమైక్యపరచి, భూస్వామ్యము మీద దాడి చేసి, భూములను పంచి, పేదవారికి ఉద్యోగాలు ఇచ్చి అభివృద్ధి పంథాను ఆ పెట్టుబడిదారి విధానంలో చేపట్టడం జరిగింది. అది ముదిరి ముసలిదైపోయి, ఈనాడు పనికి రాకుండా వుంది ప్రపంచం అంతా ఛీ, ఛీ అంటూంటే, మళ్లీ బ్రతికి బట్ట కట్ట డానికి అడ్డదారులు తొక్కుతున్నారు. డబ్బు సంపాదించుకోవడం కన్నా తప్ప దేశ సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకోవడం లేదు. అలాంటి పరిపాలన 35, 38 ఏళ్ల నుంచి సాగుతోంది. అటువంటి పరిపాలనతో విసిగెత్తి, వేసారి ప్రజలు అక్కడ ఒక పార్టీ ఇక్కడ ఒక పార్టీని మారుస్తున్నారు. అటువంటి మార్పులు చేర్పుల్లో తెలుగుదేశం వారు కూడా ఒక భాగమే. మిమ్మల్ని తీసుకువచ్చారు ప్రజలు. 38 సంవత్సరాలలో జరిగిన అకృత్యాలు, ఆర్థిక అక్రమణలు, దోపిడీ విధానాలు అవి అన్నీ కూడా మీరు రావడానికి కారణాలని తెలుసుకోవలసి వుంటుంది. మేము వచ్చిన తరువాత వాటికి పూత పూస్తాము, కొత్త ఇంటికి కలరింగ్ చేస్తాము, పేయింటింగ్ చేస్తాము అందచందాలు చేకూర్చుకుంటాము అప్పుడు మా ఇల్లు బాగా వుంది అని అనుకుంటే ఇది పెద్ద మోసమే అవుతుంది. మీరు ఆ సమస్యల పరిష్కారం చేస్తున్నారా ? ఆ భూస్వామ్య విధానాన్ని తొలగించడానికి ప్రయత్నం చేశారా? కాంగ్రెసు వారు 1975లో ప్రవేశపెట్టి, ఆమోదించిన భూసంస్కరణల చట్టాన్ని అమలు చేసి 2, 3 లక్షల ఎకరాలు పంచిన దానికంటే ఎక్కువగా ఏమైనా పంచారా? 5 లక్షల ఎకరాలు ఇప్పటికే కోర్టుల్లో మూలిగి వున్నాయి. 5 లక్షల ఎకరాలు కోర్టు నుంచి తప్పించుకుని ప్రైవేటుగా దాచుకుంటున్నారు. 10 లక్షల ఎకరాల భూమిని, 3 లక్షల ఎకరాల భూమిని దేవాదాయ ధర్మాదాయ భూములను ఈ భూసంస్కరణల ద్వారా 12, 13 లక్షల

ఎకరాలను ఈ రాష్ట్రంలో పంపకం చేయవచ్చు. అందుకు వనరులు కావాలా? డబ్బులు కావాలా? టెక్నీషన్స్ కావాలా? అని సర్వ అధికారాలు మీకున్నాయి. కానీ సాంఘిక సంక్షేమాన్ని కోరేటటువంటి, సలక్షణమైన, విలక్షణమైన పథకాలు బడ్జెట్‌లో ఎందుకు చేయడం లేదు. పేద వారి కుటుంబంలో పుట్టిన ముఖ్యమంత్రిగారికి ఎందుకు ఈ బాధ్యత లేదు. వారి అభిప్రాయాన్ని అడ్డుకునే వారు ఎవరు? వారికి అడ్డు వచ్చిన ఇబ్బందేమిటంటే, రాజ్యాంగ విధానం మాత్రమే. ఈ నాటికి కూడా ప్రభుత్వం దాని గురించి ఒక నిర్దిష్టమైన, బాధ్యతాయుతమైన విధానాన్ని తీసుకోవడం లేదు. పైగా, దానికి బదులుగా ఏమి చెప్పుతున్నారంటే రెండు రూపాయలకు కేజీ బియ్యం లాంటి సంక్షేమ పథకాలు చేపడుతున్నామన్నారు. నేను రెండు రూపాయలకు కేజీ బియ్యానికి వ్యతిరేకిని కానే కాదు. అనేక సార్లు చెప్పాను. ఇటువంటి సంక్షేమ కార్యక్రమాలు అంటే రెండు రూపాయలు కేజీ బియ్యం ఇవ్వండి, రు. 5 లకు చీర ఇవ్వండి, రు. 5 లకు ధోవతి యివ్వండి, ఇచ్చినా సరిపోవడం లేదు గోల చేస్తున్నారు రెట్టింపు చేయండి. అంటే, 400 కోట్ల రూపాయిలు సబ్సిడీ బియ్యానికి, రు. 200 కోట్లు సబ్సిడీ చీరలకు, ధోవతలకు కేటాయించి ఈ విధంగా దారిద్ర్యాన్ని తొలగించే పద్ధతి శాస్త్రీయమైనది అని సోదర సోదరులకు మనవి చేస్తున్నాను. ఇది శాస్త్రీయమైంది ఏదో యాదృచ్ఛికంగా వచ్చి దనుకోవడం లేదు. ప్రపంచ ప్రజానీకాన్ని దోపిడీ చేసేటటువంటి బహుళ జాతి సంస్థలు వాటికి నాయకత్వం వహిస్తున్న అమెరికన్ సామ్రాజ్యవాదులు వారు రచించిన పుస్తకాలు, వారు ఇచ్చిన రిపోర్టులలో పదేపదే చెప్తున్నారు. ప్రపంచ బ్యాంకు ద్వారా, ఇంటర్‌నేషనల్ మానిటరీ ఫండు వారి రిపోర్టులో చెప్పుతున్నారు. దక్షిణాసియాలో, లాటిన్ అమెరికన్‌లలో దారిద్ర్యం బ్రహ్మాండంగా పెరుగుతూవుంది. దారిద్ర్యాన్ని ఇంకా బాగా పెంచి, పోషించి బ్రహ్మాండంగా చేసి పిమ్మట పరిస్థితి వచ్చేటట్లు చేసి, ఆర్థిక రాజకీయ సంక్షోభాలను సృష్టించి అప్పుడు రెండు రూపాయలకు కిలో బియ్యం ద్వారా, మూడు రూపాయల చీర ద్వారా పరిష్కారం చేసి పేదరికలో ఊరట కలిగించి, తాత్కాలికమైన సంతృప్తిని కలిగించి రాజకీయంగా పరిపాలన చేసుకోవచ్చును అని ఆ రిపోర్టులో వుంది.

11-40 a.m. అది వారు చూపిస్తున్నటువంటి ప్రిస్క్రిప్షన్ మన జబ్బులకు. మన జబ్బులను నయము చేయడానికి ప్రపంచ విద్రోహులు, సామ్రాజ్యవాదులు ప్రపంచానికి చూపిస్తున్నటువంటి మార్గము. అదే మార్గాన్ని తెలిసో, తెలియకో మీరు అనుసరించి వ్యవస్థాపూర్వకమైన మార్పులు చేయకుండా సవతితల్లి ప్రేమ చూపించి ఆహార ధాన్యాల టోకు వ్యాపారం జాతీయము చేయడానికి నిరాకరించి, భూసంస్కరణలు చేయడానికి ఇష్టము లేకుండా ఇప్పటికి వాగ్దానాలు, గంభీరోపన్యాసాలు చేస్తూ దాటవేస్తూ ఉంటే మరి ఏమి చేస్తారు? ఇంక ఏమీ చేయలేరు. మెస్మరిజం (నాకు ఎకనామిక్స్ అండ్ పాలిటిక్స్-రియల్ మెటీరియల్ ఫాక్ట్). ఎవరు చేయాలి? దొంగలను పట్టుకోవాలి. మీరు ఎన్ని ఉపన్యాసాలు చెప్పినా గంభీరోపన్యాసాలు చేసినా సమస్య పరిష్కారం కాదు. 38 సంవత్సరాలు

యథాతథంగా కొనసాగుతున్న మార్గానికి మూలమలుపు, మౌలికమైన మార్పు అవసరం బహుశా నేను, అలాగే ప్రతిపక్షాలకు చెందిన అనేకమంది మిత్రులు ఆశించాము; మీరు చారిత్రాత్మకంగా ఒక శక్తిగా వచ్చారు. రామారావుగారు కూడా అనుకొని ఉండరు సినిమా తెర నుంచి బయటకు వచ్చి రాజకీయముగా ముఖ్యమంత్రి అవుతానని. కాలక్రమంగా వచ్చింది మార్పు. ఆ ధోరణిలో ఒక వ్యక్తికి ఉన్నతమైన అభిప్రాయం వచ్చి, ప్రజాబాహుళ్యం శక్తిసామర్థ్యాలు ఇచ్చి మంచి అధికారానికి తీసుకువస్తే అది సద్వినియోగం చేసుకొని కాలచక్రాన్ని ప్రక్కకు త్రిప్పవచ్చునేమోనని మేము కూడా ఆశ పడ్డాము. ఏమైనా మార్పును తీసుకువస్తారనుకొన్నాము. సంవత్సరం ఆచరణలో రెండుమూడు సంవత్సరాల అనుభవముతో, ఒక సంవత్సరం నిర్దుష్టమైన ఆచరణలో ఋజువు అయిపోయింది - అది కూడా పనికిరాని ఆయుధం, బూజుపట్టిన ఆయుధం, చిలుము పట్టిన ఆయుధం, బాగా చిలుమెక్కిన ఆయుధం- ఏమీ చేయులేదనేది ఒకటి, రెండు, మూడు, నాలుగు అనుభవాల ద్వారా ఋజువయిందనేది చెప్పక తప్పదు. ఆంధ్ర రాష్ట్రములోని ఆర్థిక వనరుల గురించి మంత్రిగారికి మనవి చేయాలి. ఈ వేళ రు. 168 కోట్ల లోటు బడ్జెట్ అంటున్నారు. మరి వనరుల గురించి చెప్పుతున్నాను. విమర్శించడం కాదు, ప్రాక్టికల్‌గా చూపిస్తాను. ఆంధ్ర రాష్ట్రములో బ్రహ్మాండముగా పొగాకు పండుతోంది, ఆంధ్ర రాష్ట్రములో బ్రహ్మాండముగా చెరకు పండుతోంది, అలాగే చక్కెర తయారవుతోంది. ఆంధ్ర రాష్ట్రములో ప్రత్తి బ్రహ్మాండముగా పండిస్తున్నాము. ఒక గ్రామానికి వెళ్లి అడిగితే కోటి రూపాయల ప్రత్తి అమ్ముకున్నామన్నారు, అది కూడా ధరలు పడిపోయిన పరిస్థితిలో. మన రాష్ట్రం నిజముగా సంపన్నమైన రాష్ట్రం. మంచి అవకాశాలు ఉన్నాయి. వ్యవసాయ ప్రధానమైన ఆదాయం మనకు ఉంది. రాష్ట్ర ప్రభుత్వం కేవలం పొగాకు కొనుగోలు టొబాకో బోర్డు దయాదాక్షిణ్యాలకు వదలిపెట్టకుండా రాష్ట్ర ప్రభుత్వమే ఎస్. టి. సి. ద్వారా కొంటే, అలాగే ప్రత్తిని కూడా కొంటే, ధాన్యాన్ని ప్రభుత్వం హోల్‌సేల్ ట్రేడ్ ఆర్గనైజేషన్ పెట్టి తీసుకుంటే ఈనాడు రాష్ట్రానికి రూ 500 కోట్ల నికరాదాయం వస్తుంది. నికర ఆదాయం రాష్ట్ర ప్రభుత్వానికి చేకూరుతుంది. ఈ వ్యాపార పంటల, ఆహార పంటల టోకు వ్యాపారాన్ని జాతీయం చేసి ప్రభుత్వము వర్తకుడుగా మారి అవసరం అయితే రూ. 1000 కోట్లు అప్పు తెచ్చి అయినా, ఏమయినా చేసి మీరు రంగములోకి దిగితే రైతుకు గిట్టుబాటు ధర యిచ్చిన వారు అవుతారు, పరిశ్రమలలో పనిచేసే కార్మికులకు కనీసం వేతనం ఇచ్చిన వారు అవుతారు. రాష్ట్ర ప్రభుత్వానికి నికరంగా రూ. 500 కోట్ల ఆదాయము అదనముగా వస్తుంది. రెండవది ఎస్. టి రూ. 1400 కోట్లు అంటే ఎంత ఎగనామం పెడుతున్నారు? ఆల్ ఇండియా ఎంక్వయిరీ కమిషన్, స్టేట్ కమిషన్ రిపోర్టు ఉంటే 50 శాతం సేల్స్ టాక్స రావలసి ఉన్నది కూడా ఎగనామం పెడుతున్నారు, కోర్టులలో ఉన్నాయి. రాష్ట్రానికి రావడం లేదు. మనము పూనుకొని పనిచేస్తే, కష్టపడి

పనిచేస్తే, ఈ లంచగొండితనం లేకుండా చేసే రూ. 500 కోట్లు సంపాదించుకోవచ్చు. రూ. 700 కోట్లు కూడా ఉండవచ్చు. దీనికి పెట్టుబడి అక్కరలేదు. పెద్ద పెద్ద వనరులు అక్కరలేదు. ఉన్న సిబ్బంది చాలు, ప్రభుత్వానికి ఇష్టం ఉండాలి. ఇష్టముంటే మార్గం ఉండకపోదు. ఈ ప్రభుత్వం ఇటువంటి పనిని సాధించి తీరుతుంది. వ్యవసాయ సంపద వ్యాపారం నుండి రూ. 500 కోట్లు, ఎస్. టి. ఎగనామాన్ని జరగకుండా చేసి లీకేజ్ హోల్స్ ప్లగ్ చేస్తే వచ్చే రూ. 500 కోట్లు మొత్తం రూ. 1000 కోట్లు సంపాదిస్తే అయిదు సంవత్సరాలలో రూ. 5000 కోట్లు సంపాదిస్తే ఈనాడు శ్రీశైలం కుడి కాలువ గాని, ఎడమ కాలువ గాని, లెఫ్ట్ బేంక్ కెనాల్ గాని, శ్రీరాంసాగర్ రెండవ దశ గాని, ఇంకా ఏదైనా గాని ఈ ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వానికి తల ఒగ్గకుండా, కేంద్ర ప్రభుత్వముతో పోరాడి వనరులు సాధించుకుంటూ మన స్వంత వనరుల ఆధారముగా వచ్చే అయిదు సంవత్సరాలలో ఈ నిలిచిపోయిన ప్రాజక్టులను పూర్తి చేయడానికి కావలసిన సంపూర్ణమైన వనరులు మన రాష్ట్ర ప్రజల దగ్గరే ఉన్నాయి. మన రాష్ట్ర ప్రజలు కష్టించి పండించిన సొమ్ము అదే. మనము ఉత్పత్తి చేసిన సొమ్ము అదే దాని నుంచి డబ్బు సంపాదించుకోవాలనే బాధ్యత ప్రభుత్వానికి తప్ప ఎవరికి ఉంటుంది? ప్రభుత్వం బాధ్యతలను గుర్తించకపోతే, ప్రభుత్వం తనకు అవసరమైన కఠిన చర్యలు తీసుకోకపోతే ఇంక ఎవరు తీసుకుంటారు? ఇక ప్రభుత్వం తన సిబ్బందిని గియర్ అప్ చేయకుండా మీ ఇష్టము వచ్చినట్లు కూర్చోండి అంటే ఇలాంటి లాంఛన ప్రాయమైన నామమాత్రమైన ప్రభుత్వాలు అనేకం వచ్చాయి, పోయాయి కాని రాష్ట్ర ప్రజల సమస్యలను మాత్రము పరిష్కారం చేయలేదు. మీరు కూడా వాటిలా ఎనిమిదో, తొమ్మిదో, పదవదో అవుతారు. మేము కూడా వచ్చాము, మళ్లీ పోతున్నాము అని చేయకుండా పోతే ఈ ప్రజలు ఏమనుకుంటారు? మీపైన ఆశలు పెట్టుకున్నారు. మన ఆర్థిక సమస్యలు పరిష్కారం చేస్తారు, మన ప్రాజక్టులు పూర్తి చేస్తారు అనుకుంటూ ఉంటే మొన్న గవర్నరు గారి ప్రసంగము విషయములో చెప్పినది మన ముఖ్యమంత్రిగారికి మనవి చేస్తున్నాను. ఈ ప్రాజక్టులు ఈ వేళ మనము కడితే మన బిడ్డలు కాదు కదా మన మనుమలు కూడా చూడలేరు; అదే రెండు రూపాయలు కేజీ బియ్యము అయితే మన ముందే మంచిగా, హాయిగా భోంచేస్తారు అన్నారు. ఏ విధంగా అన్నా, ఏ సందర్భముగా అన్నా అది వారి ఆలోచనా ధోరణిని, వారి ఆచరణను ప్రతిధ్వనిస్తోంది, ప్రతిబింబిస్తోంది. సాంఘిక సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని సమాజాన్ని మార్చి, సమాజానికి పట్టిన చీడపురుగులను సర్వనాశనము చేస్తారు అనుకుంటే కొత్త పెట్టుబడిదారులు, వ్యాపారస్థులు సులభముగా డబ్బు సంపాదించిన వారు ఈ రాష్ట్రములోనే నాలుగు వేల మంది రు. 5 కోట్లు పేరలల్ ఎకానమీ నడుపుతున్న వారు ఉన్నారు. దేశములో నలభై వేల కోట్ల రూపాయలు బ్లాక్ మనీ నడుపుతున్న వారు, ఆర్థిక విధానాలు నడుపుతున్న వారు వేరే ఉన్నారు. వారు పెట్టుబడిదారులు, కొత్త పెట్టుబడిదారులు ప్రభుత్వాన్ని నడుపుతారు

ప్రభుత్వాన్ని ఉపయోగించుకుంటారు లేకపోతే ప్రభుత్వాలను దించగలరు. ప్రభుత్వాలను ఎక్కించగలరు. అన్ని శక్తులు ఏలవారు వేరే ఉన్నారు - అండర్ వరల్డు - మరో ప్రపంచము ఉంది. మరొక ప్రభుత్వం ఉంది. ఈ నాడు రాష్ట్రములో, దేశములో ఇటువంటి శక్తులు స్థానం సంపాదించుకొని ఉన్నాయి. వారి చేతుల నుండి ఆర్థిక విధానాలను లాగుకొని బలవంతముగా చేతపట్టుకొని ఇక్కడ ఉన్న ముఖ్యమంత్రిగారు నేను ప్రజలు ఎన్నుకుంటే వచ్చాను నా ముందు మీ ఆటలు సాగవు, డొక్కలు చీలుస్తాను అని కనీసం ప్రతి ఆరు మాసాలకు ఒక డొక్క చీల్చండి. ప్రతి ఆరు మాసాలకు ఒక వ్యవస్థ రూపు మార్చండి. వచ్చే నాలుగు సంవత్సరాలలో నాలుగైదు వ్యవస్థలను మార్పు చేసి ఈ రాష్ట్రానికి సరయిన మార్గం చూపించండి. అటువంటి రాజకీయ శక్తి మీకు ఉన్నది ప్రతిపక్షాల తరవున మరొకసారి నిర్ద్వంద్వంగా ప్రకటిస్తున్నాను. రాజకీయ సహాయం మీకు ఉన్నది. మీరు చేసేటటువంటి, సాంఘిక వ్యవస్థలో చేసే మౌలిక మార్పుకు ప్రతి దానికి మేము మీ ప్రక్కనే నిలబడి తప్పకుండా పోరాడతాను, మీకు ఎవరు అడ్డం వచ్చినా మీ ప్రక్కన నిలబడతామని చెబుతున్నాను. కాని మీరు అదే ఒరవడిలోనే సాగుతూ పోతే, కొత్త వాటి గురించి కృతనిశ్చయం చూపించక కాలక్షేపం చేసే తప్పనిసరిగా మేము అటువంటి వాటికి బహిర్గతం చేస్తూ ఈ దేశములో సమస్యల పరిష్కారం మార్గం మీరు చూపించడం లేదని చెప్పకతప్పదు. ముఖ్యమంత్రిగారు కొన్ని వ్యవస్థాపూర్వకమైన మార్పులు తెచ్చినందుకు నేను సంతోషిస్తున్నాను. ప్రజల వద్దకే పరిపాలన తీసుకుపోవడానికి ప్రయత్నించడం ప్రజలందరికీ క్రమ 11-50 a. m.
క్రమంగా కొద్దో, గొప్పో ఆసుపత్రులు, పశువుల ఆసుపత్రులు రావడం కొంత ఊరటగా ఉంది. దానివల్ల ఒరుపు ఉంది. దానిని కూడా మనం ఉన్న ఇబ్బందులలో పరిష్కారం చేయాలి. ఇది ప్రభుత్వ యంత్రాంగంలో మార్పు, ఆర్థిక వ్యవస్థలో మార్పు అనుకోకూడదు. ఆర్థిక వ్యవస్థ ఏమి అయింది? సంపన్నుల చేతిలో ఉందని చెప్పాను. బ్యూరోక్రాట్ల చేతిలో ఉంది. లంచగొండి విధానం పెరిగింది ఎక్కడైనా అడగండి. కాంగ్రెస్ పరిపాలన ఉంది. ఈ తెలుగుదేశం పరిపాలన ఇప్పుడుంది. రామారావుగారు అధికారంలోకి వచ్చిన ఆరు నెలల వరకూ భయంతో, ఆందోళనతో ఉన్నారు. ఏమి చేస్తాడో ఈయన అనే భీతితో వ్యవహరించారు. ఆరు మాసాల తరువాత క్రమక్రమంగా ఆ భయం తొలగిపోతూ, అవినీతి పెరిగిపోతోంది. ఎవరు అడుగుతారులే అనే ధోరణి వచ్చింది. ఒక ఆఫీసులో మామూలు ఫ్యాషనుగా ఉండేవారు-ముఖ్యంగా ఎక్సైజు డిపార్టుమెంటులో-కొంతమంది పేర్లతో, ఊళ్ళతో, సహా చెప్పగలను. అటువంటి వారికే డబ్బుకి సంబంధించి ఆఫీసరుకి వచ్చే దానిలో 10 శాతం ముడుతుంది. ట్రాక్టర్లు నడుపుతారు. లారీలు నడుపుతారు. స్కూటర్లుంటాయి. ఇది ఎట్లా సాధ్యం రు. 2,000 ఆదాయం ఉన్నా ఇది సాధ్యంకాదు. రోజుకి రు. 2,000 జేబులో పెట్టుకునే అధికారి ఇంటికి వెడతాడు. ఆర్. టి. వో, ఎక్సైజు డిపార్టుమెంటులలో ఇది మరీ ఎక్కువ. ఉపాధ్యాయులకు, రెవెన్యూవారిలో ప్రస్తుతం కొంత

తగ్గింది. ఫారెస్టు ఆఫీసర్లలో కూడా ప్రబలింది. ఫారెస్టులు నరికివేయడం అధికారుల కుమ్మక్కుతోనే జరుగుతోంది. సామిల్స్ అన్నీ దొంగ కలపనే తయారు చేసుకుని నడుపుతున్నారు. ప్రభుత్వం ఏ చేస్తోంది? దీనికి ప్రభుత్వం నడిపే యాంటీ కరప్షన్ బ్యూరో సరిపోదు. దీంతోపాటు ప్రభుత్వం తీసుకొనే కఠిన చర్యలు వారికి కనువిప్పు కలిగించేవిగా ఉండాలి. లేకపోతే సాధ్యంకాదు. ప్రభుత్వం కళ్లు తెరచి, దుర్మార్గులను అణచివేయాలి

తరువాత పోలీసు డిపార్టుమెంటు గురించి చిన్న కాక మొన్న ముగ్గురు నలుగురు మహిళలను పోలీసులు లాఠీలతో కొట్టడం అనేది అసెంబ్లీ ప్రాంగణం దగ్గరే జరిగింది. ఈ ఘోరం అసెంబ్లీకి దగ్గరలోనే ఎందుకు జరిగింది? వారిలో కూడా కొంతమంది మంచి అధికారులున్నారు. కానీ మిగతా వారంతా తాగడం, తినడం, దుర్మార్గాలు, అపచారాలు చేయడం. ఈ సిస్టంలో మార్పు ఎప్పుడు? అసలు వారికి భయం ఉందా? ప్రభుత్వం అంటే గౌరవం ఉందా? తమరి ద్వారా మరొకసారి మనవి చేస్తున్నాను. ఈ నాడు చాలా క్లిష్టమైన పరిస్థితి ఉంది. మెజారిటీ ఉంది కనుక ప్రభుత్వం సాగిపోవచ్చును. ఈనాడు ప్రజల యొక్క సాంఘిక ఆలోచనా విధానంలో, సమస్యల పరిష్కార ధోరణలో, వారి అవసరాలలో మార్పు చెందినప్పుడే ఈ రాష్ట్రమునకు సేవ చేసిన వారవుతారు. లేకపోతే రాష్ట్రానికి ఘోరమైన అన్యాయం జరుగుతుందని మనవిచేస్తూ, సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ జె. ఆర్. పుష్పరాజు (తాడికొండ):— అధ్యక్షా, ప్రజానీకానికి ఎటువంటి అదనపు పన్నుల భారం లేకుండా రాష్ట్ర ఆర్థిక మంత్రిగారు ప్రవేశ పెట్టిన బడ్జెటును నేను అభినందిస్తున్నాను. వివిధ సంక్షేమ కార్యక్రమాలతోపాటు విద్యుచ్ఛక్తి, సేద్యపు నీటి రంగము, ఉత్పాదక రంగాలలో అధికంగా కేటాయింపులు చేస్తూ, ప్రవేశపెట్టబడిన ఈ బడ్జెటును మనస్ఫూర్తిగా సమర్థిస్తున్నాను. ఇంతవరకూ గత ప్రభుత్వంలో పట్టణ ప్రాంత అభివృద్ధికే అధిక ప్రాధాన్యం ఇస్తూ ఉండటం జరిగింది. కానీ ఈ నాడు తెలుగు దేశం ప్రభుత్వం వచ్చిన తరువాత సమగ్ర గ్రామీణాభివృద్ధికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తూ, గ్రామాలలో పేదవారికి అవసరమైన పథకాలు చేపడుతున్న ఈ తెలుగుదేశం విధానాలను సమర్థిస్తున్నాను. 1986–87 సంవత్సరంలో ప్రవేశపెట్టబడిన బడ్జెటులో దాదాపు రు. 166 కోట్ల లోటుతో ప్రవేశపెట్టడం జరిగింది. అయితే మన వనరులు సమకూర్చుకోవడం ద్వారా ఈ లోటు పూడ్చుకోవచ్చును. పార్లమెంటులో చేసిన ప్రసంగ సారాంశం ప్రకారం రాష్ట్రానికి ఇన్‌కంటాక్సు, సెంట్రల్ ఎక్సైజు ద్వారానూ దాదాపు రు. 50 కోట్లు ఈ సంవత్సరంలో రావలసి ఉంది. రాష్ట్ర అమ్మకం పన్ను, స్టేట్ ఎక్సైజ్ డ్యూటీ ఈ రెండు సమర్థవంతంగా వసూలు చేయడం ద్వారా మరొక రు. 50 కోట్లు వనరులు సమకూర్చుకోవచ్చును. రాష్ట్రంలో వేస్ అండ్ మీన్స్ అడ్వాన్సు క్రింద రు. 60 కోట్లు ఉంటుంది కనుక ఈ రు. 166 కోట్లు పూర్తి చేసుకునే అవకాశం ఉంది. ఈ సందర్భంలో కేంద్ర రాష్ట్రాల మధ్య ఉన్న ఆర్థికపరమైన సంబంధాలను ప్రస్తావించడం

...మాత్రం కాదు అని మనవి చేస్తున్నాను. కేంద్ర ప్రభుత్వం నుంచి రాష్ట్రానికి న్యాయమైన, న్యాయమైన వాటాలు రావలసి ఉన్నాయి కానీ అవి రాష్ట్రానికి సక్రమంగా రావడం లేదని మనవి చేస్తున్నాను. ఒకటి నాలుగు యిదు అంశాలలో ... రాష్ట్రం తీవ్రమైన ఆందోళనకు గురి అవుతుంది. దానిని ... ఇన్‌కంటాక్స్ విషయం తీసుకొంటే దానిలో 91 శాతం డివిజబుల్ పూల్‌లో ఉంది అయితే ఇన్‌కంటాక్స్ పేయీస్‌కి చాలా రాయితీలు ఇవ్వడంవల్ల కేంద్రానికి వచ్చే ఆదాయం తగ్గిపోతోంది తద్వారా రాష్ట్రానికి నష్టం వస్తున్నది ... సర్‌చార్జ్ ఆన్ ఇన్‌కంటాక్స్ దాదాపు 62 ... కోట్లు ... విధించబడినప్పటికి కూడా ఇది కొనసాగించబడి, ఆ సర్‌చార్జ్ నుండి న్యాయమైన వాటా రాకుండా ఉన్న సంగతి సభ దృష్టికి తెస్తున్నాను. ఇన్‌కంటాక్స్‌లో రెండు అంశాలున్నాయి. కంపెనీలు వేసే కార్పొరేషన్ టాక్స్, పర్సనల్ ఇన్‌కం టాక్స్ కంపెనీ ప్రారంభిస్తే, చట్టప్రకారం ఉన్న ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్ చేయడానికి అనేక కోట్ల మొత్తాలలో వ్యయం చేయవలసి ఉంటుంది. రోడ్లు వేయడానికి, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్ చేయడానికి డబ్బు ఖర్చు చేయాలి. ఆ కంపెనీలు చెల్లించే కార్పొరేషన్ టాక్సు కేంద్రానికి వెళుతుంది. దానిలో రాష్ట్రానికి వాటా రాదు. అదే విధంగా ఎడిషనల్ ఎక్సైజ్ డ్యూటీ ఇంతకు ముందు మూడు కమోడిటీస్‌ని ఈ పర్వ్యూలోకి తెచ్చారు. వాటిలో రాష్ట్రానికి వాటా లేదు. ఇప్పుడు కమోడిటీస్‌ని దీని పర్వ్యూలోకి తేవడానికి కేంద్రం ప్రయత్నం చేస్తోంది. వాటిలో కూడా రాష్ట్రానికి వాటా లేదనే సంగతి మనవి చేస్తున్నాను. కంపల్సరీ డిపాజిట్ స్కీము, స్పెషల్ బేరర్ బాండ్స్ ద్వారా అనేక మొత్తంలో మన ఇన్‌కంటాక్స్ మాదిరిగా, సెంట్రల్ గవర్నమెంటు కలెక్టు చేసింది. కానీ ఇన్‌కంటాక్స్ డివిజబుల్ పూల్‌లో ఉంది అదే విధంగా వసూలు చేసిన కంపల్సరీ డిపాజిట్ స్కీము, స్పెషల్ బేరర్ బాండ్ లలో లేదు. రెండు, మూడు అంశాలలో రాష్ట్ర ప్రభుత్వానికి న్యాయమైన వాటా రావడం లేదు. గతంలో ఈ రైల్వే ప్రయాణీకుల ఛార్జీని అనే చార్జీ పెంచారు. తిరిగి మళ్లీ మొన్ననే కేంద్ర రైల్వే బడ్జెటులో ఎక్స్‌ప్రెస్ రైళ్ల ఛార్జీలు పెంచారు. కానీ ఈ రాష్ట్రానికి పెంచిన ఆ ఛార్జీల నుండి వచ్చే ఆదాయంలో మాత్రం వాటా రావలసి ఉన్న సంగతి ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. గతంలో కొద్ది మొత్తం అయినా ఈ రాష్ట్రానికి ఇస్తూ వచ్చారు. ఈ రైల్వే ఛార్జీలలో న్యాయమైన వాటా రావడం లేదన్న సంగతి మీ దృష్టికి తెస్తున్నాను. ప్రధానంగా ఇక్కడ ఒకటి గమనించాలి. ఏదైనా కానీ కేంద్ర ప్రభుత్వం వారు వివిధ రకాల వస్తువుల మీద సివిల్ అడ్మినిస్టర్డు ప్రైసెస్ పెంచుతున్నారు ధరలయితే పెంచుతున్నారు. వాటి మీద ఎక్సైజు డ్యూటీ 12-00 noon
పెంచడం లేదు. తద్వారా ఈ రాష్ట్ర ప్రభుత్వానికి రావలసినటువంటి ఆదాయం రావడం లేదు. పోతే ఈ సందర్భంలో ఇంకొక విషయం ముందుగా గమనించాలి. సెంట్రల్ గవర్నమెంటు మనకు అసిస్టెన్సు ఇస్తున్నది. అందులో 70 శాతం లోన్

కాంపొనెంటు, 30 శాతం గ్రాంటుగా ఇస్తున్నారు. సెంట్రల్ అసిస్టెన్సు ఇచ్చేదానిలో మనం వివిధ రంగాలకు ఖర్చు చేస్తున్నాము. విద్య, మెడికల్ మరియు హెల్త్, ఇరిగేషన్, సోషల్ వెల్ఫేర్ స్కీమ్స్ ఇలా వివిధ రంగాలకు ఈ సెంట్రల్ అసిస్టెన్సు నుంచి ఖర్చు చేస్తున్నాము. దాని మీద రాష్ట్ర ప్రభుత్వానికి తిరిగి ఆదాయాలు వస్తున్నాయా? ఈ సెంట్రల్ నుంచి వచ్చే అసిస్టెన్సులో 70 శాతం గ్రాంటుగానూ, 30 శాతం లోనుగానూ మార్చవలసిన అవసరం ఉంది. అనేకమయిన భారీ ప్రాజెక్టులు మన రాష్ట్రంలో ఉన్నాయి. అవి ఇన్ డైరెక్టుగా జాతీయాభివృద్ధికి యథావిధిగా డెవలప్ కావడానికి దోహదపడుతున్నాయి. అలాంటి సందర్భంలో మన రాష్ట్రంలో ఉన్న భారీ ప్రాజెక్టులను కేంద్ర ప్రభుత్వం సత్వరమే చేపట్టి, వాటికి గ్రాంట్సు మంజూరు చేయవలసిన అవసరం ఉంది. ఈ సందర్భంలో రాష్ట్ర ప్రభుత్వం కూడా వనరులు పెంచుకోవడానికి వేరే మార్గాలున్నాయి. అవి స్మాల్ సేవింగ్సు విధానాలు, మన నేషనల్ సేవింగ్సు సర్టిఫికెట్లు. వీటి ద్వారా వచ్చే ఆదాయంలో 2/3 రాష్ట్రంలో ఖర్చు చేయడానికి అవకాశం ఉంది. ప్రజల తోటి బాండ్స్ కూడా రాష్ట ప్రభుత్వం ప్రోత్సహించి కేంద్రం అనుమతితో వాటిని ప్రాజెక్టుల నిర్మాణానికి ఉపయోగించవలసినదిగా ఈ సందర్భంలో రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. ఈనాడు రాష్ట్ర ప్రభుత్వంలో ఉన్న వివిధ సంస్థలలో ఎక్స్‌పోర్ట్సు అండ్ ఇంపోర్ట్సు ప్రముఖ పాత్ర వహిస్తున్నాయి. కేంద్రం తోటి చర్చలు జరిపి వారి అనుమతితో ఈ ఎక్స్‌పోర్ట్సుకు రాష్ట్ర సంస్థలు ముందుకు వస్తే పారిశ్రామికంగానూ, రాష్ట్రాభివృద్ధికి తోడ్పడుతుంది. రాష్ట్ర ప్రభుత్వానికి రెండు, మూడు సూచనలు చేయదలచుకున్నాను. గతంలో కొన్ని వ్యవస్థాపరమయిన మార్పులు ఈ ప్రభుత్వం తెచ్చిన మాట వాస్తవమే. ఉదాహరణకు : కాలం తీరిన విలేజ్ ఆఫీసర్సు వ్యవస్థ. అయితే ఇప్పటివరకూ ఉన్నటువంటి కొద్దిపాటి స్టాఫ్‌తో మేనేజ్ చేయడం జరుగుతోంది. అయితే వ్యవస్థాపరమయిన మార్పులు తెచ్చినప్పుడు ప్రజలు కొద్దిగా ఇన్‌కన్వీనియన్సుకు గురికావడం సహజమే రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకొని విలేజ్ అసిస్టెంట్సును రిక్రూట్ చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాను. కాలేజ్ సర్వీస్ కమీషన్ పెట్టడం జరిగింది. అయితే రిక్రూట్‌మెంట్ ప్రారంభం చేయలేదు. ప్రైవేట్ కాలేజెస్ అన్నీ కూడా పాత తేదీలు వేసుకుని గతంలో రిక్రూట్ చేసుకున్నట్లుగా, ప్రభుత్వాన్ని మోసం చేసి అపాయింట్‌మెంట్సు చేస్తున్నారు. అది కూడా ప్రభుత్వం గమనించాలి.

శ్రీ జి. నర్సయ్య ( ఎల్లందు ) :— అధ్యక్షా, మన రాష్ట్ర బడ్జెటును సమర్థిస్తూ, వ్యతిరేకిస్తూ గౌరవ సభ్యులు చాలా మంది ఉపన్యసించడం జరిగింది. మన రాష్ట్ర బడ్జెటు రూ. 166 కోట్ల లోటు బడ్జెటుతో ఏర్పడి వుంది. ఈ బడ్జెటును ప్రవేశపెట్టే ముందు మన ఆర్థిక మంత్రిగారు ఈ లోటును ఎట్లా పూర్తి చేస్తారో వివరించలేదు. దీనినిబట్టి చూస్తే కొత్తగా పన్నులభారం పెరుగుతుంది అన్నదీ, ఆ భారం ప్రజల మీద మోపబడుతుంది అనేది అర్థం అవుతోంది. అదే సమయంలో ఈ ఆర్థిక భారాన్ని ప్రజల మీద మోపడం యింతకుముందు గానీ,

ఇప్పుడు కానీ ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానమే. మన ప్రభుత్వం ఈ లోటు విషయంలో మన దేశ పరిస్థితి గురించి ఏ మేరకు ఆలోచిస్తున్నది? ఈ లోటు నుంచి గట్టెక్కే మార్గం ఏమిటి అనేది ఆలోచించినట్లు కనపడడం లేదు. అది మన ప్రభుత్వ అసమర్థత అని నేను అనుకుంటున్నాను. వ్యవసాయాభివృద్ధికోసం మన మంత్రిగారు ప్రస్తావించారు. దానిలో భూసంస్కరణల గురించి ఏమీ ప్రస్తావన తీసుకురాలేదు. అది ముఖ్యమయిన అంశం కాదా అని నేను తమరి ద్వారా అడుగుతున్నాను. గవర్నరు గారి ప్రసంగంపై ముఖ్యమంత్రిగారు ప్రస్తావిస్తూ, దానికి తగిన చర్యలు తీసుకోబోతున్నాము అని చెప్పడం జరిగింది. ఈ అంశాన్ని గతంలో ఎన్నో సార్లు చెప్పినా, ఎక్కడా అమలు జరగలేదు. భూసంస్కరణలు అమలు జరగాలంటే ఆ సమస్య మీద ఒక నిర్దుష్టమయిన కమిటీని వేయాలి. ఆ కమిటీ కూడా ప్రజలలోకి పోయి బినామీ పేర్లతో ఉన్న భూమిని బయటకు తీయడానికి ప్రజలతో ఎంక్వయిరీ చేయాలి. అధికారులు అక్కడికిపోయి రికార్డ్సు చూస్తే భూసంస్కరణలు అమలు జరగవు, భూములను పేదలకు పంచినాము అంటే అవి కాగితాలమీద స్వాధీనం చేసుకోవడానికి ఉపయోగపడడం లేదు. ఈ విధంగా చూసుకున్నా కొంత జాప్యం జరుగుతున్నది. ౩౮ సంవత్సరాల నుంచి పరిపాలన చేస్తూ వచ్చిన కాంగ్రెసు ప్రభుత్వం కూడా ఇంతకుముందు నుంచీ స్వాధీనం చేసుకున్న రైతుల భూములకు కూడా, ఆ భూమిపై హక్కులు కల్పించ లేదు. వీటిని ఇప్పుడు తెలుగుదేశం ప్రభుత్వం అయినా తీసుకుని అమలు చేస్తుందీ అంటే అది కూడా లేదు. ఇప్పటికయినా ఈ భూసంస్కరణల విషయంలో ప్రభుత్వం గట్టిగా పరిష్కారమార్గాన్ని ఆలోచిస్తుందా?

వ్యవసాయ కూలీల గురించి, వారికి ఉన్న రేట్ల గురించి. మన రాష్ట్రాన్ని ౩ మండలాలుగా విభజించి, మండలానికి ఒక రేటును పెట్టడం జరిగింది. ఆ రేట్లు కూడా ఏ మేరకు అమలు జరుగుతున్నాయి అంటే ప్రజలకు అనుకూలంగా, ప్రభుత్వం ఏర్పరచినట్లుగా అమలుజరగడం లేదు. అది కూడా ప్రభుత్వ అసమర్థత వల్లనే ఆ రేట్ల విషయం కూడా జరుగుతోంది. ప్రభుత్వం నిర్ణయించిన రేట్లను మన రాష్ట్రంలో ఎవరయినా భూస్వాములు, కంట్రాక్టర్లు, ఫ్యాక్టరీ యజమానులు అమలుజరప పోతే అటువంటి వారి మీద ఎక్కడయినా మన ప్రభుత్వం చర్య తీసుకుందా అంటే, ఎక్కడా మచ్చుకయినా అలాంటిది కనపడడం లేదు. ప్రభుత్వం నిర్ణయించిన రేట్లను అమలుచేయడం కోసం గట్టి కృషి చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

నిరుద్యోగ విషయం. చదువుకున్న విద్యార్థులు నిరుద్యోగులుగా బజార్లు పట్టుకొని తిరుగుతున్నారు. కూలీలు కూలీ దొరకక నిర్జీవులై మన రాష్ట్రాన్ని వదలి, మన జిల్లాలను వదలి వేరేచోట్లకు పోయి బ్రతకడం జరుగుతోంది. మా ఖమ్మం జిల్లాలో, ఇల్లెందు తాలూకాలో ఉన్న పరిస్థితి, మా ప్రజల మీద జరుగుతున్న విధానాలు కానీ ప్రభుత్వానికి క్లుప్తంగా వివరించదలచుకున్నాను. అవన్నీ ప్రభుత్వాన్ని తమ దృష్టిలోకి తీసుకోవాలని ఆశిస్తున్నాను. ఆ పద్ధతిలో

నిరుద్యోగ సమస్య, పేదవాళ్ళ పరిస్థితి తయారయ్యింది. ప్రభుత్వం వ్యవసాయ కూలీల విషయంలో కానీ, నిరుద్యోగ విషయంలో కానీ చురుకుగా ఆలోచించడం లేదని, నేను భావిస్తున్నాను వీటిని చూసినప్పుడు మన బడ్జెటును ఎలా సవరిస్తారో, ఈ సమస్యలు ఎలా పరిష్కారం అవుతాయో ఆలోచించాలి. అది ఆలోచిస్తారని నేను అనుకుంటున్నాను. మంత్రిగారు బడ్జెటు ప్రసంగంలో మాట్లాడుతూ ఒక మనవి చేసారు. అదేమంటే గిరిజన సంక్షేమంకోసం ఎన్నో నిధులు కేటాయించామని అంకెల వర్షం కురిపించారు. కానీ ప్రసంగంలో పేర్కొనలేదు. గిరిజనుల విషయం వచ్చినప్పుడు తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి ఖమ్మం, వరంగల్లు జిల్లాలలోని గిరిజనులకు జరిగే మేలు ఏమిటి అనేది ఇప్పటి కయినా ప్రభుత్వ దృష్టికి వచ్చిందా, రాలేదా ? వారి మీద జరిగే దమనకాండ, అన్యాయాలను ఎందుకు అరికట్టడం లేదో, అది ఎందుకు ఆలోచించడం లేదో నాకు తెలియడం లేదు.

పక్కా గృహ నిర్మాణం కోసం రు. 600 లు స్కీమ్ను తెచ్చి ఇళ్లు కట్టిస్తున్నారు. అది ఆ డిపార్టుమెంటుకు సంబంధించిన అధికారులే చూడాలి. కానీ కొద్దో గొప్పో అవసరం ఉన్నంత మేరకు కడీలు, కలప తెచ్చుకోవలసిన అవసరం ఉంది. ఇళ్లకు కిటికీలు అవీ తెచ్చుకుంటుంటే ఫారెస్టు అధికారులు ఎన్నెన్నో చిత్రహింసలు పెడుతున్నారు. అదే సమయంలో పోలీసులు కూడా చిత్రహింసలు పెడుతున్నారు. లారీలకు లారీలు వేరే వ్యాపారస్థులు, ఫారెస్టు అధికారులు కలసి వేరే ప్రాంతాలకు తరలిస్తున్నారు. కానీ చూసే నాధుడు లేడు. ఏనుగుపోయే దోవను వదలి దోమలు పోయే త్రోవను చూసినట్లుగా ఉంది మన పరిస్థితి.

మన దేశంలో ఎన్నో వనరులున్నాయి. అవి ప్రజలకు అనుకూలంగా ఉన్నాయి. ఆ వనరులన్నీ సద్వినియోగం చేస్తే మన రాష్ట్రంలో మన దేశంలో దుర్భిక్షం ఉండదు, కానీ వాటిని సద్వినియోగం చేయడం లేదు. కనీస కృషి చేయడం లేదు.

కొన్ని గ్రామాలలో నక్సలైట్ల పేరుతో, నక్సలైట్లను వదలి ప్రజల మీద మన పోలీసులు ప్రవర్తించే ప్రవర్తనను ఎన్నో సార్లు హోంమినిష్టరుగారి దృష్టికి ముఖ్యమంత్రిగారి దృష్టికి తెచ్చాము. కానీ అదే విధంగా కొనసాగుతోంది. తూర్పు గోదావరి జిల్లాలో అరాచకాలు దృష్టిలో పెట్టుకుని, అక్కడ ఉన్న గిరిజనుల ఇళ్ళు తగులపెట్టడం జరుగుతున్నది. ఇల్లెందు తాలూకాలో ఒక వ్యక్తిని జనవరి 26న అరెస్టు చేసి పోలీసు కస్టడీలో ఉంచారు. విడవమంటే విడవరు పోలీసు కస్టడీలో ఎవరిని ఎన్ని రోజులు వుంచవచ్చు అని డి.ఎస్.పి గారిని అడిగితే మా ఇష్టం, గోడల మీద వ్రాసుకుంటారా. పేపర్లలో వేయిస్తారా అని నిలదీసారు. బయ్యారంలో ఇద్దరు అమ్మాయిలను మానభంగం చేసి చంపేస్తే, దాని మీద ప్రజలు పోలీసు స్టేషనకు పోయి అడిగితే ఏమీ చెప్పలేదు. ఖమ్మం జిల్లాను కరువు ప్రాంతంగా ప్రకటించాలని కోరుతూ నా ఈ ప్రసంగాన్ని ముగిస్తున్నాను.

శ్రీ ఎం. రామకృష్ణారావు :—అధ్యక్షా, ఈ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ
పెట్టిన బడ్జెటు ప్రధానంగా మన రాష్ట్ర సమస్యలను పరిష్కరించడం కోసమేనా?
మన రాష్ట్రంలో రెండు ప్రధానమయిన సమస్యలు వున్నాయి. భూస్వామ్య
సమస్య. భూసంస్కరణల గురించి అనేకం మన మిత్రులు చాలా విషయాలు
చెప్పారు. పారిశ్రామికాభివృద్ధి కోసం ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం ప్రైవేటు పరి
శ్రమలకు ప్రత్యేకత ఇచ్చి పబ్లిక్ పరిశ్రమలను నీరు కార్చే విధానాన్ని కేంద్ర
ప్రభుత్వం అవలంభిస్తున్నది. అయితే దానికి భిన్నంగా మన దగ్గర కూడా మన
రాష్ట్ర ప్రభుత్వం కూడా పబ్లిక్ పరిశ్రమలను అభివృద్ధి పరచడం కోసం ఏమైన
చర్యలు తీసుకుంటుందీ అంటే..ప్రధానంగా డి.బి.ఆర్ మిల్స్ రద్దయ్యే కష్టం
ఉంది. చల్లపల్లి షుగర్ ఫ్యాక్టరీ 3 సంవత్సరముల నుంచీ మూత పడి వుంది.
దానికి గత సంవత్సరంలో ముఖ్యమంత్రిగారు వ్యాఖ్యానం చేసారు-వచ్చే సంవ
త్సరం క్రషింగ్ నాటికి తెరిపిస్తాము అన్నారు. విశేషంగా దాని మీద ఏ
విధమయిన చర్యలు తీసుకోలేదు. అదే విధంగా పాలేరు షుగర్ ఫ్యాక్టరీలో
ఒక ఎం.డి.ని వేసారు. ఎన్.ఎం.ఆర్స విషయంలో లోగడ ఎం.డి. చేసుకున్న
అగ్రిమెంటు పనికి రాదని అక్కడ వున్నటువంటి ఎన్.ఎం.ఆర్స్‌ను తొలగించడానికి
ప్రయత్నం చేస్తున్నారు. ప్రస్తుతం వున్న ఎం.డి. రెండు నెలల పదిహేను 12-20 p.m.
రోజులుగా అగ్రిమెంటులో వున్న విషయాలను తొలగించడానికి ప్రయత్నం
చేస్తున్నాడు. కార్మికులను సమ్మెకు రెచ్చగొట్టే విధానం పరిశ్రమలలో
అవలంభించబడుతోంది. ఆర్.టి.సి. పరిస్థితులు మంత్రిగారు మొన్న ఏదో
ప్రశ్నకు సమాధానం ఇస్తూ ఇన్ని కొత్త బస్సులు కొన్నాము అన్నారు.
కొత్తవి ఎన్ని ప్రవేశ పెట్టారు అని కాదు. ప్రజల సమస్యలు పరిష్కరించ
గలుగుతున్నామా? వారి ఇబ్బందులు తొలుగుతున్నాయా అనేది ప్రధాన సమస్య.
ఆ సమస్యను పట్టించుకోకుండా, కేవలం అయిదును పది చేశామనో, పదిహేను
ఇరవై చేశామనో చెప్పినంతమాత్రం చేత సమస్య పరిష్కారం కాదు. అంతేగాదు
ఆర్.టి.సిలో యిదివరకు నష్టాలు వచ్చేవి, ఇప్పుడు లాభాలు వస్తున్నాయని
మంత్రిగారు చెప్పుకుంటున్నారు, లాభాలు వస్తూ వుంటే యిటు ప్రయాణికులకు
గాని, అటు కార్మికులకు గాని సౌకర్యాలు అదనంగా కల్పించడానికి తీసుకున్న
చర్యలేమిటి? ఆ విషయంలో మాత్రం చాలా వెనుకబడి వున్నదని స్పష్టంగా
చెప్పవచ్చు. పాసింజర్సు పరిస్థితి గురించి మొన్న ఒక సోదరుడు ప్రశ్న వేస్తే
అసెంబ్లీలో దానికి సమాధానం చెప్పకుండా, తరువాత చెప్పారు. అలాగే
ఆర్.టి.సి. బస్సులలో ఫస్ట్ ఎయిడ్ బాక్సెస్ పెడుతున్నారు, కొన్నిట్లో
వున్నాయి, కొన్నిట్లో లేవు. ఉన్నచోట్ల ఫస్ట్ ఎయిడ్ సరిగా లేదు. బస్సులలో
'పొగ త్రాగ రాదు,' అని వుంటుంది కాని, దానిని 'చుట్ట త్రాగ రాదు' అని
సవరిస్తే బాగుంటుంది. పొగ త్రాగితే ఆపేవారు లేరు. అట్లాగే, యీ ఫస్ట్
ఎయిడ్ బాక్సులు కూడా చాలా నిరుపయోగంగా వుండిపోతున్నవి. వీటి
గురించి తగు చర్యలు తీసుకోవాలని నేను చెబుతున్నాను.

ఇంక, ఆర్. అండ్ బి లో నున్న వర్క్ చార్జ్‌డ్, పంచాయతీరాజ్ వర్క్ చార్జ్‌డ్, ఎంప్లాయిస్ విషయంలో—అనేక వేలమంది కార్మికులు తమ సమస్యల గురించి చెప్పుకున్నప్పటికి, వారి సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం పూనుకోవడం లేదు. అంతేగాదు ప్రధానంగా ఎన్. ఎం. ఆర్. పేరు తొలగించడానికి కూడా ప్రభుత్వం యింతవరకు ఆలోచించలేదు. వారికి కూడా పే రివిజన్ సౌకర్యం కలిగిస్తున్నాం గదా అంటున్నారు. గాంధీ గారు హరిజనులను మాల మాదిగలను అలానే పిలుస్తూ సౌకర్యాలు మాత్రం కలిగిస్తే చాలు, ఎట్లా పిలిస్తే ఏమి అని వూరుకోలేదు. హరిజనులని పేరుపెట్టి వారిని గౌరవంగా పిలవాలని చెప్పారు. అట్లాగే, యీ ఎన్. ఎం. ఆర్ – వర్క్ చార్జ్‌డ్ ఎంప్లాయీస్ – ఎప్పుడో బ్రిటిష్ వారి కాలంలో వున్న పేరుతో వ్యవహరిస్తున్నారుతప్ప ఆ పేరు మార్చి దానికి బదులుగా ఇతర ప్రభుత్వోద్యోగుల మాదిరిగా వారితో కలిసి వ్యవహరించడం అవసరమని నేను సూచిస్తున్నాను.

ఇంక, పారిశ్రామిక విధానం గురించి-ఒక ప్రధానమైన విషయం చెప్ప వలసి వుంది. అసలు యీ ప్రభుత్వం పెట్టుబడిదారుల పక్షాన వుందా ? లేక కార్మికుల పక్షాన వుందా ? ఒకసారి ఆలోచించవలసివుంది. కేంద్ర ప్రభుత్వం మేం కార్మికుల పక్షాన లేము, పెట్టుబడిదారుల పక్షానే వున్నామని చెప్పడానికి ఎస్మాచట్టాన్ని పెట్టింది. కార్మికులు గాని ఉద్యోగులు గాని వారి సర్వీసెస్‌కు సంబంధించి, వారి యితర సమస్యల గురించి పరిష్కారం కోసం ప్రయత్నించి, విసిగి చివరకు సమ్మెకు దిగితే, వారిని, సమ్మెను ప్రోత్సహించిన వారిని అందరినీ అరెస్టు చేయ్యడానికి, వారిపై దౌర్జన్యం చెయ్యడానికి అవకాశం కల్పించుకుంటూ ఎస్మా చట్టం చెయ్యడం జరిగింది 1983లో తెలుగుదేశం ప్రభుత్వం వచ్చినప్పటినుంచీ, నేను ప్రతి బడ్జెట్ సమావేశంలో, కార్మిక పద్దులు వచ్చినప్పుడూ స్పష్టంగా ఈ ఎస్మా చట్టం గురించి చెబుతూవున్నాను. వాస్తవంగా యీ ప్రభుత్వం గనుక కార్మికుల పక్షాన వున్నట్లయితే తప్పకుండా దీనిని రద్దు చెయ్యడానికి పూనుకోవాలి. కలకత్తా కాన్‌క్లేవ్‌లో కూడా యితర పార్టీలతో పాటుగా యీ ఎస్మా చట్టం సరియైనది కాదని, ఇది కార్మికుల ప్రయోజనాలకు వ్యతిరేకమని తెలుగుదేశం పార్టీ కూడా సంతకం చేసింది. ఐనప్పటికి, ఆ సంతకం చేసి, సిరా కూడా ఆరక ముందే, యిక్కడ ఆర్. టి. సి లో సమ్మె జరిగితే, కార్మికులను, ఉద్యోగులను అరెస్టు చెయ్యడం జరిగింది. ఈ ప్రభుత్వం కార్మికుల పక్షాన వుండదలచుకున్నదో, పెట్టుబడిదారుల పక్షాన వుండదలచుకున్నదో, తేల్చుకోవాలి. కార్మికుల పక్షాన వున్నామని ఒకవంక చెబుతూ, వారిపై ఎస్మా ప్రయోగించడం సరియైన పద్ధతి కాదు, పరిశ్రమలు అభివృద్ధి చెయ్యాలంటే కార్మికుల శ్రేయస్సు గురించి ప్రధానంగా ఆలోచించవలసి వుంటుంది. త్రిపురలోగాని, వెస్ట్ బెంగాల్‌లోగాని తాము ఎస్మా వర్తింపచేయమని చెప్పారు. ఆ రాష్ట్రాలలో ఎస్మా చట్టం లేనంత మాత్రంచేత అక్కడ కార్మిక అశాంతి రాలేదే. ఈ చట్టం వున్న రాష్ట్రాలలోనే కార్మిక అశాంతి

వస్తున్నది. బెంగాల్లోగాని, త్రిపురలోగాని, యీ చట్టం లేని చోట కార్మిక అశాంతి లేదు. కేవలం యీ చట్టంద్వారా కార్మిక శాంతిని సాధిస్తామనుకోవడం సరియైన ఆలోచన కాదు. పారిశ్రామికాభివృద్ధి కొరకు, దానితో ముడిపడి వున్న కార్మికుల పరిస్థితులను మెరుగుపరచడానికి ప్రభుత్వం తీసుకున్న చర్యలు సక్రమంగా లేవు. సక్రమమైన చర్యలు యిప్పటికైనా తీసుకోవలసిందిగా నేను మనవి జేస్తున్నాను.

ఇంక, యీ పోలీసుపద్దుగురించి ఒక విషయం మనవిచెయ్యాలి. మా ఖమ్మం జిల్లాలో జయంతి రెడ్డి అనే సర్కిల్ ఇనస్పెక్టర్ వున్నాడు. ఖమ్మం జిల్లా నియోజకవర్గంలో, బస్వాపురంలో 25-9-1984 న ఒక మర్డర్ జరిగింది. ఒకతన్ని దెబ్బలుకొట్టారు. 25-9 న అతన్ని హాస్పిటల్లో చేర్చారు. 29-9 న అతను చనిపోయాడు. ఉదయం చనిపోతే, సాయంత్రం 4 గం. లకు కూడా ఎఫ్. ఐ. ఆర్ కోర్టుకు పోలేదు. 25 నుంచి 29 వ తేదీ వరకు ఎఫ్. ఐ. ఆర్. కోర్టుకు పంపని సంఘటన మేము ఆ నాడు వున్న హోం మినిస్టర్ దృష్టికి, పోలీసు ఆఫీసర్ల దృష్టికి తీసుకొచ్చాము. కాని, ఆయనపై ఏమీ చర్య తీసుకోలేదు. యస్. పి. విచారించి నోట్ పెడితే, దానిపై కూడ చర్య తీసుకోలేదు, ఇంత జరిగితే, ఆయనపై, ఆ సి.ఐ. పై తీసుకున్న చర్య చివరకు ఏమిటో తెలుసా? ఆయనను ఖమ్మం నుంచి మధిరకు ట్రాన్స్‌ఫర్ చేశారు. ఇటువంటి దుర్మార్గ, పక్షపాత వైఖరి ప్రదర్శించే అధికారులపై చర్య తీసుకోవడంలో పోలీసు శాఖ వెనుకాడితే యీ పద్దుపై పెట్టే ఖర్చు వాస్తవంగా వృథా చేస్తున్నామనుకోవలసి వస్తుందని నేను చెబుతున్నాను.

తరువాత, ఇరిగేషన్ విషయంలో, ముఖ్యంగా నాగార్జున సాగర్ ఎడమ కాలువ పరిస్థితి చాలా అధ్వాన్నంగా వుంది. గత సంవత్సరం కూడా పరిస్థితి అధ్వాన్నంగానే వుంది. ఖమ్మం జిల్లాకు 11 వేల క్యూసెక్కుల వాటర్ రావలసి వుంటే ఐదు వేల కంటే ఎక్కువరాలేదు. రెండు వేలు, మూడు వేల క్యూసెక్కులు వచ్చిన పరిస్థితి కూడా వుంది. ఒకవేళ, నాగార్జున సాగర్ కాల్వ బాగా పారిందని అన్నప్పటికి, సేద్యమైన పంటలు కూడా సక్రమంగా పండని పరిస్థితి వుంది; కారణం, యీ విభజన సక్రమంగా లేకపోవడంవల్ల. విభజన సక్రమంగా చేసే బాధ్యత అధికారులు చూడకపోవడంవల్ల; అధికారులు సక్రమంగా చెయ్యకపోతే, ప్రజలు తిరగబడి, కాల్వలు తెగ్గొట్టే పరిస్థితి వచ్చింది; దీనిని గురించి చెప్పినప్పటికి, ఏ విధమైన చర్యా తీసుకోలేదు. దీనిపై సరియైన చర్య తీసుకోవాలని నేను మనవిజేస్తున్నాను.

ఇంక, కరువు పరిస్థితి గురించి కొంత చెప్పవలసి వుంది. మొన్న మా జిల్లా ప్లానింగ్ కమిటీ ద్వారా తీర్మానం చేశాము. గ్రామీణ ప్రాంతాలలోని రైతాంగానికి పసుపుపచ్చ కార్డులు యిచ్చారు. దానివలన, కరువుతో బాధ పడుతున్న రైతాంగం, కిలో రెండు రు.ల బియ్యం కొనుక్కునే అవకాశం కలగడం

లేదు. ఈనాడు గ్రామీణ ప్రాంతంలో రైతాంగం పరిస్థితి చాలా అధ్వాన్నంగా వుంది. వ్యవసాయ కార్మికులకంటే కూడ రైతుల పరిస్థితి దారుణంగా వుంది. పెట్టుబడపెట్టి చేసినా పంటరాక, డబ్బు పెట్టి బియ్యం కొనుక్కోడానికి డబ్బులేక, వ్యవసాయ కార్మికుల కంటే అధ్వాన్నంగా తయారైంది చిన్న, సామాన్య రైతుల పరిస్థితి. వీరికి కిలో రెండు రు. ల బియ్యం అందే అవకాశం కల్పించాలని మనవిజేస్తున్నాను. ఖమ్మం జిల్లాలోని కరువు పరిస్థితి గురించి ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చాము. ఖమ్మం జిల్లాలో ఎక్కువ భాగం మెట్ట ప్రాంతం. లక్షా 51 వేల హెక్టర్లలో జొన్న వేస్తే 55 వేలు మాత్రమే అయింది. సేద్యమైంది కూడా పూర్తిగా పండలేదు, చాలాభాగం పంట పోయింది. జిల్లా పరిషత్తు, అగ్రికల్చర్ డైరెక్టర్ యీ జిల్లాలో పంట పరిస్థితి గురించి రిపోర్టు యివ్వడం జరిగింది; అయినప్పటికి, ఖమ్మం జిల్లాను కరువు ప్రాంతంగా ప్రకటించలేదు. ఖమ్మం జిల్లాలో పశువులకు అవసరమైన జొన్న చొప్ప— జొన్న పంట తక్కువ కావడంవల్ల — పౌడర్ కొరత కూడా చాలా ఏర్పడింది. కనుక, ఖమ్మం జిల్లాను కరువు ప్రాంతంగా ప్రకటించడానికి తగు చర్యలు వెంటనే తీసుకోవాలని మనవి జేస్తున్నాను.

ఇంక, విద్య విషయంలో మేము అనేకసార్లు మంత్రిగారి దృష్టికి తీసుకు వచ్చాము — విద్య విషయంలో, హైస్కూల్సు ఏర్పాటు చెయ్యడానికి, 8, 9, 10వ తరగతులు ఏర్పాటు చెయ్యడానికి 36 వేలు కట్టమన్నారు, ప్రభుత్వం హైస్కూలు తరగతులు ఏర్పాటు చేస్తుందన్నారు. మూడు సంవత్సరాల తరువాత, ఆ టీచర్సు జీతాలు మీరే భరించాలని, వారిని తొలగిస్తున్నారు. 36 వేలు కట్టినా పరిస్థితి యిదే విధంగా వుంది. దీనిపై ప్రభుత్వం చర్యలు తీసుకుని, పరిస్థితిని సరిచెయ్యాలని మనవిజేస్తున్నాను.

12-30 p.m. శ్రీ ఎం. రాజయ్య (అందోలు):— అధ్యక్షా, ఆర్థికమంత్రిగారు ప్రవేశపెట్టిన 1986—87 బడ్జెటును సంపూర్ణంగా సమర్థిస్తున్నాను. ప్రజలపైన ఎలాంటి పన్నుల భారం మోపకుండా సమాజములోని అన్నివర్గాలను దృష్టిలో వుంచుకొని తయారు చేసిన బడ్జెటు అని నేను భావిస్తున్నాను. సంక్షేమ కార్యక్రమాలకే కాక అభివృద్ధి కార్యక్రమాలకు కూడ నిధులు కేటాయించినందుకు మంత్రిగారికి అభినందనలు చెబుతున్నాను. సంక్షేమ కార్యక్రమాలు ఇంకా ఎన్నాళ్ళు కొనసాగుతాయని కొంతమంది విమర్శించడం జరుగుతున్నది. సంక్షేమ కార్యక్రమాలమీదనే కేంద్రీకృతము చేయకుండా అభివృద్ధి కార్యక్రమాలకు కూడ ఎక్కువ నిధులు కేటాయించి పేదరికంలో వున్న ప్రజలను పైకి తీసుకురావడానికి కార్యక్రమాలను చేపట్టారు. భారతదేశంలో ఏ రాష్ట్రము కేటాయించనంత నిధులు మన రాష్ట్ర ప్రభుత్వం హరిజనోద్ధరణకు కేటాయించిన విషయం అందరికి తెలిసినదే. ఇంకా ప్రశ్నలు వేస్తున్నారు. ఈ కార్యక్రమాలు ఇంకా ఎన్నాళ్లు కొనసాగుతాయని?

స్వాతంత్ర్యము వచ్చి యిన్ని సంవత్సరాలయినా ఇంకా సంక్షేమ కార్యక్రమాలు కొనసాగుతూ, వాటికి ఇంత మొత్తాన్ని కేటాయిస్తున్నామంటే ఇంతకుముందు దీనికొరకు ఎంత కృషి చేశారో వారికే అర్థమవుతుంది. విద్య విషయంలో ఇప్పటికి కూడ గ్రామాలలో వయోజన పాఠశాలలు పెట్టడం జరుగుతోంది. ప్రభుత్వము ఎన్ని కార్యక్రమాలు చేపడుతూ కృషిచేస్తున్నది మనం చేస్తాను. 7వ పంచవర్ష ప్రణాళికా కాలంలో ఎస్. సి; ఎస్. టి. ల సంక్షేమం కొరకు 289.60 కోట్లు కేటాయించుట జరిగింది. మొత్తం రాష్ట్రాలన్నింటికన్న మన దగ్గరే ఎక్కువవుంది. దానితో అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతాయని మనవిచేస్తున్నాను. పేద వారి సంక్షేమం గురించి ఒకవైపు మాట్లాడుతూ మరొకవైపు పేదవారికి ఇన్ని సంక్షేమ కార్యక్రమాలు ఎందుకు అని విమర్శ చేస్తున్నారు పరిశ్రమలు, నీటి పారుదల సౌకర్యాలకు నిధులు కేటాయించింది, గ్రామీణ క్రాంతి పథం క్రింద గ్రామీణాభివృద్ధి కోసం ఎన్నో పథకాలను చేపడుతున్నది మన ప్రభుత్వము చేపట్టిన కార్యక్రమాలను కేంద్ర ప్రభుత్వము కూడా చేపడుతున్నది ఓపెన్ యూనివర్శిటీని మనం ముందు చేపట్టాము. తరువాత కేంద్రం కూడా చేపట్టింది. అలాగే సంక్షేమ కార్యక్రమాలు కూడా మన తరువాతనే కేంద్రం చేపట్టింది. పక్కా యిళ్ళ నిర్మాణం కేంద్ర బడ్జెటులో చూశాము. గత ప్రభుత్వాలు రూ. 1000/ లు, రూ. 20/ లు యిచ్చి గుడిసెలు వేయించారు. ఆ గుడిసెలు నేలమట్టమయిపోయాయి. పక్కా యిళ్ళకోసం వారు ముందుకు వస్తున్నారు. రిక్షా కార్మికునికి పక్కా యిల్లు, వ్యవసాయ కూలీలకు సహాయము. ఇలా ప్రభుత్వము చేపట్టే కార్యక్రమాలకు చేయూతనిస్తే ప్రజలకు మేలు జరుగుతుంది.

శ్రీ డి. నారాయణరావు (పాతపట్నం):— అధ్యక్షా, మన ఆర్థిక మంత్రి గారు 1986–87 కి ప్రవేశపెట్టిన బడ్జెటును చూస్తే మన ఆర్థిక పరిస్థితి దివాలా పరిస్థితికి చేరిందని చెప్పవచ్చు. అభివృద్ధి రంగములో అనిశ్చిత పరిస్థితిని సూచిస్తోంది. రిటైర్డు ఉద్యోగులకు చెల్లించిన 86 కోట్లు అనూహ్య పరిణామమని చెప్పారు. ఆంధ్రప్రదేశమే కాకుండా యావత్తు భారతదేశంకూడ తప్పనిసరిగా వీరికి చెల్లించవలసివుంటుందని భావించడం జరిగింది. పనిచేయకుండా ఉద్యోగులకు రూ. 86 కోట్లు యిచ్చిన ప్రభుత్వం యిది ఒక్కటే అనేది విలక్షణంగా కన్పిస్తున్నది. ఆర్థిక రంగంలో వెనుకబడినతనానికి ప్రకృతి వైపరీత్యాలు కారణమని పేర్కొన్నారు. ఈ ప్రభుత్వం ఉత్పాదకశక్తి పెంచలేనందు వల్ల ఆర్థిక పరిస్థితిలో స్తంభన ఏర్పడిందని చెప్పకతప్పదు. పేదవారి సంక్షేమానికి 6 రకాల పథకాలు చేశారు. సుమారు రూ. 300 కోట్లు వెచ్చిస్తున్నారు. ఏ విధమైన ఉత్పాదక శక్తి పెరగలేదని తెలుసు. వృద్ధాప్యపు పింఛను కోసము పని మానుకొని అధికారుల చుట్టూ తిరిగే జూదరి మనస్తత్వాన్ని ప్రజలలో కలిగిస్తున్నారు. ఇది ప్రోత్సహించవలసిన విషయము కాదు. మండలాలు పెట్టామన్నారు అంతమాత్రాన ప్రజలకు చేరుగా చేకూరిన ప్రయోజనం ఏమీ లేదు. చాలా మండలాలకు భవనాలు లేవు ఎక్కడకు వెళ్ళడము అన్నా పెద్ద సమస్యగా తయారవుతోంది. ఏ ప్రయోజనం కోసం మండల విధానం ప్రవేశపెట్టారో అది

గత 9 నెలల అనుభవంలో నెరవేర్చలేదనేది ఋజువయినది. ఇవాళ గ్రామాలలో గ్రామాధికారులు బదులు సెక్రటరీ అసిస్టెంటను వేశారు. వారికి ఏ భూమి ఎక్కడ వుందో, ఏ సర్టిఫికెట్ ఎలా యివ్వాలో తెలియని పరిస్థితి వుంది. ఒక నిశ్చమైన చీకటిలో గ్రామీణ ప్రజలకు వుంచుతున్నారని చెప్పవలసివుంటుంది. ప్రతి మండల కేంద్రంలోను ఆసుపత్రి అని బోర్డు పెట్టారు. నేటివరకు అక్కడ డాక్టర్లు లేరు. మందులు లేవు. వేలకొలది డాక్టర్స్ ఖాళీగా వున్నారు ఇక ప్రతి జిల్లాకు ప్లానింగ్ బోర్డులు పెట్టారు, కోటి రూపాయలు కేటాయిస్తామన్నారు. 1985-86 లో రూ. 10 లక్షలు కేటాయించారు గ్రామీణ క్రాంతిపథం గ్రామీణ ప్రజల దగ్గర పెట్టామన్నారు. ప్రణాళికా అభివృద్ధి బోర్డుకు కోటి రూపాయలు యివ్వలేరు కాని ఎలాగూ ఖర్చు కాదని గ్రామీణ క్రాంతి పథానికి 80 కోట్లు కేటాయించినట్లు చూపించారు.
12-40 p. m. ఎందుకంటే 1985లో కమ్యూనిటి డెవలప్‌మెంట్ నిధులు వినియోగం కాకుండా మురిగిపోయాయి. ఈ రోజు రు. 80, 100 కోట్లు ఖర్చు కాదు, ప్రభుత్వం యొక్క చేతకానితనాన్ని కప్పిపుచ్చుకోటానికి క్రాంతిపథం అనే దానికి ప్రాధాన్యం ఇస్తున్నారు. ఇవి అడ్వాన్స్ ఏరియాలలో నల్లధనం ఉన్నచోట బాగా ఉపయోగ పడుతుంది. విరాళాల ద్వారా నల్లధనం తెల్లగా మారుతుంది. గిరిజన, వెనుకబడిన, డ్రాట్ ఏరియాలలో ఇది ఉపయోగపడదని మనవి చేస్తున్నాను.

ఇక, ఇరిగేషన్‌కు కేటాయించింది చాలా తక్కువ, ఎగ్రికల్చరల్ ఇంపుట్స్‌కు కేటాయించింది తక్కువగా వుంది. అది ఉత్పత్తిని పెంచజాలదు. వ్యవసాయానికి ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలి, సబ్సిడి విషయంలో ఇన్సెంటివ్స్ కలుగచేయాలి. రైతులకు గిట్టుబాటు ధర వచ్చేట్లు చూడవలసిన అవసరం వుందని మనవిచేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

Dr. Mohd. Vizarat Rasool Khan (Asifnagar):—Mr. Deputy Speaker, Sir. It was stated by the Hon'ble Minister for Finance that the Government is having a serious financial constraint and though it s beyond the control of the Government they are selling rice at Rs. 2 per Kg. Though the Government is giving a subsidy of Rs. 179 crores, the common man is not being benefitted. A common man cannot take 25 Kgs. of rice at a time. He takes only 5 Kgs. at a time. The rest of the rice will be taken by the ration shop men and he sells it at a higher rate. The Government should make it a policy that instead of giving full 25 Kgs. of rice at a time, it should be given in instalments so as to benefit the common people. At present the Government is giving only 5 Kgs. per person. It is not sufficient. The requirement of a person per month is 15 Kgs. Therefore, it should be increased to 15 Kgs. Since the Government has promised to give rice at Rs. 2 per Kg. and since they have mentioned it in their

election manifesto also, it is the responsibility of the Government to give though they are losing Rs. 179 crores on this. I think it is the backbone and spinal chord of the Government. For the ... of the Government, the Government has to give ... Rs. ... per Kg.

The Government has stated that they had to give Rs. ... crores to the retired persons according to the judgement of the Supreme Court. It is solely the responsibility of the Government.

Regarding food-grains, it is said that the ... has ... to Rs. 96 lakh tonnes. The Government should increase that.

Coming to Telugu Grameena Kranthi Patham, the Government has said that last year they have given Rs 11 crores and now they have given Rs. 60 crores. i. e. six times more. It is no fair on the part of the Government to increase it six times. The purpose of this Scheme is not clear. There is lot of scope for misappropriation of this.

For the Development of power. Rs. 2 crores were given. There are no transformers and there is low voltage. The Government should increase it from Rs. 2 crores to Rs. 10 crores.

It was said that last year the Government has given Rs. one crore to the Minorities Finance Corporation, but this Government has given only Rs. 80 lakhs as share capital. It is not fair on the part of the Government to reduce it from Rs. one crore to Rs. 80 lakhs. Because of this reduction, the minorities are not being benefitted. Though the Government has increased 30 to 40 per cent under all items, why it has been decreased from Rs. One crore to Rs. eighty lakhs. I suggest that the Government should think about the minorities. It is the responsibility of the Government to increase the grant from Rs. one crore to Rs. ten crores on the analogy of the Karnataka Government. The Government has appointed a person as Managing Director who is not distributing a single pie to the minorities. So far they have distributed only Rs. two and half lakhs out of the amount given by the Government. The Government should make an enquiry as to why the amount was not distributed. They should create confidence among the minorities. They should also give more aid to the minorities Finance Corporation just like the Government of Karnataka.

Regarding Education, it was said that the outlay has been increased from Rs. 49.55 crores to Rs 61.52 crores. It is the responsibility of the Government to see that basic amenities like tables, benches, etc., are provided in the schools especially in twin cities, besides posting the required staff.

It is said that all technical education institutions are getting aid from the Government. The minority institution are not getting a single pie as aid' .. I suggest that the Government should give some aid to the polytechnics and engineering colleges run by the minorities.

Regarding the development of Twin Cities, it was mentioned that the amount has been increased from Rs. five crores to Rs. fifteen crores. It was mentioned in the newspapers that Rs. 302 crores were earmarked for the development of Twin Cities, but there is no such provision in the budget. It is not known whether that Rs. 302 crores were allocated or not.

It was also said that Rs.3.00 crores were given for the water supply to Twin Cities. Before the Municipal Elections more than Rs. 1.17 crores were spent by the Government. They are telling that 1206 bore wells were drilled. I fear that there is lot of misappropriation in this. There should be a check over this.

There are number of residential schools, but there is no single residential school for minorities. The Government should establish a residential school for minorities.

A provision of Rs. seven crores of rupees has been made for old age pensions. But people are not getting old age pension since last seven to eight months, The Government should see that it is distributed properly.

There is a deficit of Rs. 166 crores in the budget. The Government should see that it is reduced by reducing expenditure on administration and not by increasing taxes on common people.

Thanking you.

12-50 p.m. శ్రీ వి. రామభూపాల చౌదరి (కర్నూలు) :—అధ్యక్షా, నభూతో న భవిష్యతి ముందెన్నడూ కనీ వినీ ఎరుగని రీతిలో బ్రహ్మాండమైన సినిమా బడ్జెటును మన ఆర్థిక మంత్రిగారు ప్రవేశపెట్టారు. సినిమా బడ్జెటు ఎందుకు అంటున్నానంటే వున్నవి లేనట్లుగా, లేనివి వున్నట్లుగా చిత్రీకరించడమే ఈ బడ్జెటు విశేషం. మన ముఖ్యమంత్రిగారు మండలానికి ఒక పరిశ్రమ, ఒక సినిమా థియేటర్ అన్నారు. 100 కోట్ల పెట్టుబడితో పరిశ్రమ నెలకొల్పుతున్నామన్నారు. దానికి ఈ బడ్జెటులో కేటాయింపు చేశారా అని ప్రశ్నిస్తున్నాను. ఆర్థికమంత్రిగారు ప్రవేశపెట్టిన ఈ బడ్జెటు is nothing but fraud. ఫ్రాడ్ ఎందుకు అంటున్నానంటే మన డెఫిసిట్ 166 కోట్ల 50 లక్షలు అన్నారు. కాని......

(శ్రీ) పి. మహేంద్రనాథ్ :— కేంద్రంలో ౨౬౫౦ కోట్లు డెఫిసిట్ వుంది. దాని గురించి ఏమంటారు ?

Sri V. Rambhupal Chowdari :—Mr. Speaker, Sir, the Minister should listen first. He has shown less deficit. That is my point. I think the deficit is Rs. 216 crores and not 166 crores. I will substantiate my argument.

(Sri Ch. Vithal Reddy in the Chair)

ఒక వైపు నో టాక్సెస్ అంటున్నారు. ఇంకొక వైపు డెఫిసిట్ అంటున్నారు. ప్లాన్ ఎలొకేషన్స్ ఎక్కువ అంటున్నారు. కలెక్షన్స్ ఎక్కువ చేశారా? లోన్స్ ఎక్కువ కలెక్ట్ చేశారా? అంటే ఏమీ లేదు. ఎక్కడ నుండి వచ్చింది డబ్బు ప్లాన్ ఎలొకేషన్స్ ఎక్కువ కావడానికి అని ప్రశ్నిస్తున్నాను. ప్రణాళిక సంఘం మన వార్షిక ప్రణాళిక 1000 కోట్లు పెట్టుకోవాలంటే 1200 కోట్లు పెట్టుకొంటామన్నారు. రిసోర్సెస్ ఏమైనా చూపించారా? టాక్సెస్ వేయకుండా డబ్బు ఎక్కడ నుంచి తెస్తారు? కన్‌సైన్‌మెంటు టాక్సు ద్వారా వచ్చింది మన రాష్ట్రప్రభుత్వ క్రెడిట్ గా చెప్పుకొంటున్నారు. I am quoting from the explanatory memorandum submitted by the Government itself. I would like to draw your attention to entry 0.40 Sales Tax. The Budget Estimates for 1986-87 are Rs. 920 crores. It is explained at 12 and 13 of the Explanatory Memorandum that the increase in the Sales Tax is due to taking credit of Rs. 50 crores share in the Consignment Tax. Even the Central Government do not take credit of non-existing items. How can the State Government take credit of it? I request the Finance Minister to answer this. Willingly and purposefully he mislead the entire House. It involves breach of privilege. He has to show the deficit of Rs. 216 crores otherwise he has to face a breach of privilege motion. Purposefully he mislead the entire House and six crores of Andhra people by including consignment tax of Rs. 50 crores. కేంద్రం నుంచి మనకు రావలసిన నిధులు రాలేదని ముఖ్యమంత్రిగారు ఎక్కడకు వెళ్ళినా అంటున్నారు. అర్థికమంత్రిగారిచ్చినఎక్స్‌ప్లనేటరీ నోట్‌లోనే అంకెలు యిచ్చారు. చదువుతాను. under head 021. Taxes on income other than corporation tax Rs. 128 76 lakhs; under head 162: State's Share of Uuion Excise Duties Rs. 464,14 lakhs; under Head 160. Grants-in-aid from Central Government Rs. 355,11.70 lakhs; under Head 604 Loans and Advances from the Central Government Rs. 1,53,00.94 lakhs. It amounts to nearly 40 per cent of our revenue receipts. కేంద్రం నుంచి మనకు దాదాపు 40 శాతం బడ్జెటు రిసీట్స్‌లో వస్తున్నది. కాని రావలసిన నిధులు రావడం లేదని రాజకీయంగా ఉపయోగించడానికి

ప్రయత్నం చేస్తున్నా. కాని రాష్ట్ర ప్రభుత్వం ఏ పరిస్థితిలో వుంది ఆలోచించాలి 1956 నుంచి 1984 వరకు గత 28 సంవత్సరాలలో రాష్ట్ర ప్రభుత్వం పబ్లిక్ ద్వారా అయితేనేమి, కేంద్ర ప్రభుత్వం నుంచి అయితేనేమి తీసుకొన్న అప్పులు 2356.76 కోట్లు అయితే గత 2 సంవత్సరాలలో ఈ అప్పు 3638 కోట్లకు పోయింది. అంటే రెండు సంవత్సరాలలో 1300 కోట్లు అప్పుగా తీసుకోవడం జరిగింది. అంటే రాష్ట్ర ప్రభుత్వ దివాలాకోరుతనాన్ని తెలియ చేస్తున్నది. రాష్ట్ర ప్రభుత్వం తీసుకొన్న అప్పులకు సుమారు 228 కోట్లు ఇంటరెస్ట్‌గా కడుతున్నది. పురోభివృద్ధి చెందుతున్నామా లేక వెనుకబడిపోతున్నామా అనేది ఆలోచించాలి. 1983-84 లో ఆహారధాన్యాల ఉత్పత్తి 1,18,8?,000 టన్నులయితే ఈ సంవత్సరం ఉత్పత్తి 96 లక్షలు టన్నులు. ఎందుకు తగ్గిందనేది ఆలోచించాలి. ప్రకృతి వైపరీత్యాలే కాకుండా రాష్ట్ర ప్రభుత్వం అవలంబించిన విధానాలు కూడా కారణం. తక్కావీ లోన్స్ సదుపాయం విషయంలో కాని, సహకార సంస్థల లోన్స్ లో సదుపాయాలు కలుగ చేయడంలో కాని రాష్ట్ర ప్రభుత్వం విఫలమైనది. రైతు వెన్నెముక విరగగొట్టారనే పేరు చెప్పనవసరం లేదు. రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర లేక బాధపడుతూ వుంటే, పురుగులు పట్టి పంట నాశనమైపోతూ వుంటే మన అగ్రికల్చర్ రీసెర్చ్ ఏమయినట్లు ? కాటన్ వేలకొలది బేల్స్ అమ్ముకొనలేకుండా వున్నారు రాష్ట్ర ప్రభుత్వం ఏ విధంగా సహాయం చేశారు ? రైతుల దుస్థితి ఈ విధంగా వుంటే రైతుపైన నీటి తీరువాను అధికం చేస్తామనడం న్యాయమా ? కరువు తాండవిస్తున్నది. కరువు నివారణకు కేంద్రాన్ని 600 కోట్లు అడిగితే 30 కోట్లు యిచ్చిందని చెబుతున్నారు. 7వ ప్రణాళికా కాలములో కరువు నివారణకు కేంద్రం కేటాయింపు 1000 కోట్లు అయితే మనం దానిలో 600 కోట్లు అడగడం సమంజసమైన కోరికా మనం ఎంత ఖర్చు చేశామనేది చూడాలి. డ్రౌట్ కోసం ఖర్చు చేసిన లెక్కలు చూస్తే 1983-84 లో 82.96 కోట్లు. 1984-85 లో 49.?9 కోట్లు. 1985-86 లో 58 కోట్లు. మొత్తము 150 25 కోట్లు ఖర్చు పెట్టాము. దానికి కేంద్రం ఎంత యిచ్చింది? 1983-84 లో గ్రాంట్ల క్రింద 15.57 కోట్లు, లోన్ క్రింద 21.13 కోట్లు యిచ్చింది. 1984-85 లో గ్రాంట్ల క్రింద యిచ్చింది 13.75 కోట్లు, లోన్ క్రింద యిచ్చింది 36.60 కోట్లు. 1985-86 లో గ్రాంట్ల క్రింద యిచ్చింది 15.26 కోట్లు, లోన్ క్రింద యిచ్చింది. 35.60 కోట్లు. మొత్తం గ్రాంట్ల క్రింద యిచ్చింది 44 48 కోట్లు, లోను క్రింద యిచ్చింది 92.76 కోట్లు 150 కోట్లలో కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చినది 137.34 కోట్లు ఖర్చు పెడితే రాష్ట్ర ప్రభుత్వం కేవలం 13 కోట్ల చిల్లర మాత్రమే ఖర్చు పెట్టింది. డ్రౌట్ ఎఫెక్టెడ్ ఏరియాకు ఏదో చేశామని చెబుతూ కేంద్రప్రభుత్వం

1-00p.m. పైన దుమ్మెత్తిపోయడం సరియైన విధానం కాదు. వారిచ్చిన ఎక్స్‌ప్లనేటరీ మెమోరాండంలోని లెక్కల ప్రకారమే చెబుతున్నాను. ముఖ్యమంత్రిగారు ఎప్పుడూ కేంద్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం అంటూ వుంటారు. డ్రౌట్‌కు

రాష్ట్ర ప్రభుత్వం బాహాటంగా చెప్పవలసిన అమౌంటును ముందుగా ఖర్చు చేసింవా అని ఆలోచిస్తే ఏమీ ఖర్చు చేయడం లేదు దారుణంగా విమర్శలు చేయడం తప్ప అంతకన్నా ఏమీ లేదని మనవిచేస్తున్నాను. ఎలక్ట్రిసిటీ డిపార్టుమెంటును తీసుకుంటే ఈనాడున్నంత అటువంటి పరిస్థితి ఏమిటి? ఎలక్ట్రిసిటీ విషయంలో ఈ రోజున రాష్ట్రములో ఏమి జరుగుతున్నది? ఎలక్ట్రిసిటీ బోర్డుకు 170 కోట్లు కేటాయిస్తూ ఫైనాన్సు మినిష్టరు గారు ఒక విషయం చెప్పారు. 200 కోట్ల వరకు ప్లాన్ ఇన్‌క్రీజు అవచ్చునని చెప్పారు I request the Hon'ble Finance Minister? Will you give an assurance that the prices will be stablised. I will ask one more through you, Mr. Speaker Sir ఈనాడు పవర్ సర్‌ప్లస్ ఉండని అంటున్నారు. సర్‌ప్లస్ ఉంటే రాష్ట్ర వ్యాప్తంగా లో ఓల్టేజీ ఉండుటకు కారణమేమిటి? అదేవిధంగా డిస్ట్రిక్టు లెవెల్లో ఎక్కడ లోపం ఉంది? వేలకు లదిఉన్న అగ్రికల్చర్ పంపు సెట్సుకు కనెక్షన్సు ఇవ్వగలిగారా? శ్రీశైలం నుంచి గుత్తికి సెకండు సర్‌క్యూట్ లైను శాంక్షను అయి 3, 4 సంవత్సరాలు అయినా ఈ రోజువరకు దానిని పికప్ చేసే స్థితిలో లేరు. ఈ విషయంలో మంత్రిగారు జవాబు చెప్పాలి. రూరల్ డెవలప్‌మెంటు ఒకసారి ఆలోచిస్తే మనం దానికి ఎంత ఖర్చు చేస్తున్నాము కేంద్ర ప్రభుత్వం నుంచి 50:50 వచ్చే వాటాను సద్వినియోగం చేసుకుంటున్నామా అంటే లేదనేది నగ్నసత్యం. ఎన్.ఆర్.ఇ.పి., ఆర్.ఎల్.ఇ.జి.పి. ఫండ్సును మీరు మండల్ బిల్డింగ్సుకు ఖర్చు చేస్తున్నారు అది అభివృద్ధి కార్యక్రమమా? కేంద్ర ప్రభుత్వం ఏ ఉద్దేశంతో డబ్బు ఇస్తున్నదో ఆ ఉద్దేశానికి ఆ డబ్బు సద్వినియోగం చేయడం లేదు. ఆ విధంగా మనకు రావలసిన డబ్బు రాకుండా చేస్తున్నారని మనవిచేస్తున్నాను తెలుగు గ్రామీణ క్రాంతి పథం అంటున్నారు. ఇది ఒక తెగులు పట్టిన తెలుగు గ్రామీణ క్రాంతి పథం తప్ప అందులో ఏ కార్యక్రమం లేదని మనవిచేస్తున్నాను. అనవసరంగా ఈ పథకానికి 60 కోట్లు కేటాయించి దీనిని నిర్వీర్యం చేసారు. ముఖ్యమంత్రి కాని మంత్రులు కాని శాసనసభ్యులు కాని ప్రారంభించిన పనులు పూర్తి అవుతాయా అని అడుగుతున్నాను.

మీరు మండలాలు ఏర్పాటు చేసారు. ఆ మండలాలలో ఇన్‌ఫ్రాస్ట్రక్చరు ఉందా? ప్రయిమరీ హెల్తు సెంటర్సు ఎన్నో ఓపెన్ చేసామని అన్నారు. అవి శాసనసభ్యులతో ఓపెన్ చేయించారు కాని అక్కడ డాక్టర్సు ఉన్నారా, మెడిసిన్సు ఉన్నాయా, ప్రోపర్ ఇన్‌ఫ్రాస్ట్రక్చరు ఉందా అని ఒకసారి ఆలోచించండి. శాసన సభ్యులు ప్రారంభించిన ఈ ప్రయిమరీ హెల్తు సెంటర్సులో కనీసం 5 పర్సెంటు కూడా గ్రౌండులో లేవని మనవిచేస్తున్నాను. కిలో రెండు రూపాయల పథకం గురించి — అరిగిపోయిన గ్రామఫోను రికార్డులాగ చెబుతున్నారు. మీరు బడ్జెటు కేటాయింపులు చేస్తున్నారు కాని ఖర్చు చేయడం లేదు. గతసంవత్సరం సోషల్ వెల్ఫేరు మెజర్సుకు రు. 26.52 కోట్లు ఖర్చు చేయకుండా వృధా చేసారు. ఎడ్యుకేషనులో ఉపాధ్యాయుల

శాలరీస్ పే చేయలేని హీన స్థితిలో రు. 26.52 కోట్లు లాప్స్ చేయడం జరిగింది. అవసరమనుకున్న ఇరిగేషనులో కూడా రు. 44.93 కోట్లు ఖర్చు చేయలేకపోయాము. కేటాయింపులు చేస్తున్నారు కాని— లెక్కల కోసం అంకెలు చూపిస్తున్నారు కాని యాక్చువల్‌గా ఖర్చు చేయడం లేదు. ఇది ప్రజలను మోసం చేయడం కాదా అని అడుగుతున్నాను. ప్రధానమైన తెలుగు గంగ విషయం అందరికి తెలిసినదే. తెలుగు గంగకు మీరు ఎంత డబ్బు కేటాయిస్తున్నారు? రు. 75 కోట్లు కేటాయిస్తున్నారు. 1985–86లో కూడా కేటాయించారు లాస్ట్ ఇయర్ తమిళనాడు ప్రభుత్వం ఇస్తానన్న రు. 60 కోట్లు మీకు అందిందా అని అడుగుతున్నాను. రివైజ్డు ఎస్టిమేట్సులో రు. 75 కోట్లనుంచి రు 50 కోట్లకు కుదించారు. అది ఏ బేసిస్‌లో చేశారు? రు. 50 కోట్లు ప్రభుత్వం ఖర్చు పెట్టిందా అని అడుగుతున్నాను ఈనాడు ప్రాజెక్టులో జరిగిన వర్కులకు ప్రభుత్వం బిల్లులు ఇవ్వలేని పరిస్థితి ఉంది కాంట్రాక్టర్లకు ఈ ప్రభుత్వంపైన నమ్మకం సడలి పోతున్నది. ఈ ప్రభుత్వంయొక్క పనులు చేబడితే బిల్లులు రావని ప్రభుత్వంపైన కాంట్రాక్టర్లకు నమ్మకం సడలిపోతున్నది. ఈ సంవత్సరం బడ్జెటులో తెలుగు గంగకు 75 కోట్లు కేటాయించారు. తమిళనాడునుంచి రు 60 కోట్లు ఎక్స్పెక్టు చేస్తున్నారు. గత సంవత్సరం అనుభవం చూస్తే ఈ సంవత్సరం అది తమిళనాడునుంచి వస్తుందా? ఈ 75 కోట్లలో 60 కోట్లు రానిదానిని లెక్కలోకి తీసుకున్నారు. తెలుగు గంగా మీద క్రాంతి పథం అనే పేరు కానికి రు. 60 కోట్లు, సంబంధం లేనటువంటి కన్‌సైన్‌మెంటు టాక్సుకు రు. 50 కోట్లు మనం పరిగణనలోకి తీసుకున్నాము. ఇవన్నీ చూస్తే ఇది గారడి తప్ప మోసం తప్ప ఏమీ లేదని విజ్ఞప్తి చేస్తున్నాను.

కరవును గురించి చెప్పవలసిన అవసరం ఎంతైనా ఉంది. నిజాయితీగల ప్రభుత్వం అందిస్తామని అంటున్నారు, చాలా సంతోషం. కాని ఈ రోజు అవినీతిపరులను పట్టించమని అంటున్నారు. అవినీతి పరులను పట్టించడం సాధ్యం కాదు కాని నీతిపరులను పట్టించమంటే అక్కడక్కడ పట్టిస్తాము అని విజ్ఞప్తి చేస్తున్నాను. ఈ ప్రభుత్వ విధానాలవల్ల ఈ రాష్ట్రం ఏవిధంగాను పురోభివృద్ధి చెందడం లేదు. ఈ ప్రభుత్వం మన రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను చిన్నాభిన్నంచేసి కొన్ని సంవత్సరాలు వెనుకకు తీసుకొని పోయిందని మనవిచేస్తూ సెలవు తీసుకొంటున్నాను.

ఆర్థిక శాఖ మంత్రి (శ్రీ పి. మహేంద్రనాథ్) :—అధ్యక్షా, బడ్జెటుపై జరిగిన చర్చలో గౌరవనీయులైన ప్రతిపక్ష నాయకులు, వివిధ పార్టీల పెద్దలు ప్రధానంగా బడ్జెటు లోటు గురించి, భూసంస్కరణల గురించి, సంక్షేమ కార్యక్రమాల గురించి రాష్ట్ర ప్రభుత్వాన్ని విమర్శించడం జరిగింది. బడ్జెటు లోటు గురించి మనవిచేస్తాను. ఇటీవలనే కేంద్ర ప్రభుత్వ వాటాలో కనబడిన పెరుగుదల గమనించి ఈ రాష్ట్రానికి రు. 40 కోట్లు అదనంగా కేటాయిస్తున్నామని వారు వ్రాతపూర్వకంగా తెలియజేసారు. అది కాకుండా మన రాష్ట్రంలో కూడా న్యాయంగా రాబట్టుకోదగిన పన్నుల బకాయీలు దాదాపు రు. 247 కోట్లు

న్నారు. అందువల్ల రాష్ట్ర బడ్జెటులో కనబడిన రూ. 168 కోట్ల లోటువల్ల ఏదో ప్రపంచం మునిగిపోతున్నట్లుగా కొంతమంది పెద్దలు ఆందోళన చెందడంలో అర్థం లేదని మనవి చేస్తున్నాను. ఇప్పుడే పెద్దలు శ్రీ రాజేశ్వరరావుగారు తమ ప్రసంగంలో చెప్పారు. కేంద్ర బడ్జెటులో రూ. 3650 కోట్ల నికర బడ్జెటు లోటు చూపించారు ఇంతకు ముందు ఇంత లోటు చూపించారు—వచ్చే సంవత్సరంలో రూ. 4490 కోట్ల వరకు పోతుందని అంచనా వేస్తున్నారు వారు. లోటు బడ్జెటు విధానాన్ని—అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నప్పుడు—దీనికి ప్రాధాన్యత ఇవ్వాలి. మనం రాష్ట్ర బడ్జెటు గురించి మనం ఆందోళన చెందవలసిన అవసరం లేదు ఈ లోటును ఏదో విధంగా అధిగమించవచ్చునని మనవి చేస్తున్నాను భూ సంస్కరణల గురించి వివిధ ప్రతిపక్ష నాయకులు, ఆ పార్టీల సభ్యులు చాలా చెప్పారు. ఈ విషయంలో గౌరవ ముఖ్యమంత్రిగారు ఇటీవల శాసన సభలో చాలా స్పష్టంగా ప్రకటన చేశారు. ప్రకటన చేయడమే కాదు—సుప్రీం కోర్టు తీర్పు మేరకు అవసరమైన సవరణలు గురించి అవసరమైన చర్యలు తీసుకుంటామని కూడా వారు చెప్పారు. అందువల్ల భూ సంస్కరణలు అమలు జరపడానికి సుప్రీం కోర్టు తీర్పు ఆచరణ సాధ్యం చేయడానికి తెలుగు దేశం ప్రభుత్వం వెనుకంజ వేస్తుందని అనుకోవడం సమంజసం కాదు. ఇప్పుడిప్పుడే దానికి సంబంధించిన సంపూర్ణ సమాచారం ప్రభుత్వం సేకరించడం జరిగింది ముఖ్యమంత్రి సభకు ఇచ్చిన హామీ ప్రకారం అది సాధ్యం చేయడం జరుగుతుందని మనవి చేస్తున్నాను. సంక్షేమ కార్యక్రమాల విషయంలో గతంలో బడ్జెటు సమావేశంలో చాలా స్పష్టంగా చెప్పడం జరిగింది. సంక్షేమ కార్యక్రమాలు లేకుండా అభివృద్ధి కార్యక్రమాలకు అర్థంలేదు. ఎందుకంటే రాజ్యాంగబద్ధంగా ఈనాడు రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలపైన కొంత బాధ్యత ఉంది అది—దేశంలోని ప్రజలందరికీ ఆర్థిక, సామాజిక న్యాయం అందచేయవలసిన బాధ్యత రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాల మీద ఉంది. ఈ ఆర్థిక, సామాజిక న్యాయం అందచేయాలంటే—విధిగా ప్రభుత్వాలు తమ అభివృద్ధి కార్యక్రమాలతో బాటు సంక్షేమ కార్యక్రమాలు కూడా చేపట్టవలసిన అవసరం ఉంది. అది కేంద్రప్రభుత్వంగానీ రాష్ట్ర ప్రభుత్వంగానీ. ఈ పంథా రాష్ట్ర ప్రభుత్వమే కాదు కేంద్ర ప్రభుత్వం కూడా అనుసరించవలసిన పరిస్థితి ఏర్పడింది. అట్లాగే ఇతర రాష్ట్రాలలో కూడా ఈ సంక్షేమ కార్యక్రమాలు అనుసరించకుండా తమ ఉనికిని కాపాడుకోలేని పరిస్థితి ఈనాడు దేశంలో అన్ని ప్రభుత్వాలకు ఉంది. రాజేశ్వర రావుగారు ఒక విమర్శ చేశారు. 0 p.m.

(Mr. Deputy Speaker in the Chair)

ఆ విషయాన్ని చాలా శ్రద్ధతో అర్థం చేసుకోడానికి ప్రయత్నం చేశాను. వారికి వారి పార్టీకి ఒక సిద్ధాంతం పైన నమ్మకం ఉంది. ఆ సిద్ధాంత దృక్పథం నుంచి, వారి ఆలోచన ప్రకారం అమలు చేయాలని వారికి ఆకాంక్ష ఉంది దానితో మాకు విభేదం లేదు. వారికి ఒక సిద్ధాంతం, ఒక ఆలోచన ఉండవచ్చు. వారు

నమ్మిన సిద్ధాంతం గురించి మనం గాని వారికి ఉండి వారితో విభేదించే అవసరం లేదు. ఒక సిద్ధాంతపు మెవర్చ వచ్చినప్పుడు మేధావిగా ఒక మంచి మాట చెపితే ఆశ్చర్యం [illegible] ఉండకూడదు. [illegible] అసలు ఉండవలసిన అవసరంలేదు [illegible], పెట్టుబడిదారీ వ్యవస్థలోని దుష్ఫలితాలను దాచిపెట్టడానికి ఈ సంక్షేమ కార్యక్రమాలు చేస్తున్నారని చెప్పారు [illegible] కూడా చెప్పారు. తెలుగుదేశం ప్రభుత్వం ఎవరినీ మభ్యపెట్టదలచుకోలేదు. ఈ పెట్టుబడిదారీ వ్యవస్థను తమాషాగా, నెలలో [illegible] వర్షంలో గాని మాపి, దాని స్థానంలో రాజేశ్వరరావుగారు ఊహించిన సోషలిజం గానీ, ఓంకార్ గారు ఆలోచిస్తున్న మార్క్సిజం గానీ చౌదరిగారు చెప్తున్నటువంటి డెమోక్రసీ గానీ విద్యాసాగర్ రావుగారు తెలిపిన నరేంద్రజాలం గాని (విద్యాసాగర్ రావుగారు బడ్జెటును విమర్శిస్తూ రామారావుగారి ప్రభుత్వంలో ఈ బడ్జెటు మహేంద్రజాలం అంటూ అన్నారు) వారు ఆరోపించిన నరేంద్రజాలం గాని నర్సిరెడ్డిగారు చెప్పిన స్టేటిస్కోయిజమ్ (యథాతథవాదం) గానీ మేము ప్రవేశపెట్టదలచుకోలేదు. అయితే తెలుగుదేశం ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు ఒక స్పష్టమైన హామీ ఇచ్చింది. ప్రజలందరికి ఒక స్వచ్ఛమైన పరిపాలనను అందిస్తామని చెప్పాము. అంతేకాదు అట్టడుగున ఉన్న ప్రజానీకానికి కావలసిన అన్ని సాంఘిక న్యాయాన్ని అందిస్తామని చెప్పాము. మొత్తం రాష్ట్రం యొక్క సమగ్ర అభివృద్ధికి సర్వతోముఖాభివృద్ధికి కృషి చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది. అప్పటి హామీని ఆచరణ సాధ్యం చేయడానికి ఈనాడు ఈ బడ్జెటు ప్రణాళికలో వికలాంగులను వృద్ధులకు, విధవలకు వ్యవసాయ కూలీలకు. . . .

శ్రీ ఎమ్. ఓంకార్ :— మార్క్సిజమ్ కాదు, నరేంద్రజాలం కాదు ఏదీ కాదు అన్నారు—మీది అనే దాని పేరు కూడా చెపితే బాగుంటుంది.

(నవ్వులు)

శ్రీ పి. మహేంద్రనాథ్ :— ఓంకార్ గారు ఈ బడ్జెటును గురించి ఎన్ని రిమార్క్స్ చేశారంటే—అందుకే ఓంకార్ గారు నమ్మిన మార్క్సిజం అన్నాను ...

శ్రీ ఎమ్. ఓంకార్ :— నిర్వికారం నిర్గుణం అయిన మీరు చెప్పే ఆ సిద్ధాంతం పేరు ఏమిటో చెప్పమంటున్నాను.

(నవ్వులు)

1-20 p.m. శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :— మినిస్టరుగారు "విధవలు" అని పదం వాడినారు. మనము మామూలుగా "వితంతువులు" అని వాడుతున్నాము. కనుక వారిని ఆ పదము వాడమనండి. మనము ఈ సభలో ఉండి ఆ విధంగా వాళ్ళను అగౌరవపరచడం మంచిది కాదని మనవిచేస్తున్నాను.

శ్రీ పి. మహేంద్రనాథ్ :— నేను ముఖ్యముగా యెవరినీ అగౌరవపరిచేటట్లు మాట్లాడడం లేదు. నేను మనవిచేసేదేమిటంటే వృద్ధాప్యపు పెన్షన్ కాని, కె.జి. బియ్యం రూ. 2 లకు కాని, విద్యార్థులకు రోజ్‌గార్ పథకం కాని లేక హరిజనవాడల్లో నివశించే వారికి పాలు యిచ్చే కార్యక్రమాలు కాని యివన్నీ తెలుగుదేశం పార్టీ తాను నమ్మిన కార్యక్రమంగా గుర్తించి అమలు చేస్తున్నదే కాని యెవరినో సంతోషపెట్టడానికి, లేక యెవరినో కష్టపెట్టడానికి కాదు. అయితే యీ నాడు దాదాపు ఒక కోటి 22 లక్షల ప్రజానీకానికి యీ పచ్చకార్డులు యిచ్చి యీ మూడు నాలుగు సంవత్సరముల నుంచి వరుసగా వస్తున్న యీ కరువు ప్రాంతాలలో ఉన్నవారిని ఆదుకోగలిగినామంటే యిది సామాన్యమైన విషయం కాదని మనవిచేస్తున్నాను. మన పరిసర రాష్ట్రాలలో ఉన్న పరిస్థితిని ఒకసారి ఆలోచిస్తే కర్ణాటకలో కాని, తమిళనాడులో కాని మహారాష్ట్రలో కాని అక్కడ వారికి రూ. 4 లు రూ. 5 లకు కె. జి. బియ్యం దొరకడం కష్టంగా ఉంది. ఈ నాడు మనము సామాన్యులకు కె. జి. బియ్యం రూ. 2 లకు యివ్వడం యితరులకు కె. జీ. బియ్యం రూ. 3-50 లకు మించని స్థితిలో కావలసినంత బియ్యం యివ్వడం జరుగుతోంది. సామాన్యులకు కె. జీ. బియ్యం రూ. 2 లకు యివ్వడం యిది సామాన్యులకు వరప్రసాదమని మనవిచేస్తున్నాను.

శ్రీ బి. వెంకటేశ్వరరావు:— కె. జి. బియ్యం రూ. 3-50 లకు యెక్కడా దొరకడం లేదు.

శ్రీ పి. మహేంద్రనాథ్ :— నేను యిక్కడ స్టేటిస్టికల్ డాటా తీసుకొని చెబుతున్నాను. ఎక్కడయినా సరిహద్దు ప్రాంతాలలో ఉన్న రాష్ట్రంలో ధరలు పెరిగి దాని ప్రభావం ఆ సరిహద్దు ప్రాంతాల మీద పడిందేమో కాని మన రాష్ట్రం మొత్తం మీద కె. జి. బియ్యం రూ. 3-50 లు మేగ్జిమమ్ ప్రైస్ ఉందని మనవి చేస్తున్నాను. పెద్దలు మన రాష్ట్రంలో 19 జిల్లాల్లో యేర్పడిన కరువు పరిస్థితులను, నెల్లూరు జిల్లాలో వచ్చిన వరద, తుఫాను పరిస్థితులను గురించి చర్చించినారు. అందులో మన గౌరవనీయులైన పెద్దలు ప్రతిపక్షనాయకులు బాగారెడ్డి గారు చెప్పినట్లు మన కరువు ప్రాంతాలలో సహాయ కార్యక్రమాలు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం కేంద్రప్రభుత్వం కోసం వేచి ఉండకుండా ముందు తన వంతు కార్యక్రమాన్ని చేసిన తర్వాత కేంద్ర ప్రభుత్వానికి తన బాధ్యతను నిర్వర్తించుకొనే దానికి అవకాశం కల్పిస్తే బాగుంటుందనే దానిలో యెవరికీ అభ్యంతరం లేదు. వారు చెప్పినది యీ రాష్ట్ర ప్రభుత్వం స్వీకరిస్తుంది. దానికేమీ అనుమానం లేదు. కాని దానికి వారు ఒక ఉపమానం చెప్పినారు. అదేమిటంటే పురానాపూల్ దగ్గర ఉన్న ఒక గ్రుడ్డివాడు కూడా ఆ బాటసారులను ఆకర్షించి భృతిని పొందడానికి రెండు, మూడు రూపాయలు తన ముందు వేసుకొని కూర్చుంటాడు. అటాగే రాష్ట్ర ప్రభుత్వం కూడా చేయవలసిన అవసరం ఉందని వారు చెప్పడం కొంత బాధాకరంగా ఉంది. రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వాన్ని అర్థించేది భిక్షం కాదు, ఇది రాష్ట్ర ప్రజల

హక్కు. రాష్ట్ర ప్రజలను ఆదుకోవలసిన బాధ్యత కేంద్రప్రభుత్వం మీద ఉంది. అందువల్ల పెద్దలు యేమైనా భావావేశంలో ఆ మాట అన్నారేమో కాని, నిజానికి ఆ మాట అనకుండా ఉండి ఉంటే రాష్ట్ర ప్రజలు లేదా రాష్ట్ర ప్రభుత్వం గౌరవించేది, వారి సలహాకు పాటించడంలో అభ్యంతరం ఉండేది కాదని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎం. బాగారెడ్డి:— నా ఉద్దేశ్యం వారేవిధంగా తీసుకున్నారో కాని అది నా ఉద్దేశ్యం కానేకాదు. మనము యేదైనా బిజినెస్ పెద్ద యెత్తున కాని చిన్న యెత్తున కాని మొదలు పెట్టినప్పుడు, మన పరపతి యెంత ఉందో చూపించవలసిన బాధ్యత ఉంటుందనే ఉద్దేశ్యంలో నేను అన్నాను కాని, మంత్రిగారు యే ఉద్దేశ్యంతో చెబుతున్నారో కాని అది నా ఉద్దేశ్యం కాదని మనవిచేస్తున్నాను.

శ్రీ పి. మహేంద్రనాథ్:— అధ్యక్షా, సంతోషం. నేను అదే అన్నాను. వారు అది ఉద్దేశ్య పూర్వకంగా అని ఉండరని అన్నారు. వారు పొరబాటు చేసినారని నేను అనడం లేదు. అది యేమైనా, రాష్ట్ర ప్రజల ఆత్మగౌరవానికి హానికలగకుండా యీ సభలో మాట్లాడవలసి ఉంది. అది నా కంటే యెక్కువ ప్రతిపక్ష నాయకులకు తెలుసు. కనుక నేను వారికి జ్ఞాపకం చేయవలసిన అవసరం లేదు. ఈ సందర్భంలో వారు చెప్పినట్లుగా రాష్ట్ర ప్రభుత్వం యీ కరువు పరిస్థితులు యేర్పడిన ఆ ప్రాంత ప్రజలను ఆదుకోవలసిన అవసరం ఎదురయినప్పుడు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే తన కర్తవ్యాన్ని పూర్తి చేసింది. ఆ విధంగా పూర్తి చేయడమే కాదు కేంద్రప్రభుత్వానికి ఆయా జిల్లాల కలక్టర్లు కరువు పరిస్థితులను సమీక్షించి, పరిశీలించి అనుభవపూర్వకంగా అందించిన నివేదికలను ఆధారంగా తీసుకొని ఒక మెమోరాండం సమర్పించడం జరిగింది. అయితే నేను కేంద్రప్రభుత్వాన్ని విమర్శించాలని కాదు, కాని కేంద్రం తన కర్తవ్యాన్ని తక్షణమే పూర్తి చేసి ఉంటే బాగుండేది. వారు పరిశీలక బృందాన్ని పంపే విషయం అడ్డం పెట్టుకొని చాలా కాలహరణం చేసినారు. చివరకు ఆ పరిశీలక బృందం వచ్చి నివేదిక యిచ్చిన తర్వాత కూడా దానిపైన నిర్ణయం తీసుకోనడానికి మరికొంత కాలహరణం చేసినారు. జిల్లా కలక్టర్లు ఐ.ఎ.ఎస్. ఆఫీసర్లు, రేపు వారే సెక్రటరీలు కాబోయే వారు, వారు స్వయంగా పరిశీలించి యిచ్చిన నివేదికలను ఆధారం చేసుకొని రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి నివేదిస్తే దానిని నమ్మక మరల ఒక పరిశీలక బృందమును పంపించవలసిన అవసరం ఉందని ఆ విధంగా ఒక ఆచారాన్ని అడ్డం పెట్టుకొని కాలహరణం చేయడం వల్ల ప్రయోజనం యేమీ లేదు. నేను మనవిచేసేది యేమిటంటే ఆంధ్రప్రదేశ్‌కు కాని, మరో రాష్ట్రానికి కాని కేంద్రం చివరకు తాను యివ్వదలచుకున్న సహాయాన్ని యిచ్చేది న్యాయం అయితే రాష్ట్ర ప్రభుత్వం సమర్పించిన మెమోరాండంపైన తక్షణం చర్య తీసుకొని ఆపత్తులో ఉన్నవారిని ఆదుకొన్నట్లయితే అక్కడ న్యాయం చేసినట్లు అవుతుంది. కాని కేంద్రం దానిని అనుసరించకుండా పరిశీలక బృందాలను పంపించే ఆచారం

యింక కొనసాగించడం మంచిది కాదని మనవిచేస్తున్నాను. ఆ తరువాత మన రాష్ట్ర ప్రభుత్వం యిక్కడ పరిస్థితిని అంచనా వేసి దాదాపు రూ. 900 కోట్లు పైన సహాయం అందిస్తే తప్ప, యిక్కడ కరువు వాతపడి, పెనుతుఫాను, వరదలు వాతపడి బాధపడుతున్న బాధితులకు సహాయం చేయడం సాధ్యం కాదని మనవి చేస్తే చివరకు మనకు యిచ్చిన రూ. 62 కోట్లు మాత్రమే యివ్వడం సమంజసం కాదు అని వారు అనుకుంటే యెప్పుడో అది యిచ్చేవారు. ఇంత ఆలస్యం చేయవలసిన అవసరం లేదు. కాని యిది పరిస్థితులను అవగాహన చేసుకొని రాష్ట్ర ప్రజలను ఆదుకోవడానికి చేసిన నిర్ణయం కాదు వారు స్వయంగా తీసుకున్న నిర్ణయం అని అనుకుంటున్నాను. అయితే యీ సందర్భంగా పెద్దలు జాగారెడ్డి గారు ఒక మాట చెప్పినారు. అది యేమని అంటే "ఒకవేళ రాష్ట్ర ప్రభుత్వానికి న్యాయమైన సహాయం కేంద్రం నుంచి రావలసి ఉంటే నేను, నా పార్టీ కూడా రాష్ట్ర ప్రభుత్వానికి తోడ్పడి ఆ సహాయాన్ని రాబట్టడానికి కృషిచేయడం జరుగుతుంది" అని వారొక హామీ యిచ్చినారు. నేను రాష్ట్ర పక్షంగా వారి హామీకి స్వాగతం పలుకుతున్నాను. వారి దృష్టికి తీసుకొని వస్తున్నాను కరువు పరిస్థితులు అనుసరించి యిటీవల కేంద్ర నాయకులు ఒక ప్రకటన చేసినారు. అదేమిటంటే యే యే రాష్ట్రాలలో కరువు పరిస్థితులు అతి తీవ్రస్థాయిలో ఉన్నాయో ఆ రాష్ట్రాలకు అదనంగా మరికొంత సహాయం చేయవలసి ఉందని, అందులో ఆంధ్ర ప్రదేశ్ లేదని, కొందరు పెద్దలు చెప్పడం జరిగింది.

ఆంధ్రదేశములో ఉన్నటువంటి కరవు పరిస్థితులు ఈనాడే కాదు-మూడు, 1-30 p.m.
నాలుగు సంవత్సరాల నుంచి ఈ రాష్ట్ర ప్రజలు భరిస్తున్న పరిస్థితి. అటువంటి పరిస్థితులలో కేంద్ర ప్రభుత్వము వారు కొన్ని రాష్ట్రాలకే ప్రత్యేక కరువు అని ఆర్థిక సహాయం అందించేటట్లు చేయడం—వారు యిచ్చిన హామీలకు విరుద్ధమని గుర్తు చేస్తున్నాను.......

శ్రీ కుడుపూడి ప్రభాకరరావు:—స్పెషియల్ డ్రాట్ ఏరియాస్ ఐడింటిఫై చేశారు. రాష్ట్రములో వారు కరువు లేదని చెప్పలేదే....

శ్రీ పి. మహేంద్రనాథ్:—ఏది ఏమైనా ఈ సందర్భములో ధరలను అదుపులో ఉంచవలసిన బాధ్యత కేంద్ర ప్రభుత్వముపైన ఉంది. అది నిర్వివాదాంశమైన అంశము. దానిని ఎవరు కాదనలేరు. 1981-82 సంవత్సరంలో ఉద్యోగస్థుల జీతభత్యాల క్రింద రాష్ట్ర ప్రభుత్వ ఖర్చు 4800 కోట్ల రూపాయలు మాత్రమే. 1986-87 సంవత్సరము నాటికి 1301 కోట్ల రూపాయలకు పెరిగింది. 800 కోట్ల రూపాయలు అదనపు భారము రాష్ట్ర కోశాగారము మీద పడింది. ఈ తప్పు ఎవరు చేశారు? శిక్ష రాష్ట్ర ప్రజలు, రాష్ట్ర ప్రభుత్వము అనుభవించవలసివస్తున్నది. రాష్ట్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రజలు ఏదైనా పొరపాటు చేస్తే 900 కోట్ల రూపాయలు తప్పు చేశాము కాబట్టి మోస్తున్నాము అని అనుభవించుతాము. కేంద్ర ప్రభుత్వము ధరలు అదుపులో

పెట్టలేకపోతే మన రాష్ట్రము గాని, మరొక రాష్ట్రము గాని ఇబ్బందులను ఎదుర్కోవలసి వస్తున్నది. అటువంటి ఇబ్బందులను ఎదుర్కోకుండా చూడవలసిన బాధ్యత కేంద్ర ప్రభుత్వముపైన ఉంది. రాష్ట్ర ప్రభుత్వానికి విపరీతంగా ఋణాలు ఉన్నాయి. వడ్డీ చెల్లించలేని దుస్థితి రాబోతున్నదని కొందరు గౌరవ సభ్యులు చెప్పారు. అది న్యాయం కాదండి. ఈ రాష్ట్ర ప్రభుత్వం తానంతట తాను ఋణాలు సేకరించే దానికి లేదు. కేంద్ర ప్రభుత్వం ద్వారానే ఋణ సేకరణ చేయడం జరుగుతున్నది. కేంద్ర ప్రభుత్వము ఈనాడు చెల్లించవలసిన మొత్తం 2256 కోట్ల 91 లక్షల రూపాయలు అయితే రాష్ట్ర ప్రభుత్వము సేకరించిన ఋణాలు 1178 కోట్ల 75 లక్షల రూపాయలు మాత్రమేనని మనవి చేస్తున్నాను. అందులో బాగారెడ్డిగారు 208 కోట్ల 13 లక్షల రూపాయలు వడ్డీ చెల్లించవలసిన అవసరం ఉందని చెప్పారు. చెల్లించడం జరిగింది అంటే ఆశ్చర్యపడవలసిన అవసరం లేదు. ఇటీవల ప్రకటించిన బడ్జెట్‌లో 8,750 కోట్ల రూపాయలు వడ్డీ కనబడింది. మనం ఆశ్చర్యపడవలసిన అవసరం లేదు—ఇందులో తప్పు లేదు. వనరులు ఎక్కడ ఉన్నా సమకూర్చుకుని త్వరితగతిని రాష్ట్ర అవసరాలను తీర్చుకోవడానికి ముందుకు వెళ్ళవలసిన ఈ తరుణంలో కేంద్ర ప్రభుత్వము సహాయం చేయడానికి బదులు కోపగించడం సముచితం కాదని.........

శ్రీ సి.హెచ్. రాజేశ్వరరావు :— అమలు పరచకపోవడం వలన కోపము.

శ్రీ పి. మహేంద్రనాథ్ :—అలవాటు—మంత్రులకు, గౌరవ శాసన సభ్యులకు అందరికి ఉండవచ్చు. సమాజములో పరివర్తన తీసుకుని రావలసిన బాధ్యత ఉంది.

శ్రీ సి.హెచ్. రాజేశ్వరరావు :—...ఇంతకు మీది ఏ యిజం ...,

శ్రీ పి. మహేంద్రనాథ్ :—మా యిజం మాకు ఉంది. గాంధీ యిజం ఉంది. అందులో అనుమానపడవలసిన అవసరము గాని, బాధపడవలసిన అవసరం గాని లేదు.

శ్రీ యం. ఓంకార్ :—గాంధీ యిజంనకు అటు మీరు, ఇటు కాంగ్రెసు వారు వారసులా?

శ్రీ పి. వెంకటపతి :—ఎవరూ కారు.

శ్రీ సి. నర్సిరెడ్డి :— తెలుగు యిజాన్ని అనుసరించిన గాంధీ యిజంమా ?

శ్రీ పి. మహేంద్రనాథ్ :—నర్సిరెడ్డిగారు ఎల్లప్పుడూ స్టేటస్‌కో యిజమే.

శ్రీ సి. నర్సిరెడ్డి :— మంత్రిగారు నాకు అర్థమయ్యేలాగు చెబితే బాగుంటుంది

శ్రీ పి. మహేంద్రనాథ్ :—ప్రతిపక్షనాయకులు బాగారెడ్డిగారు రాష్ట్ర నాయకత్వానికి మంచి సలహా యిచ్చారు. కేంద్ర ప్రభుత్వాన్ని దుయ్యబడుతున్నారు. సుహృద్భావ సంబంధాలు నెలకొల్పుకోవాలని వారు సలహా

యిచ్చారు, కాని ఈ రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్ర ప్రభుత్వముతో ఘర్షణకు దిగాలని గాని, దుయ్యబట్టాలనే ఆలోచన గాని లేదు. కేంద్రములో ఎవరు ఉన్నా ఆ నాయకులను గౌరవిస్తాము, అందులో అనుమానం లేదు. ఆకలిగా ఉన్నప్పుడు తల్లిని బాలుడు అమ్మా అని పలుకరించితే అమ్మ ఆదరిస్తుంది. తనకు ఒక అన్యాయం జరిగినప్పుడు ఆ అన్యాయం గురించి అరిస్తే అది సుహృద్భావ సంబంధం కాదంటే మంచిది కాదు. కనుక ఆ రూపంలో ప్రజలను దృష్టిలో పెట్టుకొని మాట్లాడాలి. ఆరు కోట్ల ప్రజలకు న్యాయం కలుగనపుడు, రాష్ట్ర బాధ్యతను స్వీకరించిన తెలుగు దేశం పార్టీ నాయకత్వం ఎప్పుడయినా కేంద్రాన్ని ప్రశ్నించవచ్చు - నేను ఇపుడు చెప్పినటుగా మన కేంద్ర ప్రభుత్వము, మన కేంద్ర నాయకులు అక్కడున్నారు, మనకు న్యాయం కలిగించవలసిన అవసరం వుందని అనడంతప్ప వారికి కష్టము కలిగించే రీతిలో దుయ్యబట్టడం కాదని నేను వారికి మనవి చేస్తున్నాను. అయినప్పటికి వారిచ్చిన సంవాదము సెంట్ పర్సెంట్ రాష్ట్ర ప్రభుత్వము, రాష్ట్ర నాయకత్వము పాటిస్తుందని, స్వీకరిస్తుందని, స్వాగతము పలుకుతుందని మనవి చేస్తున్నాను. అనేక మంది సభ్యులు ఆరంభం నుండి అంత్యము వరకు—నిజంగా దానికి ప్రత్యేకంగా ఒక పద్దు వుంది అప్పుడు చెప్పివుంటే బాగుండేది. అయినా జనరల్ డిస్కషన్‌లో గౌరవ సభ్యులు చెప్పకూడదని అంతు ఏమీలేదు. వారు చెప్పారు. అందులో ఒక మాట ఏమి చెప్పారంటే రాష్ట్ర ఎలెక్ట్రిసిటీ బోర్డు గాని, ప్రభుత్వము గాని నిర్ణయించుకొన్న లక్ష్యాలప్రకారం ఆయా ప్రాంతాలకు అవసరమైన సాధనసామగ్రి అందడం లేదు, దానివల్ల యిబ్బంది కలుగుతుందని అందరూ కలిపి చెప్పిన మాట. ఈ విషయాన్ని పరిశీలించడం జరిగింది. ఎలెక్ట్రిసిటీ బోర్డు వారు యిచ్చిన సమాచారం ప్రకారం ఇప్పటికే మూడు వంతులు సాధనసామగ్రిని ఆయా ప్రాంతాలకు అందించడం జరిగింది. మిగతా ఒకటవ వంతు కూడా మార్చి నెలాఖరు నాటికి ఆయా ప్రాంతాలకు తరలించడం జరుగుతుంది. టార్గెటు ప్రకారం ఈ సంవత్సరం, రాష్ట్ర ప్రభుత్వము, బోర్డు ఏ నిర్ణయాలు తీసుకొన్నదో టార్గెటు పూర్తి చేయటానికి, అందుకు అవసరమైన మెటీరియల్ అందించడం జరుగుతుందని మనవి చేస్తున్నాను. గౌరవ శాసన సభ్యులు వారి వారి నియోజక వర్గాలలో సబ్ స్టేషన్ కమిటీ అధ్యక్షులుగా వున్నారు కనుక, ఈ విషయంలో టార్గెటు పూర్తి చేయడానికి, లక్ష్యాన్ని సాధించడానికి సభ్యులందరూ స్వయంగా సహకారాన్ని అందించాలని ప్రార్థిస్తున్నాను. 1-40 p.m.

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డి :—సబ్ స్టేషన్ కమిటీలు పవర్ లెస్ కమిటీలు, పవర్స్ యిస్తే యుటిలిటీ వుంటుంది. లేకపోతే వాటివల్ల ఏమీ లాభం లేదు.

శ్రీ పి. మహేంద్రనాథ్ :—ఇంద్రసేనా రెడ్డి గారు చెప్పినట్లుగా ఒకవేళ ఇపుడున్న ఆదేశాలలో అంత ప్రయోజనకరమైన అంశాలు లోపించి వుంటే, దానిని పునఃపరిశీలన చేయటానికి ప్రభుత్వానికి అభ్యంతరం ఏమీ లేదని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎం. బాగారెడ్డి :—'సారీ ఫర్ ఇంటరప్షన్' గౌరవ శాసన సభ్యులు ఎంతసంతృప్తితో వున్నారో లేక ఎంత అసంతృప్తితో వున్నారో అది వేరే విషయం, కాని ఒకటి. గౌరవ మంత్రి గారికి ఒక నియోజక వర్గం వుంది, అక్కడ నుండి ప్రజలు వారిని ఎన్నుకున్నారు. వారు తరచుగా అక్కడకు పోతూ వుంటారు. ప్రజల మనిషిగా వాళ్లతో కాంట్రాక్ట్స్ వుంటాయి. అయితే వారి నియోజక వర్గంలో ఎలక్ట్రిసిటి మెటీరియల్ సప్లయి విషయంలో వారికి సంతృప్తి వుందా అని అడుగుతున్నాను? వేరే సభ్యులైన మావంటి వాళ్లకు యిబ్బందు లుండవచ్చు. వారికి సంతృప్తికరంగా వుంటే మాకందరకూ వున్నట్లే.

శ్రీ పి. మహేంద్రనాథ్ :— నేను ఒప్పుకుంటాను. మెటీరియల్ సకాలంలో కొన్ని ప్రాంతాలలో అందజేయలేదని అనటంలో సందేహం లేదు. ఏ కంపెనీలకు అయితే ఇండెంటు ఇస్తున్నారో అది ఒక్కొక్కప్పుడు అగ్రిమెంటు ప్రకారం అందించనప్పుడు, యిబ్బంది కలుగుతుంది అది ఇకముందు వుండడానికి అవసరం లేదని మనవి చేస్తున్నాను. గ్రామీణ క్రాంతి పథము గురించి కొంత మంది పెద్దలు అందులో ప్రధానంగా అమరనాధరెడ్డి గారు సుందరరామిరెడ్డి గారు, చివరకు రామభూపాల్ చౌదరి గారు వారి ఆగ్రహావేశాలు వ్యక్తం చేశారు. అది న్యాయం కాదని మనవి చేస్తున్నాను. ఇదొక మహత్తరమైన కార్యక్రమం. ఎందుకు 'మహత్తర కార్యక్రమం' అని అన్నారంటే, అమరనాధరెడ్డి గారు 'గ్రామీణ క్రాంతి పథము కాదు' "భ్రాంతి" పథము అని అన్నారు. అంతకంటే అన్యాయం మరొకటి వుండదు. నిజంగా ఇది ఏనాడో మహాత్మా గాంధి కలలుకన్న గ్రామ స్వరాజ్య పథమని అంటున్నాను. ఒకప్పుడు గాంధీ గారు ఆశించారు-గ్రామ స్వరాజ్యం వస్తే ఎట్లా...(ఇంటరప్షన్స్)...ఏది ఏమయినప్పటికీ తమరు చెప్పిన దానికి నేను సమాధానము చెబుతున్నాను, కాని నా అంతట నేను వుపోద్ఘాతము చెప్పడం లేదు. గాంధీ గారు చెప్పింది ఏమిటంటే గ్రామ స్వరాజ్యంలో గ్రామాన్ని అడ్మినిస్ట్రేటివ్ యూనిట్ గా పెట్టుకొని ఆ గ్రామ ప్రజలు గ్రామంలో సమావేశమయి ఆయన మా గ్రామానికి అవసరం లేదని తీర్మానం చేస్తే ప్రభుత్వము దాన్ని అమలు చేయాలి, దానిలో అధికారులు గాని, యింకెవరు గాని మధ్యలో ప్రవేశించడానికి వీలు లేదు. అందువల్ల ఈ ప్రభుత్వ హయాంలో ఏ ఉద్దేశముతో దాన్ని ప్రవేశపెట్టారంటే ఇది దాదాపు గ్రామ స్వరాజ్య పథాన్ని అనుభవించుకోడానికి అన్ని అర్హతలు కలిగి వున్నాయని మనవి చేస్తున్నాను. .. (ఇంటరప్షన్)...

డా. ఎం.వి. మైసూరారెడ్డి :—125 కోట్ల రూపాయలకు పనులు మంజూరు అయినట్లుంది. కాని దాదాపు 10-12 కోట్లు మాత్రమే వుంది ఇక్కడ.

శ్రీ పి. మహేంద్రనాథ్ :—చెబుతాను. సగం ధరే ఇస్తామని, తిండి లేకుండా కష్టం చేయమని గ్రామ ప్రజలను అంటున్నామని ఇదివిమిటని సభ్యులు కొందరు విమర్శించారు. ఈనాడు దేశంలో అమలులో వున్న గుత్తదారు పద్ధతు లున్నాయి. పనియొక్క నియమాల ప్రకారం ఎస్టిమేట్స్ అంచనాలు వేసి

గుత్తదారుల ద్వారా పని చేయించడం జరుగుతోంది. దాంట్లో 50 శాతం కూడా ఎస్టిమేటెడ్ కాస్టులో ఆ పనిపైన ఖర్చు చేయడం లేదు. అది గుత్తదారుల లాభాలకు, లేకపోతే తదితర ఖర్చులకు ఉపయోగపడుతోందని అనుభవం దృష్ట్యా గుర్తించడం జరిగింది. అందువల్ల ... ప్రభుత్వ ... అనుసరించి, 50 శాతం ఖర్చులో మాత్రమే యివ్వడం జరుగుతుందని అంటే వాస్తవ ఖర్చులను రాష్ట్ర ప్రభుత్వము ఇస్తుంది అదిపోయే దాని అర్థమని చేస్తున్నాను. గ్రామీణ క్రాంతి పథాన్ని ఏ గ్రామస్థులైనా చేపట్టి చేసే వారు తిండి లేకుండా పని చేయవలసిన అవసరం లేదు యిచ్చిన 50 శాతం దానిని ప్రయోగం చేస్తే ఆ పనిని అసిరాల పూర్తి చేసుకోవటానికి వీలవుతుంది. అందుకోసం లంచాలకు, మంచాలకు అవకాశం వుండదు ఇదొక సంపూర్ణమైన గ్రామ స్వరాజ్యానికి నాంది పలికే కార్యక్రమం మాత్రమేనని మనవి చేస్తున్నాను.

శ్రీ జె. సి. దివాకరరెడ్డి :— మంత్రిగారు చెప్పింది చూస్తే ఎస్టిమేట్స్ డబుల్ చేశారని అంటున్నారు. వారు ప్రభుత్వ అధికారులకు ఆదేశాలిచ్చి 50 శాతం ఎస్టిమేట్స్ వేయమని చెప్తామనండి.

(ఇంటరప్షన్స్)

ఎస్టిమేట్స్ డబుల్ వేసేటట్లు ఎందుకు ప్రయత్నం చేస్తున్నది ప్రభుత్వము?

శ్రీ ఎ. ధర్మారావు :— డబుల్ ఎస్టిమేట్స్ ఎందుకు వేయిస్తున్నారు?

శ్రీ పి. మహేంద్రనాథ్ :— ఇది మోసం కాదు, ఇదే గనుక మోసమైతే ఇన్నాళ్ళూ ప్రభుత్వాన్ని నడిపిన పెద్దలు బాధ్యత వహించవలసి వుంటుంది. 35 సంవత్సరాల కాలంలో మీరు దాడి చేశారంటే దానికి నేనేమీ చెప్పలేను.

శ్రీ ఎ. ధర్మారావు :— (ఇంటరప్షన్స్) ....

శ్రీ పి. మహేంద్రనాథ్ :— అధ్యక్షా, సమయాన్ని హెచ్చించకుండా నేను మనవి చేస్తున్నాను. మిగిలినది ఒకటే పాయింటు ఉన్నది. పెద్దలు రాజేశ్వరరావుగారు ప్రభుత్వానికి ఒక సలహా ఇచ్చారు. టోకు వ్యాపారాన్ని కనీసం నిత్యావసర సరకుల వరకు అయినా ప్రభుత్వం స్వీకరించినట్లయితే కొంతలో కొంత న్యాయం జరుగుతుంది అని వారు చెప్పారు. నిజానికి ఈనాడు రాష్ట్ర ప్రభుత్వం దాదాపు 22 లక్షల టన్నుల బియ్యానికి సంబంధించి, రెండు రూపాయలు కె.జి. బియ్యము పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం అమలుపరుస్తోంది అంటే ఇంచుమించు ఒక రకమైనవారి ఆశయానికి సమీపంగా ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతోంది. ఈ అనుభవాన్ని తీసుకుని వచ్చే సంవత్సరంలో.. 1-50 p.m.

శ్రీ సి హెచ్. రాజేశ్వరరావు — అధ్యక్షా, నా సలహాని స్వీకరిస్తాము అని అంటూనే వారు వేరే చెబుతున్నారు, మీరు వంద 80 కోట్ల రూపాయల నష్టముతో కూడుకున్న కార్యక్రమం చేస్తున్నారు. టోకు వ్యాపారాన్ని వీరే

నడిపిస్తే ఈ 2 1/2 కోట్లు నష్టాన్ని పూడ్చుకోవడంపోగా మరొక రు. 200 కోట్లు సంపాదించుకోవచ్చు, దేశంఅంతా అమ్ముకుని, ఆ లెక్కలు వేయండి. తెలుస్తుంది.

శ్రీ పి. మహేంద్రనాథ్ : — అనుభవంలో చేస్తున్నది రాష్ట్ర ప్రభుత్వం ఒక ఫేజులో. ఈ అనుభవాన్ని ఆధారముగా తీసుకుని భవిష్యత్తులో వారి సలహాను అమలు పరచడానికి అవకాశం ఉంది అనుకుంటే దానిని అప్పుడు ఆలోచిద్దాము. ఇత్తేహాద్ ముస్లిమ్స్ చెప్పారు. డాక్టరు ముకరముద్దీన్ గారు చెప్పారు. వారికి ఉర్దూలో చెబుతాను :

ڈاکٹر وزارت رسول خاں :- آپ نے اپنے بجٹ میں اقلیتی مالیاتی کارپوریشن کیلئے اس سال صرف ۸۰ لاکھ روپیہ رکھا - پچھلے سال ایک کروڑ روپیہ رکھا گیا تھا ۔ لیکن اس سال کم کرنے کی وجہ کیا ہے - جبکہ تلگو گراسینا پدم کے لئے گیارہ کروڑ روپیہ سے اس سال ۶۰ کروڑ روپیہ کردیا ہے - اور جو دو روپیہ کیلو چاول راشم کیا جارہا ہے وہ ایک مہینہ کے لئے صرف ۲۵ کیلو دیا جارہا ہے جو ایک آدمی کیلئے کوئی فائدہ بخش نہیں ہے -

شری پی - مہندر ناتھ :- مجلس اتحاد المسلمین کے رکن مسٹر وزارت رسول خان اور مسٹر مکرم الدین صاحب نے اپنی تقاریر میں زیادہ تر مائناریٹیز کمیشن کے انتظامیہ پر کہا ہے ان میں جو خامیاں ہیں انہیں دور کرنے کیلئے - اس بارے میں انہیں یقین دلانا چاہتا ہوں کہ موجودہ حکومت حال ہی میں ایک اقلیتی کمیشن قائم کی ہے اسمیں جو بھی خامیاں ہونگی ضرور اسے دور کیا جائیگا -

Dr. Md. Vizarat Rasool Khan:—I have asked about the Minorities Financial Corporation and not about the Minorities Commission. The budget has been reduced from Rs. 1 crore last year to Rs. 80 lakhs this year. On every item the allotment is reduce by 30 to 40 but for schemes under Pragathi Patham the allotment is increased six times. What is the reason to reduce to Rs. 80 lakhs to the Minorities Financial Corporation and what is the sympathy he has got for the Minorities, I wanted to know. But the Minister is repeating about the Minorities Commission.

ڈاکٹر وزارت رسول خان :- اقلیتی کمیشن نہیں اقلیتی کارپوریشن -

شری پی - مہندر ناتھ :- مائناریٹیز کارپوریشن کے بجائے غلطی سے اقلیتی کمیشن کا تلفظ نکل گیا ہے -

شری وزارت رسول خان :- آپ بجٹ میں کیوں کم کررہے ہیں - آپ نے ہر ایک کے لئے ۲۰ تا ۴۰ فیصد اضافہ کیا ہے جیسے تلگو گراسینا کرانتی پدم کیلئے ۶ گنا اضافہ کیا ہے جیسے ۱۱ کروڑ روپیے سے ۶۰ کروڑ روپیہ کردیا ہے - اور اقلیتی کارپوریشن کیلئے ایک کروڑ روپیہ سے صرف ۸۰ لاکھ روپیہ کردیا ہے -

سری پی۔ مہیندر ناتھ:- اقلیتی کارپوریشن میں کم کرنے کے تعلق سے جو کہا ہے میں آپ کو یقین دلانا چاہتا ہوں کہ کارپوریشن کی جانب سے کوئی بھی زیادہ مانگ نہیں کی گئی اور نہ ہی اتنا کوئی منصوبہ ہمارے سامنے پیش کیا گیا ہے۔

(ఇంటరప్షన్స్)

శ్రీ పి. మహేంద్రనాథ్:— ఏమీ లేదండి. మొత్తానికి ఈ మైనారిటీ కార్పోరేషనుకు కావలసిన నిధు... ఈ విషయంలో అవసరమైన చర్యలు తీసుకుంటుంది అని మనవి చేస్తున్నాను. చివరకు తెలుగుదేశం పార్టీ 7 ంవ సభ్యులు, మిత్రులు విద్యాధరరావు గారు అట్లానే ఇతర సభ్యులు రాష్ట్ర ప్రభుత్వంయొక్క ఈ బడ్జెట్ ప్రతిపాదనలను బలపరచినందుకు వారికి హృదయ పూర్వకమైన నా అభినందనలు అర్పిస్తూ శలవు తీసుకుంటున్నాను.

శ్రీ కుడుపూడి ప్రభాకరరావు:— అధ్యక్షా, తమ ద్వారా ఒక స్పష్టమైనటువంటి ప్రశ్న ఫైనాన్స్ మినిష్టరు గారిని అడుగుతున్నాను. తమరు బడ్జెట్‌లో ఏ విధమైనటువంటి కొత్త పన్నులు ప్రతిపాదించలేదు; చాల సంతోషమైన విషయము. కాని రేపు మరల వచ్చే బడ్జెట్ సమావేశము లోపల ప్రభుత్వం ఏ విధంగాను ఆర్డినెన్సుల ద్వారా కొత్త పన్నులు విధించదు అని ఈ సభకు హామీ ఇస్తారా?

(ఇంటరప్షన్స్)

శ్రీ పి. మహేంద్రనాథ్:— అధ్యక్షా, బడ్జెటుపైన జరిగిన సాధారణ చర్చలో రు. 166 కోట్ల 62 లక్షలు లోటును గురించి విమర్శించడం జరిగింది. దానికి నేను సమాధానం చెప్పాను. వారు ఇప్పుడు కొత్త ప్రశ్న అడుగుతున్నారు. ఈ విషయం, పన్నులు వేయడం అవసరం ఉందా లేదా, లేకుంటే ఇంకో విధంగా మీరు పన్నులు వేయరా అని నేను చెప్పడానికి తయారు అయి రాలేదు. సాధారణ చర్చలలో గౌరవ సభ్యులు వ్యక్తం చేసినటువంటి చర్చలకు సమాధానము చెప్పడానికి మాత్రమే తమ సమక్షంలో నాకు అవకాశం ఇవ్వబడింది. అంతేగాని గౌరవ సభ్యులు అందరు ప్రశ్నలు వేయాలి అనుకుంటే వేల కొద్ది వేయవచ్చు. అవి ఈ కొద్ది సమయంలో సాధ్యం కాదని మనవి చేస్తున్నాను.

శ్రీ ఏ. నరేంద్ర:— ఈ బడ్జెటు లోటు ఏది అయితే ఉందో దానిని మరల 2-00 p.m.
ఆర్డినెన్సుల రూపంలో భర్తీ వేయబోతున్నారనేది మంత్రిగారి సమాధానంలో అర్థం యిమిడి ఉంది. తరువాత హైదరాబాదు నగరానికి నీరు తీసుకురావడానికి కృష్ణా, గోదావరి నదులనుంచి ఏవిధంగా ఎక్కడ నుంచి తీసుకువస్తారో కూడా మంత్రిగారు చెప్పాలని కోరుతున్నాను. అంతేకాకుండా అందుకుగాను ఎంత డబ్బు యీ బడ్జెటులో నిర్దిష్టంగా కేటాయిస్తున్నారో కూడా మంత్రిగారు

చెప్పాలి. తరువాత ఖాజీపేట కోచ్ ఫ్యాక్టరీ, ఎరువుల ఫ్యాక్టరి, మంగళగిరి శైర్ ఫ్యాక్టరీలు సంగతి ఏమి అయింది? వాటిని యీ రాష్ట్రంలో నిర్మాణం చేయడానికి ఏమైనా ఆలోచన యీ ప్రభుత్వానికి ఉన్నదా?

శ్రీ పి. మహేంద్రనాథ్:—ఇపుడు మనకు ఉన్న 166 కోట్ల రూపాయల లోటు బడ్జెటును భర్తీ చేయడానికి అర్థనెన్నుల ద్వారా పన్నులు వేయవలసిన అవసరంలేదని మనవిచేస్తున్నాను.

శ్రీ పి. నరేంద్ర: అర్థనెన్నుల ద్వారా కాకపోతే యింక ఏ విధంగా యీ లోటు బడ్జెటును పూర్తి చేస్తారు?

శ్రీ పి. మహేంద్రనాథ్:—గౌరవసభ్యులకు నేను యివరలోనే మనవి చేశాను. అపుడు నరేంద్రగారు హౌస్‌లో ఉండి ఉండకపోవచ్చును. కేంద్ర ప్రభుత్వం యిచ్చే వనరులు ప్రక్కకు పెట్టినను పన్నుల ద్వారా రావలసిన బకాయిలు కనీసం 247 కోట్ల రూపాయలు ఉన్నాయి. వాటిని మనం రాబట్టుకుంటే యీ 166 కోట్ల రూపాయలు లోటు భర్తీ అవుతుంది. అందువల్లనే అర్థనెన్నుల ద్వారా పన్నులు వేయవలసిన అవసరం రాదని మనవిచేస్తున్నాను,

రెండవది ముఖ్యమంత్రిగారు హైదరాబాదు నగరానికి నీరు తీసుకురావడానికి గాను చాలా స్పష్టమైన ప్రకటన చేసారు. ప్రపంచ బ్యాంకు ఋణ సహాయంతో కృష్ణా జలాల నీరు 1990 సంవత్సరానికి జంటనగరాలకు 50 లక్షలు క్యూసెక్కుల నీరు తెప్పించడానికి, యీ బడ్జెటులో సింగూరు ప్రాజెక్టు పూర్తి చేయడానికి 20 కోట్ల రూపాయలు కేటాయించినట్లు చెప్పడం జరిగింది.

శ్రీ పి. నరేంద్ర :—జంటనగరాల నీటి సమస్య. సింగూరు ప్రాజెక్టు పూర్తి కావాలంటే 109 కోట్ల రూపాయలు కావాలని ఇంజనీర్లు అంచనా వేసారు. కాని యీ బడ్జెటులో 20 కోట్ల రూపాయలు దాని గురించి ఎలాట్టు చేస్తే యీ విధంగా 1987 సంవత్సరానికి యీ సింగూర్ ప్రాజెక్టును పూర్తి చేస్తారు?

శ్రీ కుడిపూడి ప్రభాకరరావు —ఈ సింగూరు ప్రాజెక్టు కంప్లీట్ అయినా దాని నీరు 1987 సంవత్సరం తరువాత యీ హైదరాబాదు నగర అవసరములకు సరిపోదని శ్రీనివాసరావు కమిటీ రిపోర్టులోనే చెప్పారు. కాబట్టి కృష్ణా, గోదావరి నదులలోని నీరు హైదరాబాదుకు తీసుకురావడానికి ఏమి ఆలోచన చేస్తున్నారు.

శ్రీ బి వెంకటేశ్వరరావు :—మన రాష్ట్ర ఆదాయం పెరగడానికి నేను కొన్ని సూచనలు చేశాను. రాష్ట్రంలో ఉన్న మిగులు భూములు పంపిణీ విషయంలో క్రొత్తగా చట్టం తేవాలని చెప్పడం జరిగింది. విప్లవాత్మకమైన చట్టం ఏమి నేను అనడం లేదు. అప్పటి ఆర్థిక మంత్రిగారు రెవెన్యూ మంత్రిగా ఉన్నపుడు క్రిందటి సమావేశములో యీ చట్టాన్ని తీసుకువస్తామని

చెప్పారు. ఈ భూసంస్కరణల చట్టానికి ఒక సవరణ వెంటనే తీసుకవస్తే బీద ప్రజల ఆర్థికపరిస్థితి బాగుపడడానికి వారికి భూములు పంపిణీ చేయడానికి వీలు కలుగుతుంది. కాబట్టి యీ శాసనసభా సమావేశములు ముగియకుండా వెంటనే ఆ భూసంస్కరణల సవరణ బిల్లును తీసుకువస్తారా ? సుప్రీమ్ కోర్టు వారు కూడా దీనికి అవసరమైన సవరణ తీసుకురావచ్చని తీర్పు చెప్పడం జరిగింది. దానికి సమాధానం చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ పి మహేంద్రనాథ్ :—ఇంత తొందరగా నేను దానికి సమాధానం చెప్పే పరిస్థితులలో లేను.

Sri V. Rambhupal Chowdary:— Mr. Speaker; "....the increase in Sale Tax is 50% towards its share. ..and the balance is towards ...." How do you justify to include Rs. 50 crores in Sales Tax? So, the Budget is a fraud

The Plan outlay of the A.P.S. Electricity Board is Rs. 200 crores. Will you assure us that you are not going to increase the tariff by back door methods?

శ్రీ పి. మహేంద్రనాథ్ :—అధ్యక్షా, యిందులో ఫ్రాడ్ ఏమీ జరగలేదు. గౌరవసభ్యులు నేను చెప్పేది అర్థం చేసుకోవాలి. అలా వారు అర్థం చేసుకోవడంలో పొరపాటు పడి ఉంటే దానిని సవరించుకోవాలని కోరుతున్నాను.

Mr. Deputy Speaker :—Now the House is adjourned to meet again at 8-30 a. m. tomorrow the 4th March, 1986.

Then the House was adjourned (2-07 p. m.) to meet again at 8-30 a. m. on Tuesday the 4th March, 1986.